FOR ADS......
CONTACT : 8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్
పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :171 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ మంగళవారం- 10 - ఫిబ్రవరి - 2026

## రాష్ట్రంలో భానుడి భగభగలు



**రాష్ట్రంలో భానుడి భగభగలు మొదలు**

**- కావలిలో గరిష్ఠంగా 35 డిగ్రీలు**

**ఏపీలో ఎండలు మొదలయ్యాయ్ - శీతాకాలం పూర్తి కాకముందే ప్రతాపం చూపుతున్న భానుడు**

అమరావతి : శీతాకాలం పూర్తి కాకముందే రాష్ట్రంలో భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. క్రమంగా ఎండ తీవ్రత పెరుగుతోంది. ఆదివారం రాష్ట్రంలో సాధారణం కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగతా..2లో

## అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం.. 24 వేల కోళ్ల మృతి



**సదుం మండలంలోని మూడు గ్రామాల్లో 24 వేల కోళ్ల మృతి**

**భోపాల్ ల్యాబ్ పరీక్షల్లో వైరస్‌గా నిర్ధారించిన అధికారులు**

**ప్రభావిత గ్రామాల్లో అప్రమత్తమైన అధికార యంత్రాంగం**

**ఆందోళన వద్దు, జాగ్రత్తలు పాటించాలన్న నిపుణులు**

అమరావతి : ఏపీలోని అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ మరోసారి తీవ్ర కలకలం సృష్టిస్తోంది. సదుం మండలంలోని మూడు గ్రామాల్లో వేలాది కోళ్లు అంతుచిక్కని రీతిలో మరణించడం స్థానికంగా ఆందోళనకు దారితీసింది. అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 24 వేలకు పైగా కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ పరిణామంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టింది. వివరాల్లోకి వెళితే.. మిగతా..2లో

## బండి సంజయ్, గంగుల తీరుతో కరీంనగర్ అవినీతిమయమైంది




★ కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందం కుదర్చుకున్నాయన్న పొన్నం

★ రెండు పార్టీల అవగాహనతో అభ్యర్థుల ఎంపిక జరిగిందని ఆరోపణ

★ పదేళ్లలో కరీంనగర్ నిర్లక్ష్యానికి గురయిందని విమర్శ

హైదరాబాద్: కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. వీరి తీరుతో కరీంనగర్ అవినీతిమయమయిందని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఎంఐఎంతో

## బీఆర్ఎస్ నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం




▶▶ ఆయన దేశానికి ప్రధానమంత్రి కాబట్టి బడాబాయే అన్న రేవంత్ రెడ్డి

▶▶ ఈగిల్ టీమ్‌కు చెప్పవలసి వస్తుందేమోనన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్: నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రి కాబట్టి ఆయన కచ్చితంగా బడాబాయినే అని, ముఖ్యమంత్రి చోటాబాయి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని బడాబాయి అన్నారు కదా అని ఒక మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, ముఖ్యమంత్రి స్పందించారు. ప్రధాని కాబట్టి ఆయన బడాబాయే అని చెప్పారు. ఇంగ్లీష్‌లో బిగ్ బ్రదర్ అంటారని, తాను హిందీలో చెప్పానని అన్నారు. 'మీరు టీ న్యూస్ జర్నలిస్టు అయినంత మాత్రాన మీ ముఖంలో నేను కేసీఆర్‌ను చూడను కదా. జర్నలిస్టుగానే చూస్తాను. అలాగే ప్రధానిని ప్రధానిగానే చూస్తాను.. ఆయన పెద్దన్నే' అని అన్నారు. మీ సారంతా ఇంగ్లీష్ నాకు రాదంటూ టీన్యూస్ జర్నలిస్టును ఉద్దేశించి ముఖ్యమంత్రి సరదాగా అన్నారు.

**ఈగల్ టీమ్‌కు చెప్పాలేమో**

పదేళ్లు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ చేసిందేమీ లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ పదేళ్లు నిధులు, అధికారం వారి చేతిలోనే ఉందని, అప్పుడేం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుల చేతుల్లోనే కీలక శాఖలు ఉన్నాయని గుర్తు చేశారు. వారు ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయలేదని అన్నారు.

## అన్న ఎన్టీఆర్‌ను, చంద్రబాబును చూశాం కానీ ఇలా ఎవరూ మాట్లాడలేదు

❖ రేవంత్ రెడ్డిలా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదన్న కేటీఆర్

❖ కేసీఆర్‌ను, కార్యకర్తలను తిడితే ఊరుకునేది లేదని హెచ్చరిక

❖ రెండేళ్ల తర్వాత పాతాళంలో దాక్కున్నా ఊరుకునేదని వ్యాఖ్య

హైదరాబాద్: అన్న ఎన్టీఆర్‌ను, ఆ తర్వాత చంద్రబాబు, వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌లను చూశామని, కానీ రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని మనం చూడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హామీల గురించి అడిగితే 'లాగులో తొండలు విడిచిపెడుతా', 'గుడ్లు పీకి గోటీలు ఆడుతా', 'పేగులు తీసుకుని మెడలో వేసుకుంటా' అని అంటున్నారని, కానీ ఇంతమంది ముఖ్యమంత్రులను మనం చూసినా వారెవరూ ఇలా మాట్లాడలేదని అన్నారు. భూపాలపల్లి,




పరకాలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అసలు

## డిజిటల్ మోసాల కేసులను ఎదుర్కోవడానికి SOPని రూపొందించండి




★ డిజిటల్ మోసాలపై సుమోటోగా సుప్రీం కోర్టు విచారణ

★ అనుమానాస్పద లావాదేవీలపై కస్టమర్లకు బ్యాంకులు అప్రమత్తం చేయాలని ఆదేశం

ఢిల్లీ : దేశంలో డిజిటల్ మోసాల ద్వారా రూ.54వేల కోట్లకు పైగా సొమ్ము దోపిడీకి గురికావడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ముమ్మాటికీ "పచ్చి దోపిడీ, డెకాయిటీ" అని వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసులను ఎదుర్కోవడానికి

## మావోయిజంతో వినాశనమే, మార్చి 31 కల్లా అంతం చేస్తాం

● మావోయిస్టులకు అమిత్ షా డెడ్‌లైన్- బస్తర్ ముఖచిత్రం మారుస్తామని హామీ

● ఆదివాసీ బిడ్డల చేతిలో ఆయుధాలు చూడలేకపోతున్నామని వ్యాఖ్య

ఢిల్లీ : ' 'మావోయిజం ఏ సమాజానికి ఎప్పుడూ మేలు చేయలేదు. అది అడుగుపెట్టిన ప్రతిచోటా వినాశనం తప్ప అభివృద్ధిని కాంక్షించలేదు. కొలంబియా, పెరూ, కంబోడియా వంటి దేశాల చరిత్రే ఇందుకు నిదర్శనం. అందుకే చెబుతున్నా, మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని సమూలంగా తుడిచిపెడతాం." అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా కేంద్రం జగదల్‌పూర్ లో సోమవారం జరిగిన 'బస్తర్



పాండుమ్-2026' ముగింపు ఉత్సవాల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, నక్సల్స్ అంతానికి డెడ్‌లైన్ విధించారు.

**తుపాకీకి తుపాకీతోనే బదులు**

అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. "మేము ఎవరితోనూ యుద్ధం చేయాలనుకోవడం లేదు. మా పోరాటం మా గిరిజన సోదరసోదరీమణుల రక్షణ కోసమే. కానీ ఎవరైనా చేతిలో ఆయుధం పట్టుకుంటే, వారికి ఆయుధంతోనే సమాధానం చెబుతాం. ఐఈడీలు అమర్చి అమాయక పిల్లల ప్రాణాలు తీస్తున్నారు. మిగతా..2లో

## సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

**రూ.1500 కోట్ల స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన మోదీ**

● సామాజిక గృహ నిర్మాణం, ఆరోగ్యం, రక్షణ, సముద్ర భద్రతకు నిధులు

● కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యత్వం పొందిన సెషెల్స్

● బ్లూ ఎకానమీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, పునరుత్పాదక శక్తిలో సహకారం విస్తరణ



ఢిల్లీ : హిందూ మహాసముద్ర ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకమైన సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు బలపడుతున్నాయి. అయితే ప్రధాని నరేంద్ర మోదీ, సెషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ మధ్య ఢిల్లీలో తాజాగా జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం 175 మిలియన్ మిగతా..2లో

## నామినేషన్లప్పుడు కనిపించని క్రమశిక్షణ.. పోలింగ్ ముందు కనిపించిందా....

● రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్రమశిక్షణ 'మాటల వరకేనా...

● సొంత అభ్యర్థుల వ్యతిరేక ప్రచారంపై కాంగ్రెస్ అధిష్టానం ఇన్ని రోజులు ఎందుకు మౌనం..?

● సస్పెన్షన్ పేరుతో రాజకీయ లెక్కలేనా..? రామగుండంలో కాంగ్రెస్ అంతర్గత కలహాలు బహిర్గతం...



తెలంగాణ బ్యూరో//ఫిబ్రవరి 09(ఆకాంక్ష) : రామగుండం కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తించిన అభ్యర్థులు, నేతలపై తీసుకుంటున్న క్రమశిక్షణ చర్యలు నిజంగా అమలవుతున్నాయా..? లేక కేవలం మాటలకే పరిమితం అవుతున్నాయా..? అన్న ప్రశ్నలు ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.టికెట్లు దక్కని కొందరు కాంగ్రెస్ పార్టీ నేతలు స్వతంత్రులుగా నామినేషన్లు దాఖలు చేయడం, మరి కొందరు బహిరంగంగానే సొంత పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం ఎన్నికల ప్రారంభ దశ నుంచే స్పష్టంగా కనిపించింది. అయినప్పటికీ పార్టీ అధిష్ఠానం అప్పట్లో ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు అనుమానాలకు తావిస్తోంది. నామినేషన్ దశలోనే ఈ పరిణామాలు బయటపడినా,వాటిని పట్టించుకోనట్లుగా వ్యవహరించిన పార్టీ నాయకత్వం పోలింగ్‌కు కేవలం 24 గంటల ముందు క్రమశిక్షణ చర్యలపై ప్రకటనలు విడుదల చేయడం వెనుక అసలు ఆంతర్యం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పార్టీ సిద్ధాంతాలు, క్రమ శిక్షణపై కాంగ్రెస్ నేతలు తరచూ ఉపన్యాసాలు ఇస్తున్నప్పటికీ, వాటి అమలు విషయంలో స్పష్టత లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టికెట్ ధిక్కరణ జరిగిన వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉన్న ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేవలం పోలింగ్ ముందు చివరి నిమిషంలో ప్రకటనలు చేయడం ప్రజలను అయోమయానికి గురిచేస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్ని రోజులు పార్టీకి వ్యతిరేకంగా జరుగుతున్న పరిణామాలు నేతలకు తెలియలేదా..? లేక చూసీ చూడనట్లుగా వ్యవహరించారా..?అన్న అనుమానాలు వినిపిస్తున్నాయి.సస్పెండ్ చేసిన వ్యక్తులను తిరిగి పార్టీలోకి తీసుకోవడం, లేదా నామినేషన్ వేసిన తర్వాత కూడా వారిపై బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ లెక్కలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. పార్టీ క్రమశిక్షణ అంటే ఏమిటి అనే అంశంపై నేతలకు స్పష్టమైన అవగాహన ఉందా లేదా అన్న సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది.మరోవైపు గతంలో బహిష్కరణకు లేదా సస్పెన్షన్‌కు గురైన కొందరు నేతలను మళ్లీ పరోక్షంగా ప్రోత్సహించి ఇండిపెండెంట్‌గా నామినేషన్లు వేయించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.సొంత పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు అంతర్గతంగా కుట్రలు జరిగాయన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇది నిజమైతే పార్టీ క్రమశిక్షణ అనే మాటకే అర్థం ఉండదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.నామినేషన్ వేసినప్పుడు ఎటు పోయారు..?నామినేషన్ ఉపసంహరణ సమయంలో ఎందుకు స్పందించలేదు..? ప్రచారం కొనసాగుతున్నంత కాలం ఎందుకు మౌనం పాటించారు..? అన్న ప్రశ్నలకు కాంగ్రెస్ నేతల వద్ద సమాధానాలు లేవన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చివరి నిమిషంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ప్రకటనలు విడుదల చేయడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడమే లక్ష్యమా..? లేక అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమా..? అన్న సందేహాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. రామగుండం కార్పొరేషన్ పరిధిలో అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఊకదంపుడు ఉపన్యాసాలు, ఆలస్యమైన క్రమశిక్షణ ప్రకటనలు ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ క్రమశిక్షణ చర్యలు మాటల్లో కాకుండా ఆచరణలో కనిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.మొత్తానికి, పోలింగ్‌కు ముందు వెలువడిన ఈ క్రమశిక్షణ ప్రకటనలు నిజమైన చర్యలా..? లేక ఎన్నికల వ్యూహంలో భాగమా..? అన్న ప్రశ్నకు సమాధానం రానున్న ఫలితాల్లోనే బయట పడనుందని రామగుండం రాజకీయ వర్గాలు చర్చిస్తున్నాయి.

## ఏపీలో ఊపందుకున్న సాగునీటి ప్రాజెక్టులు 18 నెలల్లోనే రూ.23,793 కోట్ల ఖర్చు

● రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు

● ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లో సాగునీటి రంగంపై రూ.23,793 కోట్లు ఖర్చు

● రూ.18 వేల కోట్ల పాత బిల్లులు క్రమేణా చెల్లింపులు

అమరావతి : రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు వచ్చాయి. ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ. 23,793 కోట్లు ఖర్చు చేశారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. అయితే ప్రాధాన్య క్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులను మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో నిధుల కేటాయింపు, ఖర్చు, పర్యవేక్షణ, అవసరమైన సమస్యలను పరిష్కరించి నిర్దిష్ట గడువులోగా సంబంధిత పనులు పూర్తి చేసేవిధంగా ముందుకువెళ్తున్నారు.



గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క జలవనరుల శాఖలోనే ఏకంగా రూ.18 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టి వెళ్లింది. ఓ వైపు ఈ బిల్లులు చెల్లిస్తూనే మరోవైపు అనేక సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెడుతూ పనుల్లో వేగం సైతం పెంచారు. మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

## అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం.. 24 వేల కోళ్ల మృతి

సదుం మండలంలోని పుట్టవాండ్లపల్లె, కంభంవారిపల్లె, అమ్మగారిపల్లె గ్రామాల్లోని కోళ్ల ఫారాల్లో గత కొన్ని రోజులుగా కోళ్లు భారీ సంఖ్యలో చనిపోతున్నాయి. దీంతో అనుమానం వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. మరణించిన కోళ్ల నుంచి నమూనాలను సేకరించి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న హై సెక్యూరిటీ యానిమల్ డిసీజ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. ఈ పరీక్షల్లో బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అమ్మగారిపల్లె, పుట్టవారిపల్లె గ్రామాల్లో కోళ్ల మృతికి బర్డ్ ఫ్లూనే కారణమని స్పష్టమైందని, కంభంవారిపల్లె నివేదిక రావాల్సి ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్ పిళ్లై వెల్లడించారు. ఈ పరిణామాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. తమ ప్రాంతంలో కోళ్లు గానీ, ఇతర పక్షులు గానీ అసాధారణ రీతిలో మరణిస్తే వెంటనే 70139 14401 లేదా 93982 62752 నంబర్లకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలను కోరారు.

కోడి మాంసం తినొచ్చా?.. వైద్యులు ఏం చెబుతున్నారంటే!

మరోవైపు బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ వైరస్ కోళ్ల నుంచి మనుషులకు సోకే అవకాశాలు చాలా అరుదని స్పష్టం చేశారు. అయితే, మాంసాన్ని 100 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద బాగా ఉడికించి తినడం సురక్షితమని తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా, వైరస్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు కనీసం 10 రోజుల పాటు కోడిమాంసం, గుడ్లకు దూరంగా ఉండటం మంచిదని సలహా ఇస్తున్నారు.

## బీఆర్ఎస్ నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం

బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే వచ్చేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కేసీఆర్ ఇప్పటి వరకు సభకు రాలేదని, ఇప్పుడు వార్డుల్లో బీఆర్ఎస్ వారిని గెలిపిస్తే వారు అభివద్ధిని అడ్డుకుంటారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల్లో అహంకారం, విషం చిమ్మడం, విద్వేషపూరిత ప్రసంగాలు, రెచ్చగొట్టే మాటలు తప్ప ఏమీ లేదని అన్నారు. వారు స్థాయి మరిచి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని, చూస్తుంటే వారి గురించి ఈగల్ టీమ్ గురించి చెప్పాలేమోనని అన్నారు. గంజాయి లేదా కొకైన్ తీసుకుని మాట్లాడుతున్నారా అని అడగాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. మానసిక రోగం, ఉన్మాదంతో అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేశారని అన్నారు. విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ 2014 నుంచి 2022 వరకు బీజేపీ తెచ్చిన ప్రతి చట్టానికి మద్దతు పలికిందని ఆరోపించారు. 2014 నుంచి 2021 వరకు రాజ్యసభలో బీజేపీకి మెజారిటీ లేదని, కానీ రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, జీఎస్టీ, నోట్ల రద్దు వంటి చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. నోట్ల రద్దు అద్భుతమని సభలో కేసీఆర్ చెప్పారని, జీఎస్టీని అభినందించారని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంగా మార్చుకున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారని, కానీ చర్యలేమీ తీసుకోలేదని అన్నారు.

## అన్న ఎన్టీఆర్‌ను, చంద్రబాబును చూశాం కానీ ఇలా ఎవరూ మాట్లాడలేదు

జిల్లాను ఆయన చేశాడా అని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే భూపాలపల్లి ప్రజలు వీపు చింతపండు చేస్తారని కేటీఆర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడితే ఊరుకునేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. "నీ టైమ్ అంతా రెండేళ్లే. ఆ తర్వాత గులాబీ జెండా ఎగురుతుంది. ఆ తర్వాత నువ్వు పాతాళంలో దాక్కున్నా వదిలి పెట్టం, పొట్టోడా. కేసీఆర్‌తో పాటు మా కార్యకర్తలను అంటే ఊరుకునేది లేదు" అని అన్నారు. తిడితే తనను, ఇతర నాయకులను తిట్టుకోవచ్చని, కానీ కేసీఆర్‌ను, బీఆర్ఎస్ కార్యకర్తలను తిడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంతమంది దేవుళ్లు ఉంటే అంతమంది దేవుళ్లను మొక్కుకున్నా అధికారంలోకి వచ్చాక వదిలి పెట్టేది లేదని అన్నారు. ఆయన పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదని, లాగుల తొండల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో పాలన పక్కకు పెట్టి కుంభకోణాలకు తెరలేపారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బావమరిది కలిసి దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రజలను ఆ పార్టీ నాయకులు ముంచుతారని హెచ్చరించారు. రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, రైతుబంధు పెంపు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే హామీలు అమలవుతాయని ఓటర్లకు సూచించారు.

## బండి సంజయ్, గంగుల తీరుతో కరీంనగర్ అవినీతిమయమైంది

కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్ల డీల్ చేసుకుందంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నాయని పొన్నం మండిపడ్డారు. ఈ పార్టీల పరస్పర అవగాహనతోనే అభ్యర్థుల ఎంపిక జరిగిందని ఆరోపించారు. బండి సంజయ్, గంగుల కమలాకర్ తీరుతో జిల్లా అవినీతిమయంగా మారిందని అన్నారు. పదేళ్లలో కరీంనగర్ జిల్లా పూర్తిగా నిర్లక్ష్యానికి గురయిందని చెప్పారు. జిల్లా పరిధిలోని కొండగట్టు, వేములవాడ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

## డిజిటల్ మోసాల కేసులను ఎదుర్కోవడానికి రూపొందించండి

ఆర్ బీఐ, బ్యాంకులు, టెలికాం శాఖలతో సంప్రదించి, ఒక పక్కా 'స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్' (ఎస్ ఓపీ) రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది.

చిన్న రాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువే!

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, జస్టిస్ ఎన్ వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం సుమోటోగా ఈ కేసు విచారణను చేపట్టింది. "బ్యాంకులు కేవలం లాభాపేక్షతో, వ్యాపార ధోరణిలో ఉండి, నేరగాళ్లు సులభంగా దోపిడీ సొమ్మును తరలించడానికి వేదికలుగా మారుతున్నాయి" అని జస్టిస్ బాగ్చి అన్నారు. 2021 ఏప్రిల్ నుంచి 2025 నవంబర్ మధ్య మన దేశంలో ఏకంగా రూ.52వేల కోట్ల సైబర్ మోసాలు జరిగినట్లు హోంశాఖ నివేదిక పేర్కొన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇది 'అనేక రాష్ట్రాల వార్షిక బడ్జెట్ కంటే ఇది చాలా ఎక్కువ మొత్తం' అని సీజేఐ సూర్యకాంత్ అన్నారు.

కాగా, ఈ డిజిటల్ మోసాలు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల లేదా నేరగాళ్లతో సహకరించడం వల్ల జరిగి ఉండవచ్చని ధర్మాసనం అనుమానం వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టుల పట్ల ఆర్‌బీఐ, బ్యాంకులు సకాలంలో స్పందించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది.

సుప్రీంకోర్టు ఆదేశాలు

ఆర్‌బీఐ, టెలికాం శాఖ రూపొందించిన నిబంధనలను పరిగణనలోకి తీసుకుని, ఈ నేరాలను సమర్థవంతంగా అరికట్టడానికి నాలుగు వారాల్లోగా ఒక ముసాయిదా ఒప్పందాన్ని సిద్ధం చేయాలని హోం మంత్రిత్వ శాఖను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అలాగే దేశవ్యాప్తంగా నమోదైన డిజిటల్ అరెస్ట్ కేసులను గుర్తించాలని సీబీఐని ఆదేశించింది. అలాగే, ఈ కేసుల్లో విచారణ జరిపేందుకు సీబీఐకి అవసరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని దిల్లీ, గుజరాత్ ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్ట్ బాధితులకు పరిహారం అందించే విషయంలో ఉదారంగా, ఆచరణాత్మక దృక్పథంతో వ్యవహరించాలని సుప్రీంకోర్టు సూచించింది. పరిహారం చెల్లింపుపై ఒక ఫ్రేమ్‌వర్క్ సిద్ధం చేయడానికి ఆర్‌బీఐ, టెలికాం శాఖ సంయుక్తంగా సమావేశం కావాలని ఆదేశించింది.

## ప్రపంచంలోనే అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రాన్ని పునఃప్రారంభించిన జపాన్

2011లో సంభవించిన భారీ భూకంపం, సునామీ కారణంగా ఫుకుషిమా ప్లాంట్‌లోని 3 రియాక్టర్లు కరిగిపోయి అణు ప్రమాదం సంభవించింది. దీంతో జపాన్ దేశవ్యాప్తంగా అణు విద్యుత్ కేంద్రాలను మూసివేసింది. అయితే, ప్రస్తుతం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని జపాన్ నిర్ణయించింది. 2050 నాటికి 'కార్బన్ న్యూట్రాలిటీ' సాధించడానికి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అవసరాలకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడానికి జపాన్ మళ్లీ అణుశక్తి వైపు మొగ్గు చూపుతోంది.

రాజకీయ మద్దతు

జపాన్ పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రధాని సనాయే తకాయిచి నేతృత్వంలోని సంకీర్ణ కూటమి అఖండ విజయం సాధించింది. మొత్తం 465 సీట్లున్న దిగువ సభకు ఆదివారం ఎన్నికలు జరగగా, అధికార కూటమి మూడింట రెండు వంతులకుపైగా సీట్లు దక్కించుకుంది. ఇప్పటి వరకు అందిన వివరాల ప్రకారం, ఎల్ డీపీ 316 సీట్లలో విజయ దుందుభి మోగించింది. జపాన్ తొలి మహిళా ప్రధాని అయిన తకాయిచి, గత అక్టోబర్ లో పీఎంగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆమె ఇప్పుడు జపాన్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అణు విద్యుత్తును ఉత్పత్తిని చేయాలని నిర్ణయించి, దాన్ని ప్రోత్సహిస్తున్నారు.

త్వరలోనే వాణిజ్య కార్యకలాపాలు!

జనవరి 21న ప్రారంభించిన ఒక రియాక్టర్, కేబుల్‌లోని విద్యుత్ ప్రవాహంలో స్వల్ప మార్పుల వల్ల అలారం మోగడంతో మరుసటి రోజే దానిని నిలిపివేశారు. అయితే ఆ మార్పులు సురక్షిత పరిమితిలోనే ఉన్నాయని, భద్రత దృష్ట్యా అలారం సెట్టింగులను మార్చామని టెప్కో (టీఈపీసీఓ) అధికారులు తెలిపారు. మార్చి 18 లేదా ఆ తర్వాత సమగ్ర తనిఖీ ముగిశాక పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. వాస్తవానికి కాషివాజాకి-కరీవా ప్లాంట్‌లో మొత్తం ఏడు రియాక్టర్లు ఉండగా, ప్రస్తుతం ఒక దానిని మాత్రమే

## మొదటి పేజి తరువాయి

కావలిలో అత్యధికంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని దక్షిణ కోస్తాలో రాబోయే 2 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. రాయలసీమలోని జిల్లాల్లో మాత్రం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీలు తగ్గొచ్చని పేర్కొంది. బాపట్ల, నరసాపురం, కావలి, ఒంగోలు తదితర ప్రాంతాల్లో సాధారణం కంటే 2-4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తర కోస్తా జిల్లాలు, కేంద్రపాలిత ప్రాంతం యానాంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు సాధారణం కంటే ఎక్కువగా, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని అంచనా వేస్తోంది. గత ఏడాది కూడా: గత ఏడాది కూడా ఫిబ్రవరి నెల మొదటి వారంలోనే ఎండలు విజృంభించాయి. అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. ఏటా మార్చి-ఏప్రిల్‌లో మంట పుట్టించే ఎండలు ముందే చుక్కలు చూపించాయి. ఫిబ్రవరి మొదటి వారం దాటకముందే, శివరాత్రికి శివ శివ అంటూ చలి సెలవు తీసుకోక ముందే సూర్యుడు చెలరేగి పోయాడు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. అసాధారణ వేడి ఉక్కపోతే ఉక్కిరిబిక్కిరి చేశాయి.

## రాష్ట్రంలో భానుడి భగభగలు

### అమెరికాలోని 10 రాష్ట్రాల్లో ట్రంప్ 'ఎమర్జెన్సీ' ప్రకటన- 14వేలకు పైగా విమానాల రద్దు

శరీరాన్ని చల్లబర్చుకోవడానికి: ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రతలు 35డిగ్రీలకు మించి నమోదవుతున్నాయి. మరో ఐదారు డిగ్రీలు పెరిగితే అడుగు బయటకు పెట్టే పరిస్థితి ఉండదు. చలికాలంలో కాస్త రిలాక్స్ కోసం టీ, కాఫీ తీసుకోవడం సహజమే. ఎండాకాలంలో ఉపశమనం ప్రకృతి సిద్ధమైన పానీయాలు తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. టీ, కాఫీ బదులు పళ్ల రసాలు, పానీయాలు తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు.

### "లంబసింగి"లో అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు - దేశంలో శీతల గ్రామం ఎక్కడుందో తెలుసా?

ఎండాకాలంలో ఎక్కడెక్కడో పని చేసుకొని ఇంటికి వచ్చేసరికి అలసట వచ్చేస్తుంది. చిన్న చిన్న పనులకే నీరసపడిపోతుంటాం. అలవాటు ఉన్న వాళ్లు అలసట బారి నుంచి ఉపశమనం పొందడానికి టీ, కాఫీ తీసుకుంటారు. కానీ వేసవిలో వేడి పదార్థాలు పెద్దగా రుచించవు. కాస్త చల్లచల్లగా ఏవైనా పళ్లరసాలు తీసుకుంటే బాగుంటుంది అనిపిస్తుంది. సహజ పానీయాలైన పళ్ల రసాలను తీసుకోవడమే మంచిదని, తద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని, అలసట దూరమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కొబ్బరి నీళ్లు: వేసవి దాహార్తి తీర్చుకోవడంలో చాలా మంది కొబ్బరి నీళ్లకే మొగ్గు చూపుతారు. ప్రకృతి సిద్ధమైన కొబ్బరి నీళ్లు శరీరానికి ఎంతో మేలు చేయడంతో పాటు శరీరాన్ని నాజూగ్గా ఉంచడంలో సహకరిస్తాయి. బాగా అలసటగా అనిపించినప్పుడు కొబ్బరి నీళ్లలో నిమ్మరసం, తేనె, పుదీనా లేదా కొత్తిమీర, సబ్జా గింజలు వేసుకుని తాగితే చాలు. నోటికి రుచిగా ఉండడంతో పాటు అలసటను తగ్గించడంలో కొబ్బరినీళ్లు మేలు చేస్తాయి.

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 'కు అడ్డుపడే చట్టాలను సవరిద్దాం

### మొదటి పేజి తరువాయి

చర్యలు చేపడుతున్నట్లు సీఎం తెలిపారు. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు మళ్లుతోందని, అమరావతి కేంద్రంగా రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు ఇక్కడి నుంచే తయారు చేస్తామని, ప్రపంచానికి అందిస్తామని సీఎం ఆశభావం వ్యక్తం చేశారు. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయన్నారు. ప్రతినెలా 8న కేపీఐల ఆధారంగా జీఎస్‌డీపీ రూపొందించాలని అధికారులుకు సూచించారు. 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారన్న చంద్రబాబు, జీతాలు కూడా మొదటి తేదీకి ఇవ్వలేని పరిస్థితి ఉండేదని దుయ్యబట్టారు. ఇప్పుడు జీతాల చెల్లింపులను గాడిలో పెట్టడంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేయాల్సి ఉందని తేల్చిచెప్పారు. అల్లూరి జిల్లాలో లంబసింగి కుంకుమ పువ్వు ఉత్పత్తి అయితే అది దేశవ్యాప్త న్యూస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏలూరు దగ్గర కోకో సిటీ కూడా ఏర్పాటు అవుతుందని తెలిపారు. కాఫీ సాగు పెంచటంతో పాటు అరకు కాఫీ బ్రాండ్ ను కూడా బాగా ప్రమోట్ చేయాలని కోరారు. బ్యాంకర్లు చారిటీ కోసం రుణాలు ఇవ్వరు: ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుందని వెల్లడించారు. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండు మార్లు పరిశీలన చేసుకోవాలన్నారు. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని ధ్వజమెత్తారు. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాల రీషెడ్యూలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. బ్యాంకర్లు ఎవరూ చారిటీ కోసం రుణాలు ఇవ్వరని వ్యాఖ్యనించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలు పూర్తి చేసే విషయంలో ఎలాంటి రాజీలేదు. సాంకేతికంగా ముందంజలో ఉన్నామే కానీ ఎక్కడా వెనుకబడి లేము. ప్రతినెలా 8న కేపీఐల ఆధారంగా జీఎస్‌డీపీ రూపొందించాలి. 19 నెలల్లో అగాధం, అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం. మూడు నెలలకోసారి ప్రభుత్వ ప్రగతి పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నాం. సంక్షేమ పథకాలు అవసరమా? అనే చర్చ సరి కాదు. పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే. నెలలవారీగా సమీక్షలు చేస్తూ క్షేత్రస్థాయిలో పనులు బేరీజు వేసుకోవాలి. కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా చూడాలి. ఏపీలో కార్యక్రమాలు, టెక్నాలజీ వినియోగం ఎలా ఉందో అంచనా వేయాలి చట్టాలన్నీ సవరించుకుని అనవసరమైనవి తొలగించనున్నట్లు సీఎం తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అడ్డుపడే చట్టాలను అసెంబ్లీలో సవరిద్దామన్నారు. ప్రస్తుతం వృద్ధిరేటు 9.88 శాతం ఉండగా త్వరలో డబుల్ డిజిట్ సాధించాలని సీఎం ఆదేశించారు. సాగునీటి కోసం ఇప్పటివరకూ రూ.24 వేల కోట్లు ఖర్చు చేశామని, విశాఖలో గూగుల్‌తో పాటు ఇతర సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటు చేస్తున్నాయని, విద్యుత్ రంగంలో ట్రూఅప్ నుంచి ట్రూడౌన్ చేసే పరిస్థితికి వచ్చినట్లు ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడుస్తుందన్నారు. రూ.వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3 వేల కోట్లతో నిర్మాణాలు చేపట్టినట్లు సీఎం వివరించారు. వచ్చే మూడేళ్లలో మోస్ట్ లివబుల్ సిటీగా అమరావతిని మారుస్తామని స్పష్టం చేశారు. మార్చిలోపు ఆ సమస్యలు తీర్చాలి: రైతులకు గిట్టుబాటు ధర కింద రూ.1100 కోట్లు ఖర్చు పెట్టినట్లు చంద్రబాబు తెలిపారు. అస్తవ్యస్తం చేసిన రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సమస్యలు పడుతున్నామన్నారు. ఆనాటి సీఎం ఇంటి పక్కన హెలిప్యాడ్ కోసం ప్రైవేటు వ్యక్తి స్థలం ఇవ్వకపోతే అతని ఇంటిని 22ఏ కింద పెట్టారన్నారు. దానిపై ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తున్నట్లు సీఎం వివరించారు. ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నామని, గుట్టలుగా పేరుకుపోయిన అక్రమాల చెత్తను మార్చిలోపు తొలగించాలి సీఎం అధికారులకు సూచించారు. కొందరు మంత్రులు, అధికారులే కాదు అందరూ పనిచేస్తే మంచి ఫలితాలు అందుతాయని సీఎం సూచించారు. ప్రభుత్వ పాలసీల వల్ల అనుకున్న లక్ష్యాలను నెరవేరుస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రాధాన్యంగా సాగుతున్నట్లు సీఎం పేర్కొన్నారు.

## ఏపీలో ఊపందుకున్న సాగునీటి ప్రాజెక్టులు - 18 నెలల్లోనే రూ.23,793 కోట్ల ఖర్చు

### మొదటి పేజి తరువాయి

2014-19 మధ్య రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఎందుకుంటే ఆ ఐదు సంవత్సరాల్లోనే రూ.11 వేల కోట్ల వరకు నీరు ప్రగతి పనులకు, మరో రూ.50 వేల కోట్లకు పైగా జలవనరుల శాఖకు ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రస్తుతం మళ్లీ ఆ దిశగా పనులు ఊపందుకున్నాయి. కుప్పానికి తొలిసారి నీరు : హంద్రీ-నీవా కాలువ రాయలసీమలోని ఉమ్మడి జిల్లాల్లో పరుగులు తీస్తుంది. కృష్ణా వరద జలాలను 738 కిలోమీటర్ల వరకు తీసుకెళ్తుంది. కేవలం 2,200 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఈ కాలువను వెడల్పు చేయడంతో పాటు లైనింగు పనులు సైతం చేసి దాని ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచారు. ఈ పనుల కోసం రూ.3,500 కోట్లను ఖర్చు చేశారు. ఈ కాలువ ద్వారా రాయలసీమలోని జిల్లాలకు ఈ సంవత్సరం 43 టీఎంసీలకు పైగా జలాలను విడుదల చేశారు. అందుభాగంగా కుప్పానికి మొదటిసారి నీటిని అందించారు. పునరావాసానికి రూ. వెయ్యి కోట్లు : అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయాలంటే ఇంకా నిర్మాణ పనులకోసం రూ.2,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సిఉంది. అలాగే పునరావాసానికి దాదాపు రూ. వెయ్యి కోట్లు కావాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టన్నెళ్ల తవ్వకాల్లోని పెండింగు పనులతో పాటు లైనింగు పనుల వేగాన్ని సైతం పెంచారు. హెడ్ రెగ్యులేటర్ పనులను చేస్తున్నారు. 18 నెలల్లో 3,708 మీటర్ల మేర టన్నెల్ లైనింగు పూర్తయింది. ఫీడర్ కాలువ మరమ్మతులు లైనింగు కోసం ఏకంగా రూ.456 కోట్లు విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో వెలిగొండపై ఇప్పటివరకు రూ.571 కోట్లను ఖర్చు చేశారు. పోలవరం ఎడమ కాలువ పనులు సైతం వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో గత వైఎస్సార్సీపీ హయాంలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదు. ఓ వైపు ప్రధాన డ్యాం నిర్మిస్తున్నా ఎడమ కాలువ పనులు చేయకపోతే ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎన్డీయే ప్రభుత్వంలో రూ.1,226 కోట్లతో కాలువలో వివిధ ప్యాకేజీలకు టెండర్లు పిలిపించి పనుల వేగాన్ని పెంచారు. ఇప్పటివరకు రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. 'జిందాల్' సహకారంతో అక్కడ స్టాప్ లాగ్ : అలాగే 2024 ఆగస్టు నెలలో తుంగభద్ర ప్రాజెక్టులో 19వ గేటు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ప్రాజెక్టుల మరమ్మతుల నిపుణుడు కన్నయ్యనాయుడిని పిలిపించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడింది. చివరికి 'జిందాల్' సహకారంతో అక్కడ స్టాప్ లాగ్ గేటును యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. దీంతో నీళ్లు వృథా కాకుండా అడ్డుకోగలిగారు. అక్కడ 33 గేట్ల కాలపరిమితి ముగిసిపోవడంతో కొత్తగా గేట్లు ఏర్పాటు చేసేందుకు రూ.55 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పనులు సైతం ప్రారంభమయ్యాయి. గత వైఎస్సార్సీపీ హయాంలో కాలువ, నది వరద కట్టలకు ఎలాంటి మరమ్మతులు లేవు. ప్రాజెక్టుల నిర్వహణకూ నిధులు కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ధవళేశ్వరం బ్యారేజి, తుంగభద్ర డ్యాం, శ్రీశైలం రిజర్వాయర్, మైలవరం, గుండ్లకమ్మ, సోమశిల, గోరకల్లు, కండలేరు, అవుకు వంటి ప్రాజెక్టుల మరమ్మతులకు తొలి విడతగా రూ.610 కోట్లతో పనులు చేపట్టింది. అదేవిధంగా కాలువల పూడిక తీత, కాలువల లాకులు, నిర్వహణ, ఇతర నిర్మాణాల నిర్వహణ, మరమ్మతులకు సంబంధించి గడిచిన 2 సంవత్సరాల్లో 11,359 పనులకు రూ.878 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రూ.400 కోట్లను సైతం వరకు ఖర్చు చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పనులకు జాతీయ హరిత ట్రైబ్యునల్ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ ఇబ్బందులు తొలిగాయి.

## సెషెల్స్‌కు భారత్ భారీ ఆర్థిక చేయూత

### మొదటి పేజి తరువాయి

అమెరికన్ డాలర్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఆ నిధులతో సెషెల్స్‌లో అభివృద్ధి, భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో కీలక ప్రాజెక్టులు చేపట్టనున్నారు.

### సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశం

అయితే ఆరు రోజుల భారత పర్యటనలో భాగంగా హెర్మినీ మోదీతో సోమవారం మధ్యాహ్నం విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, సముద్ర భద్రత, సస్టైనబిలిటీ, వాతావరణ మార్పులకు అనుగుణ చర్యలు వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. సెషెల్స్ భారత్‌కు కీలక సముద్ర పొరుగుదేశమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

### భౌగోళిక సంబంధమే కాదు!

"భారత్- సెషెల్స్ బంధం భౌగోళిక సంబంధమే కాదు, చరిత్ర, విశ్వాసం, భవిష్యత్ దృష్టితో కూడిన భాగస్వామ్యం. సెషెల్స్ అవసరాల ప్రకారం అభివృద్ధి సహకారం అందిస్తున్నాం" అని మోదీ తెలిపారు. ప్రకటించిన 175 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.15,87,43,37,500) ప్యాకేజీ ద్వారా సామాజిక గృహ నిర్మాణం, ఈ-మొబిలిటీ, వృత్తి శిక్షణ, ఆరోగ్య సేవలు, రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు ప్రధాని చెప్పారు.

### ఇరు దేశాల సంబంధాల్లో ప్రధాన స్తంభాలు

రక్షణ సహకారం, సముద్ర భద్రత ఇరు దేశాల సంబంధాల్లో ప్రధాన స్తంభాలని మోదీ స్పష్టం చేశారు. సెషెల్స్‌ను కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో పూర్తి సభ్యదేశంగా స్వాగతించారు. దీని వల్ల హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. బ్లూ ఎకానమీ రంగంలో భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. సముద్ర పరిశోధన, డేటా షేరింగ్, సామర్థ్యాభివృద్ధి రంగాల్లో భారత్ తన నైపుణ్యాన్ని పంచుకోనుంది. పునరుత్పాదక శక్తి, వాతావరణ అనుకూల పరిష్కారాల్లో కూడా సహకారం పెంచాలని నిర్ణయించారు.

### ఆ అంశాల్లో ఒప్పందాలు ఖరారు

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో భారత్ సాధించిన విజయాలను సెషెల్స్‌తో పంచుకుంటామని ప్రధాని మోదీ చెప్పారు. చౌకగా నాణ్యమైన ఔషధాల సరఫరా, ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెడికల్ టూరిజం ప్రోత్సాహం వంటి రంగాల్లో కలిసి పనిచేయనున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాలు పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఫార్మాకోపీయల్ సహకారం, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, డిజిటల్ పరిష్కారాల జ్ఞాన భాగస్వామ్యం, ఆహార సరఫరా ఒప్పందాలు తదితర అంశాల్లో ఒప్పందాలు జరిగాయి.

### గాంధీజీ సిద్ధాంతాలు భారత్ సెషెల్స్ భాగస్వామ్యానికి మార్గదర్శకం

ప్రజల మధ్య సంబంధాలే ఇరు దేశాల బలమని మోదీ అన్నారు. సెషెల్స్‌లో నివసిస్తున్న భారతీయులు అక్కడి సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. తరతరాలుగా స్నేహబంధాన్ని వారు మరింత బలపరుస్తున్నారని తెలిపారు. పర్యటనలో భాగంగా అధ్యక్షుడు హెర్మినీ రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. గాంధీజీ సిద్ధాంతాలు భారత్ సెషెల్స్ భాగస్వామ్యానికి మార్గదర్శకంగా ఉన్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది.

### దౌత్య సంబంధాలకు 50 సంవత్సరాలు

కాగా, 2025 అక్టోబరులో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత హెర్మినీకి ఇదే తొలి భారత పర్యటన. అంతేకాకుండా ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంలో ఆయన పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. తాజా ఆర్థిక ప్యాకేజీ, కొత్త ఒప్పందాలతో భారత్ సెషెల్స్ దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడుతూ కొత్త దశలోకి అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది.

## మావోయిజంతో వినాశనమే, మార్చి 31 కల్లా అంతం చేస్తాం

### మొదటి పేజి తరువాయి

పాఠశాలలను, ఆసుపత్రులను తగులబెడుతున్నారు. ఇంతటి క్రూరత్వం ఎక్కడి నుంచి వచ్చింది? సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తుంది" అని ఆయన తేల్చిచెప్పారు.

### ఆడబిడ్డల చేతుల్లో తుపాకులా?

నక్సల్స్ దళాల్లో ఉన్న గిరిజన యువతుల గురించి అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. "మావోయిస్టుల్లో ఇంకా మిగిలి ఉన్నవారిలో చిన్న వయసు గిరిజన బాలికలు కూడా ఉన్నారు. వారి చేతుల్లో తుపాకులు చూడటం బాధాకరం. వారి ముందు ఇంకా ఎంతో జీవితం ఉంది. వారంతా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలి. లొంగిపోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. వారికి ఎలాంటి హానీ జరగదు" అని భరోసా ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'పునరావాస విధానం' దేశంలోనే అత్యుత్తమమైనదని ఆయన కితాబిచ్చారు.

### అభివృద్ధి పథంలో బస్తర్

మావోయిస్టుల వల్ల దశాబ్దాలుగా నష్టపోయిన బస్తర్ ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని షా పేర్కొన్నారు. "మావోయిస్టులు దశాబ్దాల పాటు స్కూళ్లను మూసివేసి, ఒక తరాన్ని చదువుకు దూరం చేశారు. కానీ ఇప్పుడు బస్తర్ మారుతోంది. మూసివేసిన బడులు తెరుచుకుంటున్నాయి. రోడ్లు వేస్తున్నాం. మొబైల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నాం. పోస్టాఫీసులు, బ్యాంకులు ప్రతి 5 కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తున్నాం. డిసెంబర్ 2027 నాటికి బస్తర్ ప్రాంతంలోని 7 జిల్లాల్లోని ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. వచ్చే ఐదేళ్లలో దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన గిరిజన ప్రాంతంగా బస్తర్‌ను మారుస్తామన్నారు.

### వరాల జల్లు

గిరిజనుల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను షా వివరించారు. "గిరిజనుల నుంచి క్వింటాల్ వరిని రూ.3,100కు కొనుగోలు చేస్తాం. ప్రతి ఇంటికీ వంట గ్యాస్ సిలిండర్, కుళాయి నీటి కనెక్షన్ ఇస్తాం. ఇంద్రావతి నదిపై కొత్త సాగునీటి ప్రాజెక్టుల ద్వారా దంతెవాడ, బీజాపూర్, సుక్మా జిల్లాల్లో 2.75 లక్షల హెక్టార్లకు నీరు అందిస్తాం. బస్తర్‌లో 118 ఎకరాల్లో కొత్త పారిశ్రామిక



వాడను ఏర్పాటు చేసి గిరిజన యువతకు ఉపాధి కల్పిస్తాం. అడ్వెంచర్ టూరిజం, హోమ్‌స్టేలు, గ్లాస్ బ్రిడ్జిల ద్వారా పర్యాటకాన్ని పెంచుతాం" అని చెప్పారు.

### రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానం

బస్తర్ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడమే ప్రధాని మోదీ లక్ష్యమని షా అన్నారు. తుపాకులు, పేలుడు పదార్థాలు బస్తర్ గుర్తింపు కాదని, ఇక్కడి సంస్కృతే అసలైన గుర్తింపు అని ఉద్ఘాటించారు. 'బస్తర్ పాండుమ్' ఉత్సవాల్లోని 12 విభాగాల్లో గెలుపొందిన టాప్-3 విజేతలను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానిస్తామని, అక్కడ వారు తమ కళలను ప్రదర్శించి విందులో పాల్గొంటారని ప్రకటించారు. పోలీసుల త్యాగాలను స్మరిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# సంపాదకీయం

## తెలంగాణ మాండలికంతో, చేనేత నేపథ్యంలో పోరంకి నవల 'ముత్యాల పందిరి'

"అ న్నీ నేనే మొదట రాశాను" అని చెప్పుకోవడం దాశరథి రంగాచార్యకు అలవాటు. 'చిల్లర దేవుళ్ళు' నవలతో తొలి తెలంగాణ మాండలిక నవల రాసింది కూడా తానేనని ఆయన ఇంటర్వ్యూలలో, సభలలో బాహాటంగా చెప్పుకున్నారు. చదివే ఓపిక, పరిశోధించే తీరిక లేని విమర్శకులు రంగాచార్య మాటలనే వేదవాక్కుగా భావించి దాన్ని బలపరుస్తూ వ్యాసాలు రాసేశారు. దాశరథి రంగాచార్య కంటే ముందు, అనగా 1964 లోనే పోరంకి దక్షిణామూర్తి 'ముత్యాల పందిరి' పేరిట తెలంగాణ మాండలికంలో నవల రాయడం, అదే సంవత్సరం ఆంధ్రప్రభ ఉగాది నవలల పోటీలో అది మూడవ బహుమతి పొందడం జరిగింది. ఆంధ్రప్రభలో 1964లో సీరియల్‌గా వచ్చిన ఈ నవల, 1968లో ఎమెస్కో పాకెట్ బుక్‌గా వచ్చింది. రంగాచార్య 'చిల్లర దేవుళ్ళు' కూడా 1970లో ఎమెస్కో పాకెట్ బుక్స్ లోనే వచ్చింది. తర్వాత జరిగిన పరిశోధనలలో, 1955లోనే లోక మలహరి రాసిన 'జెగ్గని యిద్దె' అనే నవల తెలంగాణ మాండలికంలో వచ్చిందని తేలింది. కాబట్టి తెలంగాణ మాండలికంతో వచ్చిన నవలల్లో రెండవ నవల 'ముత్యాల పందిరి' కాగా, మూడవది మాత్రమే దాశరథి రంగాచార్య 'చిల్లర దేవుళ్ళు'. ఆ తర్వాత మాదిరెడ్డి సులోచన 'తరం మారింది' నవల వచ్చింది. మాండలిక వృత్తి పదకోశాల నిర్మాణంలో భాగంగా క్షేత్ర పర్యటన చేసి, మాండలిక పదాలను సేకరించిన పరిశోధకుడిగా పోరంకి దక్షిణామూర్తి మాండలికాల మీద విపరీతమైన ఆసక్తిని పెంచుకున్నారు. దాంతో వివిధ మాండలికాల మీద నవలలు రాయాలని సంకల్పించి ముందుగా తెలంగాణ మాండలికంలో 'ముత్యాల పందిరి', తర్వాత కోస్తా మాండలికంలో 'వెలుగు వెన్నెల గోదారి', రాయలసీమ మాండలికంలో 'రంగవల్లి' నవలలు రాసి రికార్డు సృష్టించారు. సృజనాత్మక రచయితగా, క్షేత్ర పర్యటనలతో చేనేత పని వారి జీవన విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం వల్ల, అదే నేపథ్యంగా తీసుకుని 'ముత్యాల పందిరి' నవలను రూపొందించారు. ఇందులో చేనేత పని వారి కుటుంబంలో జన్మించిన చంద్రయ్యకు నేత పని ఇష్టం లేక, చదువుకోవడానికి బడికి వెళుతుంటాడు. ధనవంతుడైన మేనమామ లచ్మయ్య కూతురు ముత్యాలుతో ఆటపాటలతో అన్యోన్యంగా మెసలుతాడు. దరిద్రులన్న ఈసడింపుతో లచ్మయ్య మేనరికం పట్ల ఆసక్తి చూపడు. ముత్యాలు పుట్టినరోజుకు తండ్రి కొత్తగా చేయించిన ఉంగరాన్ని చూసి ముచ్చటపడిన చంద్రయ్య తన వేలికి పెట్టుకుని పోగొట్టుకుంటాడు. తండ్రికి, మేనమామకు భయపడి ఇల్లు వదిలి పారిపోతాడు. కొత్త ఊర్లో చేరదీసిన సాలోండ్ల ఇంట్ల పెరుగుతూ నేత పని నేర్చుకుంటాడు. చంద్రయ్య వెళ్ళిపోయిన చాన్నాళ్ళకి బతుకమ్మ పండుగ సందర్భంగా నీళ్లకుంటలో ముత్యాలుకు ఉంగరం దొరుకుతుంది. చంద్రయ్య నిర్దోషి అని తేల్చుకుంటుంది. ముత్యాలు తండ్రి లచ్మయ్య మరో మోసగాడైన రాములుతో కలిసి ఊర్లో సహకార సంఘం పెట్టి అందర్నీ మోసం చేసి బోలెడు డబ్బు గడిస్తాడు. కొడుకు మీది బెంగతో వృద్ధాప్యంతో చంద్రయ్య తండ్రి చనిపోతాడు. తల్లిదండ్రులు జ్ఞాపకం వచ్చి చంద్రయ్య, పెంచిన వాళ్లకు చెప్పి వాళ్ళ సహాయంతో ఇంటికి చేరుకొని తల్లిని ఆదుకుంటాడు. ముత్యాలు, చంద్రయ్య మనసులు కలుస్తాయి. ముత్యాలు పట్ల తన ప్రేమకు గుర్తుగా చంద్రయ్య అపురూపమైన 'ముత్యాల పందిరి' చీర నేయడానికి పూనుకుంటాడు. అంతలో ముత్యాలుకు రాములుతో పెళ్లి చేసేస్తాడు ఆమె తండ్రి లచ్మయ్య. లంబాడి లచ్మి వల్ల రాములు దుర్మార్గుడని, వాడు అమ్మాయిలను పెళ్లి చేసుకొని అమ్మి వేస్తాడని తెలుసుకున్న చంద్రయ్య, పెళ్లికూతురుతో వెళుతున్న రాములను అదే రైలు ఎక్కి వెంబడిస్తాడు. రాములు పారిపోగా, ముత్యాలును ఓదార్చి 'ముత్యాల పందిరి' చీర కప్పి తన సొంతం చేసుకుంటాడు. ఇందులో చంద్రయ్య తల్లిదండ్రులు స్వతంత్రంగా మగ్గం పని చేసుకుంటూ ఉంటారు. కానీ మేనమామ లచ్మయ్య పేద నేతకారులు నేసిన వస్త్రాలని వ్యాపారస్తులకు అమ్మి బాగా కమిషన్ సంపాదించి గొప్పవాడు అవుతాడు. లచ్మయ్యను వ్యతిరేకిస్తూ ఊళ్లో నేత పనివారు ఒక సంఘం పెట్టి చంద్రయ్య తండ్రిని దానికి అధ్యక్షుడిగా చేస్తే, బావ అని కూడా చూడకుండా లచ్మయ్య, అతని మీదనే అభాండాలు సృష్టించి సంఘాన్ని విచ్ఛిన్నం చేస్తాడు. ఆ బాధతోనే చంద్రయ్య తండ్రి ప్రాణాలు వదులుతాడు. కులవృత్తులు చేసుకునే వారిలోనే కొందరు దళారులు ఏర్పడి మిగిలిన వారిని దోపిడీ చేయడమనేది వర్గ సమాజంలో ఒక సహజమైన పరిణామం అని లచ్మయ్య పాత్ర ద్వారా రచయిత నిరూపించారు. లచ్మయ్య కూలి సరిగా ఇవ్వక పనివాళ్ళను వేధిస్తూ ఉంటాడు. కూలి గురించి ఒక నేత పనిమనిషి ఇలా అంటాడు. "లచ్మయ్య పెంచుతాడా? ఆయన ఎంత అంటే అంతనే. ఎక్కువ గావాల్నంటే పనులకెళ్ళి తీపిస్తాడు. నువ్వు కాకుంటే నీ యసుంటోండ్లు, మంది లెస్సగున్నరులే పొమ్మంటాడు. ఏమి సెయ్యాలె. సచ్చి సచ్చి సేస్తనే ఉంటాం. ఇయ్యాలరేపు పైస గలోనిదే రాజ్యం. కష్టమొకనిది, లాభమొకనిది. గా పనులన్నీ లచ్మయ్య పేటల, పట్నంల పైసకు పైస లెక్కన లాభం చూసుకొని అమ్ముకుంటాడు." ఈ ప్రధాన ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని చేనేత వృత్తి పనివారి గురించి, వాళ్ల జీవన విధానాన్ని గురించి వివరంగా తెలియజేయడంలో రచయిత సఫలమయ్యారు. నేతపని తీరొక్క రీతులు, సాలోళ్ళలో రకాలు, నెంబర్‌ను బట్టి దారం తెలుసుకోవడం, కండెలు పట్టడం అన్నింటి గురించి సందర్భోచితంగా తెలియజేశారు. హోలీ, బతుకమ్మ పండుగలతో పాటు, చంద్రయ్య పెరిగిన ఇంట్లో అక్కగా ఉన్న పున్నమ్మ పెండ్లి సందర్భంగా సాంస్కృతికపరమైన విషయాలనెన్నింటినో వివరంగా తెలియజేశారు. సాలె వాళ్ల గురించి, వారి ఆశ్రిత కులాల గురించి వివరించారు. మధ్యలో లంబాడీల ప్రస్తావన వస్తే వాళ్ల పేర్లు, వాళ్ళ ఇంటి పేర్లు, వారు ధరించే నగల వివరాలను ఇచ్చారు.

# శక్తిమంతమైన ఏఐ... మానవాళికి అగ్నిపరీక్ష!




"కార్ల్ సాగన్ రాసిన ప్రఖ్యాత నవల 'కాంటాక్ట్' సినిమా వెర్షన్‌లో ఓ అద్భుత సన్నివేశం ఉంటుంది. గ్రహాంతరవాసుల నుంచి రేడియో సిగ్నల్ అందుకున్న ఖగోళ శాస్త్రవేత్తను అంతర్జాతీయ కమిటీ ఇంటర్వ్యూ చేస్తుంటుంది. అందులో 'ఒకవేళ గ్రహాంతరవాసులు సంప్రదిస్తే, వారిని మీరేం అడుగుతారు' అన్న ప్రశ్నకు ఆ శాస్త్రవేత్త ఇలా సమాధానం చెబుతారు... 'నేను వారిని ఒక్కటే అడుగుతాను. మీరు ఈ సాంకేతిక కౌమారదశను దాటి, మిమ్మల్ని మీరు నాశనం చేసుకోకుండా ఎలా మనుగడ సాగించారు? ఎలా పరిణామం చెందారు?'. సరిగ్గా మానవాళి ఇప్పుడు కృత్రిమ మేధ (ఏఐ) విషయంలో ఇదే దశలో ఉంది" అని ఏఐ సంస్థ ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడెయ్ హెచ్చరిస్తున్నారు. ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్ నుంచి వచ్చిన క్లాడ్ ప్లగిన్‌లు టెక్ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తన వెబ్‌సైట్‌లో ఆయన రాసిన ఒక వ్యాసం చర్చనీయాంశమవుతోంది. 'ది అడోలెసెన్స్ ఆఫ్ టెక్నాలజీ' పేరుతో రాసిన ఆ సుదీర్ఘ వ్యాసంలో ఏఐ భవిష్యత్తు, పొంచి ఉన్న ముప్పు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డారియో సమగ్ర విశ్లేషణ చేశారు. మనం ఇప్పుడు అత్యంత శక్తిమంతమైన సాంకేతికతను చేజిక్కించుకునే దశలో ఉన్నామని, ఇది మానవజాతికి ఒక అగ్నిపరీక్ష వంటిదని, మన సామాజిక రాజకీయ వ్యవస్థలకు ఈ శక్తిని నిర్వహించే పరిపక్వత ఉందో లేదో తెలియని సందిగ్ధత నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు. డారియో అమోడెయ్ విశ్లేషణలోని కీలకాంశాలు ఆయన మాటల్లోనే...

"గతంలో నేను ఏఐ వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలను వివరించాను. ఇప్పుడు నాణేనికి మరోవైపు చూడాలి. ఏఐ వల్ల సర్వనాశనం తప్పదనే ధోరణికి, అలాగే ఏఐతో ముప్పేమీ లేదనే నిర్లక్ష్యానికి దూరంగా ఉంటూ.. వాస్తవిక దృక్పథంతో ఈ సమస్యను చూడాలి. 2023-24లో ఏఐ గురించి అనవసర భయాలు, సంచలన వ్యాఖ్యలు వినిపించాయి. 2025-26 నాటికి భయం పోయి, రాజకీయ నిర్ణయాలన్నీ ఏఐ అవకాశాల చుట్టూ తిరుగుతున్నాయి. ఇది ప్రమాదకరం. వాస్తవానికి 2023తో పోలిస్తే 2026లోనే మనం నిజమైన ప్రమాదానికి మరింత చేరువలో, ఏఐ చాలా శక్తిమంతంగా మారుతున్న దశలో ఉన్నాం. అందుకే భావోద్వేగాలకు తావులేకుండా, రాబోయే ముప్పును ఎదుర్కోవడానికి పటిష్ఠమైన 'యుద్ధ ప్రణాళిక'ను సిద్ధం చేసుకోవాలి.

### అసలేంటి ఈ 'శక్తిమంతమైన ఏఐ'?

మనం మాట్లాడే చాట్‌బాట్ మాత్రమే కాదు ఇది. బయాలజీ, ప్రోగ్రామింగ్, గణితం, ఇంజినీరింగ్, రచన వంటి రంగాల్లో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్న వారికంటే తెలివైనది. క్లిష్టమైన గణిత సూత్రాలను పరిష్కరించడం, అత్యుత్తమ నవలలు రాయడం, సాఫ్ట్‌వేర్ కోడ్‌ను ప్రాథమిక స్థాయి నుంచి రాయడం దీనికి వెన్నతో పెట్టిన విద్య. కేవలం ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడమే కాకుండా మనుషులు చేసే పనులన్నింటినీ (టెక్స్ట్, ఆడియో, వీడియో, ఇంటర్నెట్ ద్వారా) చేయగలదు. గంటలు, రోజుల తరబడి సాగే పనులను ఆటోమేటిక్‌గా పూర్తి చేయగలదు. ఒక స్మార్ట్ ఉద్యోగిలాగా అవసరమైనప్పుడు వివరణలు అడుగుతూ పని పూర్తి చేస్తుంది. కంప్యూటర్ ద్వారా ఇతర భౌతిక పరికరాలను, రోబోలను, ల్యాబ్ ఎక్విప్‌మెంట్‌ను నియంత్రించగలదు. శక్తిమంతమైన ఏఐని సులభంగా అర్థం చేసుకోవాలంటే.. ఒక డేటాసెంటర్‌లో 'మేధావుల దేశం' ఉన్నట్లు ఊహించుకోవచ్చు. ఒకసారి శిక్షణ పొందిన మోడల్ నుంచి లక్షల కాపీలను సృష్టించవచ్చు. ఇవి మనిషి కంటే 10 నుంచి 100 రెట్ల వేగంతో సమాచారాన్ని గ్రహించి పనిచేయగలవు. సుమారు 5 కోట్ల మంది అత్యంత తెలివైన వ్యక్తులు ఒకే చోట ఉండి, మనకంటే వంద రెట్ల వేగంతో పనిచేస్తే ఎంతటి శక్తి జనిస్తుందో ఊహించండి. ఆంత్రోపిక్ పరిశీలన ప్రకారం 'స్కేలింగ్ సూత్రాల' ఆధారంగా ఏఐ సామర్థ్యం విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుతం ఏఐ సొంతంగా కోడ్ రాస్తూ, తరవాతి తరం ఏఐ వ్యవస్థల తయారీని వేగవంతం చేస్తోంది. ఈ వేగం చూస్తుంటే ఈ ఏడాదిలోనో లేదా 2027 నాటికో పైన చెప్పుకొన్న శక్తిమంతమైన ఏఐ అందుబాటులోకి వచ్చే అవకాశాలు బలంగా ఉన్నాయి.

### 'సర్జికల్' నిబంధనలే శరణ్యం

శక్తిమంతమైన ఏఐతో పొంచిఉన్న ప్రమాదాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు 'సర్జికల్' (కచ్చితమైన) నిబంధనలతో ముందుకు రావాలి. ఆవిష్కరణలను పూర్తిగా అడ్డుకోకుండా, కేవలం ప్రమాదాలను నివారించేలా ఈ నిబంధనలు ఉండాలి. ఏఐ కంపెనీలు స్వచ్ఛందంగా బాధ్యత వహించడం ఒక ఎత్తయితే, ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవడం మరో ఎత్తు. ఏఐ ప్రమాదాలను నివారించడానికి చేసే నియంత్రణలు ఆర్థిక విలువను దెబ్బతీయకూడదు, కానీ అదే సమయంలో మొండిగా వ్యవహరించే వారిని కట్టడి చేసేలా ఉండాలి. మన సామాజిక, రాజకీయ వ్యవస్థలు ఈ అపారమైన శక్తిని నిర్వహించగల పరిపక్వతను సాధించగలిగితేనే ఈ అగ్నిపరీక్షలో మానవాళి గెలుస్తుంది!"

# తెలుగు మాట్లాడని రెండు తెలంగాణ సినిమాలు





అవి రెండూ స్వచ్ఛమైన తెలంగాణ సినిమాలు. తెలంగాణపై ఏమాత్రం ప్రేమ ఉన్నవారైనా ఆ రెండు సినిమాలు చూసితీరాల్సిందే. ఈ రెండు చిత్రాలు తెలుగు సినిమా చరిత్రలో నమోదు కాకున్నా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అవే..అంకుర్, నిశాంత్. తెలంగాణలో భూస్వామ్యం రాజ్యమేలుతున్న కాలం నేపథ్యంగా తీసిన ఈ సినిమాలివి. అణగారిన వర్గాలపై దాష్టీకాలు, అరాచకాలపై తిరుగుబాట్లను ఇవి కండ్లకు కట్టాయి. తెలంగాణ చరిత్రపుటల్లో ఈ రెండు సినిమాల స్థానం ప్రత్యేకం. ఈ రెండు సినిమాలూ ఇరవయ్యో శతాబ్దం డబ్బు దశకం మొదట్లో తీశారు. మన హైదరాబాద్ టాకీసుల్ల విడుదల అయ్యి, వంద రోజులు ఆడినయ్! రెండూ తెలంగాణ చరిత్రను ఆధారం చేసుకున్నవే! 1974లో వచ్చింది మొదటి సినిమా. మరుసటి సాలు మరోటి. చరిత్రలో జరిగిన దుర్మార్గపు కాలాల గురించిన కథలు ఎందుకు చెప్పుకోవాలే? మళ్ల అవి పునరావృతం కాకూడదనే కదా! ఆ కాలాన కాలరాయబడ్డ బతుకులు మళ్ల చిగురిస్తే కాపాడాల్సిన ఇంగితం చెబుతయి ఆ కథలు. హైదరాబాద్ చరిత్ర మీద ఇసువంతైన ప్రేమ ఉంటే ఈ సినిమాలు చూడాల్సిందే. తెలుగు సినిమా చరిత్రల నమోదు కాని తెలుగు కథలు ఈ రెండు సినిమాలు (సినిమా గూడంగ ఒక సాహిత్య రచననే అననీకి ఒక రుజువు ఈ సినిమాలు). మొదటి సినిమా పేరు అంకుర్ (1974). ఈ సినిమాల ఆర్టిస్టులంత కొత్తోండ్లే. కథ మాత్రం 1946ది. ఆ దరిదాపులది అనుకుందామ్. ఈ సినిమా తర్వాత ఆయన తీసిన రెండవ సినిమా భూస్వామ్యం మీద తెలంగాణ రైతుల తిరుగుబాటు నేపథ్యం. తెలంగాణల భూస్వామ్యం రాజ్యం ఏలుతున్నది. లక్ష్మి ఓ రైతు భార్య. తక్కువ కులం. అంతే నమోదైన సత్యం. ఆమె మొగుడు కిష్టయ్య మూగ, చెవిటి. లక్ష్మి కోరికల్లా తన కడుపున ఓ కాయ కాయాలనే! ఆ అంగవైల్యం సింబాలిక్ అనిపిస్తది. ఆ మొగుడికి సంపాదన లేదు. తాగుబోతు. (మిగిలినవి అన్నీ ఉన్నయ్!). సూర్య దొర కొడుకు. అప్పుడే హైద్రాబాద్‌ల చదువు పూర్తి చేసుకుని ఊరొచ్చిండు. సూర్యకి సమర్తాదని ఒక భార్య. కాపురానికి ఇప్పుడే అప్పుడే రాదు. వోని భాగం భూమి వాడికుందీ. చేసుకుంటున్నడు. లక్ష్మి, కిష్టయ్య ఆ చిన్న దొర దగ్గర పనిచేస్తున్నరు. వాడు చిన్నాచితకా పని. లక్ష్మి ఇంటి పని. సంసారం నడుస్తుంది. తాటి చెట్టెక్కి కల్లు దొంగిలించినందుకు కిష్టయ్యకి తలొంచుకునే శిక్ష పడింది. గుండు చేసి గాడిద మీద ఊరేగించిన్రు. వాడు ఊరొదిలి పారిపోయాడు. సూర్య.. లక్ష్మిని లోబర్చుకున్నడు. ఆమె అలా జరగనిచ్చింది. లక్ష్మి నెల తప్పింది. సూర్య భార్య కాపురానికి వచ్చింది. లక్ష్మికి నెలలు నిండినయి. కిష్టయ్య తిరిగొచ్చిండు. పట్నం పోయి డబ్బులు సంపాదించి మరీ వచ్చిండు. సూర్య నిజంగ చూస్తే ఓ భూస్వామ్య సమాజానికి ఒక ప్రతీక. వాడి తండ్రి చేసిందే, వాడూ చేశాడు. ఈ సినిమాల దొరతనం ఉన్నది. మామూలు మనిషి అసహాయతా ఉన్నది. భూస్వామ్యంల స్త్రీ, పురుష సంబంధాల మీద స్టడీ ఉంది. (శ్యామ్ బెనగల్ సినిమాల్ల స్త్రీల, పురుష సంబంధం మీద మంచి స్టడీ ఉంటది). భూస్వామ్య అహంకారంతోని సూర్య.. లక్ష్మి, కిష్టయ్య జీవితాలతోని ఆడుకున్నా కానీ వాడు స్వతహాగా భయస్తుడు. సినిమా చివరికి తన మీదికి వచ్చిన కిష్ట య్య ప్రతీకార వాంఛతో వచ్చాడని అనుకున్నాడు. వాడి ని చితక్కొట్టిండు. లక్ష్మి అడ్డుపడకపోతే చంపేసి ఉండు! లక్ష్మికి మొగుడంటే వల్లమాలిన ప్రేమ. భూస్వామ్య సమాజంల బడుగు బతుకేందో తెలిసిన మనిషి. అయినా, సూర్య మీద తిరగబడ్డది. మొగుడిని కాపాడుకున్నది. ఆ తర్వాత ఆ భూస్వామి ఇంటి మీద రాయి విసిరిన పిల్లవాడు ఆ తిరుగుబాటుకు మరో రూపం. నిజంగ చూస్తే ఈ సినిమా ఆ చివరి షాటే! కమర్షియల్ సినిమా మార్కెట్ మధ్య నిలబడ్డ కళాకృతి. ఆ టేకింగ్ అలాంటి కథ భారతీయ సినిమా ఇదివరకు ఎరుగదు. రెండవ సినిమా చాలామంది చూసుంటరు. దీని గూర్చి తప్పకుండా విని అయినా ఉంటరు. ఆంగ్లంల ఈ సినిమా గురించి పుంఖానుపుంఖాల మెటీరియల్ ఉంది. ఇంటర్నెట్ నిండా. ఆ మొన్న మంథన్‌తో పాటు ఈ సినిమానీ రెస్టోర్ చేసింటే బాగుండు. అంకూర్ కంటే నాకు వ్యక్తిగతంగా ఈ సినిమాయే ఇష్టమ్. మళ్లీ అదే సబ్జెక్టు. కానీ యింకా సంక్లిష్టం. అక్కడ ఒక ఆలోచన ఉంటే, ఇక్కడ మొత్తం స్క్రీన్ ప్లే ఉంటది. కాన్వాస్ విస్తరిస్తది. కుడ్య చిత్రం.అంతటి గొప్ప సినిమా. శ్యామ్ బెనగల్ తీసిన తెలంగాణ ట్రిలజీ (ఎవశ్రీఖఅస్త్రుఖఖ్ తీఅశ్రీశీస్త్రఎ )ల రెండో సినిమా. నిషాంత్, ఈ సినిమా పేరు. (1975) విశ్వం ఈ సినిమాల హీరో, ప్రోటోగనిస్టు. మళ్లీ అదే దొర. ఆ దొరకి ముగ్గురు కొడుకులు. ఒకడు విశ్వం. వాడికి పెళ్లైంది. ఇంకో ఇద్దరికి కాలేదు. ఊళ్లో ఏ అమ్మాయి కనిపించినా వదలరు. విశ్వం నిజంగ చూస్తే అన్నల కంటే భయస్తుడు. కొంచం ఆలోచనాపరుడు. గొంగళ్ల తినుకుంట ఎంటికలు ఏరలేము కదా! అంతా ఒకే తాను. వాళ్ల బాబుదే రాజ్యం. జమిందారీ. ఆ సీన్ లోకి ఓ సింగిల్ టీచర్ స్కూలు మాస్టరు. భార్యా పిల్లాడుతో దిగాడు. విశ్వం కన్ను ఆ అమ్మాయి మీద పడింది. ఆమె పేరు సుశీల. తమ్ముడి కోసం ఆ అమ్మాయిని తీసుకొచ్చేశారు అన్నలు. ఆ అమ్మాయికి మరో మార్గం లేదు. లోబడింది. తన తక్దీర్ అనుకున్నది. తన భార్య కోసం ఆ గుమ్మం, ఈ దర్వాజ తిరుగాడు. కానీ వ్యవస్థవి ఇనుపగోడలు! గుడిలో కలిసిన మొగుడిని నిలదీస్తుంది సుశీల. కాల్చేయాల్సింది గడీని! కానీ అట్ల కాజాలదని ఆమెకీ తెలుసు. అంతెందుకూ, ఊళ్లో దేవుని నగలు దొంగిలించారు దొర కొడుకులు. కానీ యా కేసూ లేదు. ఊరంతా తెలుసు. ముసలి గుడి పూజారికి అందరికంటే ముందు తెలుసు. అయితే ఇనపగోడలకి సహితం తుప్పు పడ్తది. సుశీల మొగుడు, గుడి పూజారే మొదట తిరుగుబాటు మంత్రం చదువుతరు. అవి తెలంగాణ రగులుతున్న రోజులు. ఊరూవాడ తిరగబడింది. అంతవరకు అణగారిన ప్రజలు భగ్గుమన్నారు. తిరగబడ్డ జనం ఒక విధంగా గుడ్డిది, చవిటిది. దొర వారి గడి వల్లకాడైంది. దొర ఇంట్ల విశ్వం భార్య అభం శుభం తెలియనిది. ఆహుతి అవుతుంది ఆ అగ్నికి. విశ్వం ఊరు వదిలి పారిపోవాల్సి వచ్చింది. విచిత్రంగా సుశీల విశ్వంతో మిగిలింది. ఆమె విశ్వంను ఇప్పుడు ప్రేమిస్తున్నది. బ్యాక్‌గ్రౌండ్‌లో కులీ కుతుబ్ షా రాసిన ఘజల్. ప్రేమ పాట. ఈ రెండు సినిమాలు దఖ్నీ భాష మాట్లాడుతయి! అదే మనకు తెలిసిన హైదరాబాదీ. ఇంత ఉర్దూ, అంత మరాఠీ, కూసింత కన్నడ, మళ్ల సింటాక్స్ తెలుగే. ద్రవిడమే. ఆరు వందల ఏండ్ల భాష చరిత్ర! మనం అ రెండు, మూడు సంవత్సరాల తెలుగు సినిమా లిస్టుల ఇవి రెండూ ఇమడవి. అంత వేర్పాటు ఈ రెండు సినిమాల ధోరణి. కథలపరంగా, టెక్నిక్‌పరంగా చాలా విభిన్నం. కానీ మనం గర్వంగ ఈరోజు ఆ రెండు సినిమాలు తెలంగాణ సినిమాలని చెప్పుకోవచ్చు. శ్యామ్ బెనగల్ సాబ్‌కి స్త్రీ మానసిక చిత్రం బాగా తెలుసు. అదే ఈ సినిమాల్ల మనకు అగుపించేది. ఈ రెండు సినిమాల తర్వాత ఆయన తీసిన సినిమా భూమిక. అదీ స్త్రీ మనసు కాన్వాస్! ఈ రెండు సినిమాలు లేకపోతే అది ఉండేది కాదేమో! ఈ సినిమాలు రెండు టెక్నిక్‌ల పరాకాష్ట. అయినా ఎక్కడా అర్థం కాని విషయం ఉండదు. మళ్ల లెన్సూ, లైటు లెక్కలు తప్పదు. ఏ కవిత్వానికైనా, కథకైనా భాష ఒకటే, సినిమాల షాట్లూ, సీన్ల మాదిరి! కానీ ఉపయోగించిన విధానం, చెప్పిన కథా పద్ధతి ఓ సినిమా ఏ స్థాయిదో నిర్ధారణ చేయగలం. ఈ సినిమాలు అంత ఉత్కృష్టమైనవి. సినిమాలు ఎంటర్‌టైన్మెంట్ మాధ్యమమే కాదు, చరిత్రకు ప్రతీకలు కూడా! పొరలుపొరలుగా సాగే జీవనయానంల ఏ పొర, లేదా ఆలోచనా స్రవంతి నమోదు కాకుండా ఉండకూడదు అని ఇటువంటి సినిమాలు చెబుతయి. ఆర్ట్ సినిమా థియేటర్ల రిలీజైన మొదటి ఉదాహరణలు ఈ రెండు సినిమాలే. పైనుంచి సూపర్ హిట్లు. చరిత్ర పుటల్ల ఈ సినిమాలు రెండూ ఉంటయి. ఈ రెండు మన తెలంగాణ చరిత్రవి.

# ఓటరు జాబితా సవరణకు ఆటంకం కలిగిస్తే ఊరుకోం: సుప్రీంకోర్టు హెచ్చరిక




ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియకు ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆటంకం కలిగించకూడదని సుప్రీంకోర్టు ఘాటుగా హెచ్చరించింది. పశ్చిమ బెంగాల్‌లో ఈ ప్రక్రియను సవాల్ చేస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా బెంగాల్‌లో గడువును ఫిబ్రవరి 14 నుంచి మరో వారం రోజుల పాటు పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం. పాంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. 'ఎటువంటి ఆదేశాలు లేదా వివరణలు కావాలన్నా మేము ఇస్తాం. కానీ, ప్రక్రియకు మాత్రం ఎలాంటి అడ్డంకులు కలిగించడానికి వీల్లేదు. ఈ విషయాన్ని అన్ని రాష్ట్రాలు గుర్తుంచుకోవాలి' అని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పష్టం చేశారు.

అర్ధరాత్రి యుద్ధం వచ్చినా.. 74-రోజుల భద్రతా వలయం:పెట్రోలియం నిల్వలపై హర్దీప్ సింగ్ పూరి కీలక వ్యాఖ్యలు

### ప్రభుత్వం ఎందుకు జాప్యం చేసింది?

ఎన్నికల సంఘం తీసుకుంటున్న నిర్ణయాలపై మమతా బెనర్జీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ, రాష్ట్రంలో వేల సంఖ్యలో 'మైక్రో అబ్జర్వర్ల'ను నియమించడాన్ని తప్పుబట్టారు. అయితే, ఎన్నికల సంఘం దీనిపై స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం తమకు సరైన సహకారం అందించడం లేదని, పదే పదే లేఖలు రాసినా సిబ్బంది వివరాలు ఇవ్వలేదని కోర్టుకు తెలిపింది. దీనిపై ధర్మాసనం బెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. 'మైక్రో అబ్జర్వర్లకు బదులుగా 8,000 మంది గ్రూప్-బీ అధికారుల పేర్లను పంపడంలో ఎందుకు జాప్యం చేశారు? మేము ఫిబ్రవరి 4నే ఆదేశాలు ఇస్తే, ఫిబ్రవరి 7వ తేదీ అర్ధరాత్రి వేళ మెయిల్ ద్వారా పేర్లు పంపాల్సిన అవసరం ఏమొచ్చింది?' అని ప్రశ్నించింది.

భారత్-గ్రీస్ 'వ్యూహాత్మక' బంధం.. రక్షణ రంగంలో సరికొత్త అధ్యాయం

బెంగాల్ ప్రభుత్వం తరఫున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ వాదిస్తూ.. ఎన్నికల సంఘం ఎప్పుడూ గ్రూప్-బీ అధికారుల కోసం విన్నవించలేదని కోర్టుకు తెలిపారు. మరో న్యాయవాది శ్యామ్ దివాన్ స్పందిస్తూ.. పేర్ల జాబితా సిద్ధంగా ఉందని, ఇప్పటికే వాటిని పంపామని వెల్లడించారు. చివరికి, ఫిబ్రవరి 7న ప్రభుత్వం 8,505 మంది అధికారుల వివరాలను పంపిందని కోర్టు గుర్తించింది. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతను కాపాడాలని సూచిస్తూ, తదుపరి ప్రక్రియ సజావుగా సాగాలని ఆదేశించింది.

# నిమిషాల్లోనే డిజిటల్ సేవింగ్స్ అకౌంట్.. సెకన్లలోనే డెబిట్ కార్డ్.. దరఖాస్తు చేసుకోవడం ఎలా అంటే..?











డిజిటల్ సేవింగ్స్ అకౌంట్లు నేవి ఇటీవల పాపులర్ అవుతున్నాయి. ఫిన్‌టెక్ సంస్థలే కాకుండా బ్యాంకులు కూడా ఇటీవల ఈ అకౌంట్లను తెరిచే అవకాశం కల్పిస్తున్నాయి. ఈ అకౌంట్ల వల్ల కలిగే లాభాలేంటి.. ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి అనే వివరాలు ఒకసారి చూద్దాం.

యూపీఐ రాకతో దేశంలో బ్యాంకింగ్ రంగం ముఖచిత్రమే పూర్తిగా మారిపోయింది. ప్రతీ చిన్న పనికి బ్యాంక్‌కు వెళ్లి గంటలపాటు క్యూలైన్లలో వెయిట్ చేయాల్సిన పని తప్పింది. కేవలం ఫోన్‌లోనే ఏ బ్యాంక్ పనైనా చేసుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. యూపీఐ యాప్‌ల రాకతో డిజిటల్ సేవింగ్స్ అకౌంట్లు అనే కొత్త ఖాతాలు వచ్చేశాయి. వీటిని డిజిటల్‌గా వినియోగించుకోవచ్చు.

**1 / 5**

ఈ డిజిటల్ అకౌంట్లను ఓపెన్ చేయడానికి ఏ బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఆధార్, వీడియో కేవైసీ ద్వారా ఆన్‌లైన్‌లో కొన్ని నిమిషాల్లోనే ఓపెన్ చేయవచ్చు. ఓపెన్ చేశాక వెంటనే లావాదేవీలు చేసుకోవచ్చు. ఎన్ఎఫ్‌బీసీ సంస్థలే కాకుండా బ్యాంకులు కూడా ఈ డిజిటల్ సేవింగ్స్ అకౌంట్లను అందిస్తున్నాయి. దీంతో ఇవి సురక్షితమైనవిగా చెప్పవచ్చు.

**2 / 5**

ఈ డిజిటల్ సేవింగ్స్ అకౌంట్లు ఆర్‌బీఐ ఆధ్వర్యంలోనే నడుస్తాయి. దీంతో డబ్బులను పూర్తి రక్షణ ఉంటుంది. పొదుపు ఖాతాలకు ఆర్బీఐ నిబంధనల ప్రకారం రూ.5 లక్షల బీమా ఉంటుంది. మీరు వీడియో కేవైసీ పూర్తి చేయగానే వెంటనే ఈమెయిల్ లేదా ఫోన్‌కు ఖాతా వివరాలు వచ్చేస్తాయి. ఇక మీకు వెంటనే డిజిటల్ వర్చువల్ డెబిట్ కార్డు అందుబాటులోకి వస్తుంది.

**3 / 5**

ఇక ఫిజికల్ డెబిట్ కార్డు కావాలంటే అప్లై చేసుకోవచ్చు.



దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లో మీ ఇంటికి డెబిట్ కార్డు వస్తుంది. ఈ డిజిటల్ ఖాతాలను జీరో బ్యాలెన్స్‌తో ఓపెన్ చేయవచ్చు.

**4 / 5**

ఇక కొన్ని డిజిటల్ ఖాతాలకు సంబంధించి డెబిట్ కార్డులు, ఇతర ఛార్జీలు ఎలాంటివి ఉండవ్. ఇక పూర్తి కేవైసీ పూర్తి చేసేవరకు కొన్ని పరిమితులు ఉంటాయి. దీంతో పూర్తి వీడియో కేవైసీ పూర్తి చేస్తే మీరు అన్ని సౌకర్యాలు పొందే అవకాశముంటుంది.

# సెకండ్ హ్యాండ్ కారుకు ఇన్సూరెన్స్ చేస్తున్నారా? ఈ విషయాలు తెలుసుకోండి!

సమగ్ర కారు బీమా అనేది పూర్తి రక్షణను అందించే పాలసీ. ఇందులో థర్డ్ పార్టీ కవర్, ప్రమాదాల కారణంగా మీ కారుకు నష్టం, దొంగతనం, అగ్నిప్రమాదం, వరద లేదా విధ్వంసం వంటివి ఉంటాయి. ఈ బీమా మంచి స్థితిలో ఉన్న.. మీరు కారు కొంటున్నారా? కారు కొనడంతో పాటు సరైన కారు బీమాను పొందడం కూడా అంతే ముఖ్యం. సరైన బీమా మీకు ప్రమాదం లేదా నష్టం జరిగినప్పుడు చట్టపరమైన రక్షణతో పాటు ఆర్థిక ఉపశమనాన్ని కూడా అందిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు సెకండ్ హ్యాండ్ కారును కూడా కొనుగోలు చేసి మీ కారుకు బీమా చేయించుకోవాలని ఆలోచిస్తుంటే మీరు ముందుగా కొన్ని ముఖ్యమైన విషయాల గురించి తెలుసుకోవాలి. ఉపయోగించిన కారు కొనాలని నిర్ణయించుకునే వారు చాలా మంది ఉన్నారు. ఈ నిర్ణయం తెలివైనది కావచ్చు. ఎందుకంటే ఇది కొత్త కారు కంటే తక్కువ ధరకు కారు ప్రయోజనాన్ని ఇస్తుంది. అయితే, కారు కొనడంతో పాటు, సరైన కారు బీమాను పొందడం కూడా అంతే ముఖ్యం. సరైన బీమా మీకు చట్టపరమైన రక్షణను అందిస్తుంది. ప్రమాదం లేదా నష్టం జరిగినప్పుడు ఆర్థిక ఉపశమనం కూడా అందిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు సెకండ్ హ్యాండ్ కారును కూడా కొనుగోలు చేసి మీ కారుకు బీమా పొందాలని ఆలోచిస్తుంటే మీరు ముందుగా కొన్ని ముఖ్యమైన విషయాల గురించి తెలుసుకోవాలి.




**సెకండ్ హ్యాండ్ కార్ ఇన్సూరెన్స్**

సెకండ్ హ్యాండ్ కార్ ఇన్సూరెన్స్‌లో అనేక రకాలు ఉన్నాయి. మొదటి రకం బీమా థర్డ్ పార్టీ కార్ ఇన్సూరెన్స్. ఇది అత్యంత ప్రాథమిక, ముఖ్యమైన బీమా. ఇది థర్డ్ పార్టీ పక్షానికి గాయం లేదా నష్టం, వేరొకరి వాహనం లేదా ఆస్తికి నష్టం కవర్ చేస్తుంది. ఇది మీ స్వంత కారుకు జరిగే నష్టాన్ని కవర్ చేయదు. మీ కారు చాలా పాతది. మరమ్మతు చేయడానికి ఎక్కువ ఖర్చు కాకపోతే ఈ బీమా మీకు ఉత్తమమైనది. సమగ్ర కారు బీమా అనేది పూర్తి రక్షణను అందించే పాలసీ. ఇందులో థర్డ్ పార్టీ కవర్, ప్రమాదాల కారణంగా మీ కారుకు నష్టం, దొంగతనం, అగ్నిప్రమాదం, వరద లేదా విధ్వంసం వంటివి ఉంటాయి. ఈ బీమా మంచి స్థితిలో ఉన్న ఉపయోగించిన కార్లకు లేదా ప్రతిరోజూ ఉపయోగించే వాటికి ఉత్తమమైనది. యాక్సిడెంటల్ డ్యామేజ్ (ాణ) బీమా కూడా ఉంది. ఇది మీ కారుకు కలిగే నష్టాన్ని మాత్రమే కవర్ చేస్తుంది మరియు థర్డ్-పార్టీ పాలసీతో పాటు ఇది అవసరం. ఇప్పటికే థర్డ్-పార్టీ బీమా కలిగి ఉండి అదనపు రక్షణ కోరుకునే వారికి ఈ బీమా ఉత్తమమైనది. సెకండ్ హ్యాండ్ కారు బీమాను కొనుగోలు చేయడానికి మీ వద్ద అన్ని పత్రాలు ఉంచండి. దీని కోసం ఆర్‌సీ, సర్వీస్ రికార్డులు, సవరణ వివరాలు అవసరం. కారు వయస్సు, వినియోగానికి అనుగుణంగా సరైన కవర్‌ను ఎంచుకోండి. వివిధ కంపెనీల పాలసీలను ఆన్‌లైన్‌లో పోల్చండి. కారు బీమా ప్రీమియం కాలిక్యులేటర్‌తో ఖర్చు అంచనాను పొందండి. పూర్తి వివరాలను తనిఖీ చేసి పాలసీని కొనుగోలు చేయండి.

## క్రిప్టో బర్నింగ్ అంటే ఏంటి? అలా చేస్తే ధర పెరుగుతుందా

# కొత్త క్రిప్టో ఇన్వెస్టర్లు తప్పక తెలుసుకోవాల్సిన టాపిక్!



క్రిప్టో బర్నింగ్ అంటే డిజిటల్ టోకెన్లను చెలామణి నుండి శాశ్వతంగా తొలగించడం. సరఫరా తగ్గించడం ద్వారా కొరత పెరిగి, టోకెన్ విలువ పెంచడం దీని లక్ష్యం. షిబా ఇను వంటి కాయిన్‌లకు ఇది కీలకం. అయితే, డిమాండ్, ప్రాజెక్ట్ ఫండమెంటల్స్ బలంగా ఉంటేనే ధర పెరుగుతుంది. క్రిప్టోకరెన్సీ మార్కెట్లో అస్థిరత సర్వసాధారణం, కానీ స్పష్టమైన కారణం లేకుండా కాయిన్ ధర తగ్గడం ప్రారంభించినప్పుడు, పెట్టుబడిదారులు ఆందోళన చెందుతారు. ఇటీవల షిబా ఇను విషయంలో కూడా ఇలాంటి పరిస్థితి కనిపించింది. ఒక వారంలోనే ఈ డిజిటల్ కరెన్సీ బర్నింగ్ కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయాయి, దీని ధరపై ప్రత్యక్ష ప్రభావం పడింది, ఇది 5 శాతానికి పైగా పడిపోయింది. దీని తరువాత మార్కెట్లో 'క్రిప్టో బర్నింగ్' గురించి చర్చలు మొదలైంది. అసలు క్రిప్టో బర్నింగ్ అంటే ఏంటి? టోకెన్ ధరను నిర్ణయించడంలో ఇది ఎందుకు అంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది? అనే విషయాలు వివరంగా తెలుసుకుందాం..

**క్రిప్టో బర్నింగ్**

బ్యాంకింగ్ వ్యవస్థలో నోట్లను తగలబెట్టడం నేరంగా పరిగణించబడవచ్చు, కానీ క్రిప్టో ప్రపంచంలో ఇది అవసరమైన ప్రక్రియ. సింపుల్‌గా చెప్పాలంటే 'క్రిప్టో బర్నింగ్' అంటే డిజిటల్ టోకెన్ లేదా నాణేన్ని చెలామణి నుండి శాశ్వతంగా తొలగించడం. క్రిప్టోను కాల్చివేసినప్పుడు అది డెడ్ వాలెట్ అని పిలువబడే ప్రత్యేక వాలెట్ చిరునామాకు పంపబడుతుంది. ఈ వాలెట్ ప్రైవేట్ కీకి ఎవరికీ ప్రాప్యత లేదు. దీని అర్థం ఈ వాలెట్‌లో ఒకసారి నాణెం జమ చేయబడితే, దానిని ఎప్పటికీ ఉపసంహరించుకోలేరు లేదా మళ్ళీ ఉపయోగించలేరు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉంటుంది. ఏ సమయంలోనైనా ఎన్ని టోకెన్లు నాశనం చేయబడ్డాయో వెల్లడిస్తుంది ఒక ప్రాజెక్ట్ దాని స్వంత నాణేన్ని ఎందుకు నాశనం చేస్తుందంటే.. ఆర్థిక శాస్త్రంలోని పురాతన చట్టంలో ఉంది. డిమాండ్, సప్లయ్. పెద్ద సరఫరా ఉన్న క్రిప్టోకరెన్సీలు తరచుగా తక్కువ విలువను కలిగి ఉంటాయి. అటువంటి సందర్భాలలో డెవలపర్లు ఉద్దేశపూర్వకంగా సరఫరాను తగ్గిస్తారు. మార్కెట్లో టోకెన్ల సంఖ్య తగ్గినప్పుడు, వాటి కొరత పెరుగుతుంది. ఇంకా టోకెన్లను కాల్చడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలపరుస్తుంది. ప్రాజెక్ట్ డెవలపర్లు కొత్త నాణేలను ముద్రించడం ద్వారా లాభాలు ఆర్జించడంలో మాత్రమే ఆసక్తి చూపడం లేదని, నాణెం దీర్ఘకాలిక విలువను పెంచడం, స్థిరీకరించడంలో ఆసక్తి చూపుతున్నారని కూడా ఇది సూచిస్తుంది. చాలా మంది పెట్టుబడిదారులు నాణేలను బర్న్ చేసిన తర్వాత ధర తప్పకుండా పెరుగుతుందని భావిస్తారు. అయితే వాస్తవం భిన్నంగా ఉంటుంది. తగలబెట్టే రేటు ధరను ప్రభావితం చేస్తుంది, కానీ అది మంత్రదండం కాదు. సరఫరా తగ్గినప్పుడు టోకెన్ డిమాండ్ అలాగే ఉన్నప్పుడు లేదా పెరిగినప్పుడు మాత్రమే ధర పెరుగుతుంది. అందుకే బర్నింగ్ సంఘటనలు జరిగినప్పుడు మార్కెట్ సెంటిమెంట్ సానుకూలంగా మారుతుంది. అయితే ఒక ప్రాజెక్ట్ బలహీనమైన ఫండమెంటల్స్ కలిగి ఉంటే లేదా ఘన వినియోగ కేసు లేకపోతే, మీరు ఎన్ని టోకెన్లను బర్న్ చేసినా, దాని ధర దీర్ఘకాలికంగా పెరగదు. షిబా ఇను విషయంలో, బర్నింగ్ ఆగిపోవడం ఆందోళనకరంగా పరిగణించబడింది. ఎందుకంటే ఇది సరఫరా నియంత్రణ వ్యవస్థలో మందగమనాన్ని నేరుగా సూచిస్తుంది.

## పడిపోయిన చికెన్ ధరలు.. కోడిగుడ్ల ధరలు కూడా ధమాల్.. ఒకేసారి ఎంత తగ్గాయంటే..?



నాన్‌వెజ్ ప్రియులకు ఉపశమనం కలిగింది. తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు భారీగా తగ్గాయి. రూ.100 మేర పడిపోయాయి. గత నెలలో ఏకంగా రూ.350 వరకు కిలో చికెన్ పలికింది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో చికెన్, మటన్ ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. మొన్నటివరకు పండుగల సీజన్, మేడారం జాతర ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు కొండెక్కగా.. ఇప్పుడు పండుగ సీజన్ ముగియడంతో ధరలు ఇప్పుడిప్పుడే దిగొస్తున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో క్రిస్మస్ ఉండటం, ఆ తర్వాత కొత్త ఏడాది జనవరిలో సంక్రాంతి పండుగ రావడం, మేడారం జాతర జరగడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. కేజీ చికెన్ రూ.350 వరకు తెలుగు రాష్ట్రాల్లో చేరుకుంది. కానీ ఇప్పుడు మెల్లమెల్లగా ధరలు తగ్గుతుండటంతో నాన్ వెజ్ ప్రియులు ఉపశమనం పొందుతున్నారు. జనవరి 8న సండే కావడంతో చికెన్‌కు డిమాండ్ ఉంటుంది. సెలవు కాకడంతో చికెన్ తినేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తారు. ధరలు తగ్గడం వీరికి కాస్త రిలీఫ్ ఇచ్చింది.

**ప్రస్తుతం కేజీ ఎంతంటే..?**

ప్రస్తుతం కేజీ స్కిన్‌లెస్ చికెన్ ధర రూ. 240 నుంచి రూ.250 వరకు పలుకుతోంది. ఇక డ్రెస్డ్ చికెన్ కిలో రూ.220 నుంచి రూ.230 వరకు ఉండగా.. లైవ్ చికెన్ రూ.118 నుంచి రూ.120కే లభిస్తుంది. మేడారం జాతర సమయంలో డిమాండ్ కారణంగా స్కిన్‌లెస్ చికెన్ రూ.350నుంచి రూ.380 వరకు కూడా వ్యాపారులు విక్రయించారు. ఇక డ్రెస్డ్ చికెన్‌ను రూ.350కు, లైవ్ కోడిని రూ.200 వరకు విక్రయించారు. జాతర ముగిసిన తర్వాత చికెన్ ధరలు ధమాల్ అంటూ పడిపోయాయి. వారం రోజుల వ్యవధిలోనే రూ.100 తగ్గడంతో నాన్‌వెజ్ ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ధరలు తగ్గడానికి ఇదే కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

## భారత్ కంటే ఈ 5 దేశాలలో అతి తక్కువ ధరకే బంగారం.. ఆ దేశాలు ఏంటో తెలుసా?



బంగారం, వెండి ధరలు.. ప్రస్తుతం ఎక్కడ చూసినా వీటి గురించే చర్చిస్తున్నారు. ఎన్నడు లేనంతగా బంగారం, వెండి ధరలు దూసుకుపోతున్నాయి. అయితే ప్రస్తుతం కాస్త దిగి వచ్చినప్పటికీ మళ్లీ ఎప్పుడు ఎంత పెరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. అయితే మన దేశంలో కంటే ఈ ఐదు దేశాలలో అతి తక్కువ ధరకే బంగారం కొనుగోలు చేయవచ్చు. ఆ దేశాలు ఏంటో తెలుసుకుందాం.. ప్రస్తుతానికి ప్రపంచవ్యాప్తంగా బంగారం ఒక క్లిష్టమైన దశలో ఉంది. మరింత ప్రత్యేకంగా చెప్పాలంటే బంగారం సామాన్యుల భారంగానే మారింది. ప్రస్తుతం ధరలు తగ్గుముఖం పడుతున్నప్పటికీ సామాన్యుడు గ్రాము బంగారం కొనాలంటేనే భయపడి రోజులు వచ్చాయి. అదే విధంగా వెండి మాత్రం సునామీలా దూసుకుపోతోంది. ఈ పరిస్థితిలో భారతదేశంతో పోలిస్తే ప్రపంచంలోని కొన్ని దేశాలలో మీరు తక్కువ ధరకు బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. ఆ దేశాలు ఏంటో తెలుసుకుందాం.. దుబాయ్‌లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు 2,200 ాజుణకి అమ్ముతారు. అంటే భారత కరెన్సీలో రూ. 1,17,531. భారతదేశంలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 1,44,200కి అమ్ముతారు. ఈ సందర్భంలో మీరు దుబాయ్‌లో బంగారం కొనడం ద్వారా రూ. 22,669 ఆదా చేసుకోవచ్చు. హాంకాంగ్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 7,750 హాంకాంగ్ డాలర్‌లకు అమ్ముతారు. అంటే భారత కరెన్సీలో రూ. 1,01,500. భారతదేశంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ. 1,44,200 ఉంది. ఈ సందర్భంలో మీరు హాంకాంగ్‌లో బంగారం కొనడం ద్వారా రూ. 42,700 ఆదా చేసుకోవచ్చు. స్విట్జర్లాండ్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 80 జనఖీ ఉంది. అంటే భారత కరెన్సీలో రూ. 80,630. మీరు భారత్‌లో ఉన్న ధరతో పోల్చుకుంటే మీరు స్విట్జర్లాండ్‌లో బంగారం కొనుగోలు చేయడం ద్వారా రూ. 63,570 ఆదా చేసుకోవచ్చు. సింగపూర్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 145 సింగపూర్ డాలర్లు. అంటే భారత కరెన్సీలో రూ. 98,300. మీరు ఇక్కడి ధరతో పోల్చుకుంటే మీరు సింగపూర్‌లో బంగారం కొనడం ద్వారా రూ. 45,900 ఆదా చేసుకోవచ్చు. టర్కీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 4,050 ్‌లకు కొనుగోలు చేయవచ్చు. అంటే భారత కరెన్సీలో రూ. 1,00,600. భారతదేశంలో ఉన్న ధరతో పోలిస్తే టర్కీలో బంగారం కొనడం ద్వారా రూ. 43,600 ఆదా చేసుకోవచ్చు.

## గ్రాండ్ ఎంపరర్ హోటల్‌లో తవ్విన బంగారు ఇటుకల అమ్మకం.. ధర వింటే నోరెళ్లబెట్టాల్సిందే!




బంగారం ధర భగ్గుమంటోంది. ఈ క్రమంలోనే అనుకోకుండా ఒక కేజీ లేదా అంతకంటే ఎక్కువ బంగారం దొరికితే, మన ఆనందానికి అవధులు ఉండవు.. అలాంటి ఒక అద్భుతమైన, సంతోషంతో ఉక్కిరిబిక్కిరయ్యే సంఘటన ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. అంతేకాదు..ప్రపంచవ్యాప్తంగా ఈ ఘటన వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా, పసుపు లోహం ధర ఆకాశాన్నంటుతున్న సమయంలో ఈ వార్త అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళితే... చైనాలోని మకావులో ఉన్న ప్రసిద్ధ గ్రాండ్ ఎంపరర్ హోటల్ అత్యంత ఖరీదైన,విలాసవంతమైనది. గతంలో దాని లగ్జరీ లాబీ గ్రౌండ్‌ఫ్లోర్ కింద కిలోల బరువైన బంగారు ఇటుకలతో నిర్మించి బడి ఉంది. కానీ, ఇప్పుడు, హోటల్ దాదాపు ఆ బంగారు ఇటుకలన్నింటినీ వెలికితీసి విక్రయించింది. మకావు చైనా గేమింగ్ రాజధానిగా పిలువబడుతుంది. క్యాసినోలు చట్టబద్ధంగా ఉన్న ఏకైక ప్రదేశం ఇదే. కానీ, బీజింగ్ ప్రభుత్వం ఇటీవల ఆర్థిక వైవిధ్యీకరణ కోసం ఒత్తిడి చేస్తోంది. స్థానిక నిబంధనలు కఠినతరం కావడంతో అనేక క్యాసినోలు మూసివేయబడుతున్నాయి. కాబట్టి, గ్రాండ్ ఎంపరర్ హోటల్ కూడా గత అక్టోబర్‌లో దాని క్యాసినో కార్యకలాపాలను నిలిపివేసింది. ఇప్పుడు ఇతర రకాల వినోదాలపై దృష్టి సారించింది. 2006లో ప్రారంభమైన గ్రాండ్ ఎంపరర్ హోటల్, దాని ప్రవేశద్వారం వద్ద గాజు కింద అమర్చబడిన అనేక నాణ్యమైన బంగారు ఇటుకలతో పర్యాటకులను ఆకర్షించేది. కానీ, ఇటీవలి మార్కెట్ పరిస్థితి బంగారాన్ని అమ్మడానికి గొప్ప అవకాశమని హోటల్ యాజమాన్యం విశ్వసిస్తోంది. హోటల్ ప్రవేశ ద్వారం వద్ద గాజు కింద ఏర్పాటు చేసిన ఇటుకలు మొత్తం 79 కిలోల బరువు కలిగి ఉన్నాయి. వాటిని హాంకాంగ్ రిఫైనర్‌కు విక్రయించారు. ఈ లావాదేవీ కంపెనీ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుందని, భవిష్యత్ పెట్టుబడులకు సహాయపడుతుందని కంపెనీ తెలిపింది. ఈ ఇటుకలను అమ్మడం ద్వారా హోటల్ యాజమాన్యం దాదాపు ఏ13 మిలియన్లు (సుమారు రూ.117 కోట్లు) సంపాదించినట్టుగా సమాచారం. బంగారం అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును హోటల్ కొత్త సౌకర్యాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అప్‌గ్రేడ్ చేయడానికి ఉపయోగించనున్నట్లు సమాచారం. ఆధునిక డిజైన్, డిజిటల్ వినోదం, సాంస్కృతిక కార్యక్రమాలు, షాపింగ్ అనుభవాలను మరింత మెరుగుపరచడానికి ప్రణాళికలు చేస్తున్నారు. విలాసానికి చిహ్నంగా ఉన్న గోల్డెన్ పాత్ ఇప్పుడు లేనప్పటికీ, హోటల్ మరోసారి కొత్త థీమ్ ద్వారా పర్యాటకులను ఆకర్షిస్తుందని నిర్వహణ బోర్డు నమ్మకంగా ఉంది.

## గుడ్‌న్యూస్.. మళ్లీ రోడ్లపైకి డబుల్ డెక్కర్ బస్సులు.. ఛార్జీల వివరాలు ఇవే..!



ఒకప్పుడు రోడ్లపై డబుల్ డెక్కర్ బస్సులు దర్శనమిచ్చేవి. రానురాను ఈ బస్సులు కనుమరుగయ్యాయి. కానీ మళ్లీ ఇప్పుడు రోడ్లెక్కనున్నాయి. ప్రయాణికులకు మెరుగైన సేవలు, మంచి అనుభూతిని కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీంతో ఈ నెల నుంచి డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి.. రాజధాని వీధుల్లో డబుల్ డెక్కర్ బస్సులు తిరగబోతున్నాయి. దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఢిల్లీలో డబుల్ డెక్కర్ బస్సులు మరోసారి వేగం పుంజుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. 1989 తర్వాత కనుమరుగైన ఈ బస్సులు ఇప్పుడు పూర్తిగా కొత్త రూపంతో, ఆధునిక సౌకర్యాలతో తిరిగి వస్తున్నాయి. పర్యాటకాన్ని పెంచడానికి ఢిల్లీ ప్రభుత్వం ఈ ఐకానిక్ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించింది.

**పాత జ్ఞాపకాలతో 37 సంవత్సరాల తర్వాత కొత్త ప్రారంభం:**

ఢిల్లీ రవాణా చరిత్రలో డబుల్ డెక్కర్ బస్సులకు స్వర్ణయుగం ఉంది. 1989 కి ముందు ఈ బస్సులు ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఖజ) సముదాయంలో కీలకమైన భాగంగా ఉండేవి. కానీ సాంకేతిక సమస్యలు, వృద్ధాప్య సముదాయం కారణంగా నిలిపివేశారు. ఇప్పుడు దాదాపు 37 సంవత్సరాల తరువాత ఈ ఐకానిక్ బస్సులు మరోసారి ఢిల్లీకి తిరిగి వస్తున్నాయి. ఈ కొత్త ప్రారంభం పాత జ్ఞాపకాలను పునరుద్ధరించడమే కాకుండా ఢిల్లీని అన్వేషించే అనుభవాన్ని మరింత ఉత్తేజపరుస్తుంది. పర్యాటకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ బస్సు సర్వీస్ ఫిబ్రవరి మూడవ వారంలో అంటే ఫిబ్రవరి 20వ తేదీ నాటికి రోడ్లపైకి రానున్నాయి. ఈ బస్సు సర్వీస్ పాత చారిత్రక కట్టడాలను కవర్ చేయడమే కాకుండా, భారత్ మండపం, జాతీయ యుద్ధ స్మారక చిహ్నం, ప్రధాన మంత్రి మ్యూజియం వంటి కొత్త పర్యాటక ప్రదేశాలను కూడా కలుపుతుంది. ఇంకా పగటిపూట రద్దీని నివారించాలనుకునే వారి కోసం సాయంత్రం వేళల్లో ఢిల్లీ అందాలను ఆస్వాదించడానికి ప్రత్యేక సాయంత్రం పర్యటనలను కూడా ప్లాన్ చేస్తారు.

**భారీ పతనం.. వెండి ధర 75 శాతం తగ్గుతుందా? నిపుణుల సంచలన నివేదిక!**

ఈ బస్సుల అత్యంత ముఖ్యమైన లక్షణం ఏమిటంటే అవి పూర్తిగా విద్యుత్తుతో నడుస్తాయి. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా ప్రయాణికులకు సౌకర్యవంతమైన, శబ్ద రహిత ప్రయాణాన్ని అందిస్తుంది. అంతేకాకుండా ఎర్రకోట, కుతుబ్ మినార్, జామా మసీదు వంటి ప్రదేశాల సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత గురించి ప్రయాణికులకు తెలియజేయడానికి బస్సు లోపల ఒక గైడ్ ఉంటారు. ఈ బస్సులో ఒకేసారి 63 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు.

**పిల్లలకు ఛార్జీలపై ప్రత్యేక తగ్గింపు**

ఈ రాయల్ రైడ్‌ను అందరూ ఆస్వాదించగలిగేలా ఛార్జీలు చాలా సహేతుకంగా ఉంచారు. పెద్దల టిక్కెట్ల ధర రూ.500, 6 నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు రూ.300 వసూలు చేస్తారు.

## "జ్ఞానదంతం" తొలగిస్తే కంటిపై ప్రభావం

# నిపుణులు ఏమంటున్నారో తెలుసా

జ్ఞాన దంతాల నొప్పికి కారణమేంటి - వాటిని తొలగించుకోవడం మంచిదేనా



సాధారణంగా మనిషికి 32 పళ్లు ఉంటాయి. కానీ, యుక్త వయసు వరకు 28 దంతాలే ఉంటాయి. 20 ఏళ్లు దాటిన తర్వాత ఎగువ, దిగువ దవడలలో రెండు కొత్త దంతాలు వస్తూ ఉంటాయి. వీటినే జ్ఞాన దంతాలని పిలుస్తారు. ఇక జ్ఞానదంతాలు వచ్చేప్పుడు విపరీతమైన నొప్పి ఉంటుంది. దీంతో కొంతమంది వైద్యుల సలహా మేరకు తీయించుకుంటారు. ఇలా జ్ఞానదంతాలను తొలగించడం వల్ల కళ్లకు హాని కలుగుతుందేమో అనే భయం చాలామందిలో ఉంటుంది. ఈ క్రమంలో జ్ఞానదంతాలు వచ్చేప్పుడు నొప్పి ఎందుకు వస్తుంది? వీటిని తీసేస్తే నిజంగానే కళ్లు దెబ్బతింటాయా? నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం!

నొప్పి ఎందుకు వస్తుంది :

జ్ఞానదంతాల్లో నొప్పి రావడానికి మన శరీర ఎదుగుదల ఓ కారణం. ఎలాగంటే, చిన్నప్పుడు దవడలో జ్ఞానదంతం మొలవటానికి అవసరమైనంత చోటుండదు. అందుకే, వయసుతో పాటు దవడ సైజూ పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో దవడ తగినంత సైజు పెరిగాక జ్ఞానదంతం రావడం స్టార్ట్ అవుతుంది. అయితే, కొంత మందిలో ఈ దవడ సైజు అవసరమైనంత పొడవుగా పెరగదట. అలాంటి వారికి నొప్పి వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

చూపు తగ్గిపోతుందా :

చాలామందికి పళ్లు తొలగిస్తే కళ్లు దెబ్బతింటాయనీ, చూపూ తగ్గుతుందనీ నమ్ముతుంటారు. అంతేకాకుండా, నాడులకు, మెదడుకు నష్టం కలుగుతుందని భావిస్తుంటారు. అలాగే, జ్ఞానదంతం కూడా తొలగిస్తే చూపు తగ్గుతుందని అనుకుంటారు. కానీ, ఇది నిజం కాదంటున్నారు నిపుణులు. జ్ఞానదంతాలు అనేవి నోట్లో అన్నింటికన్నా వెనకాల ఉంటాయి. ఇవి దవడ ఎముకలు లేదా చిగుళ్లలో కూరుకుపోయి ఉంటాయి. సాధారణంగా 17 - 25 ఏళ్ల వయసులో పైకి ఉబికి వస్తుంటాయి. శాస్త్రవేత్తలు, వైద్యులు వీటిని అనవసర అవయవాలుగా పరిగణిస్తారు. ఈ క్రమంలో మన పూర్వీకులు జ్ఞానదంతాలతో పచ్చి ఆకులు, గింజ పప్పులు, దుంపలు, మాంసం వంటివి నమిలేవారట. కానీ, ఇప్పుడు వండిన ఆహారమే ఎక్కువగా తింటున్నాం. పండ్లు, కూరగాయలను చిన్న ముక్కలుగా కోసి తింటున్నాం. దీంతో మనకు జ్ఞానదంతాల అవసరమే లేకుండా పోయిందంటున్నారు నిపుణులు. ఇవి చిగుళ్లలోంచి పైకి ఉబికి వచ్చేటప్పుడు తీవ్రమైన నొప్పి కలగడంతో పాటు తినటమే కష్టమవుతుందట. దంతాలు, కళ్లు, ముఖంలోని నాడులు అన్నీ దగ్గర దగ్గరగా ఉండటం వల్ల పన్ను తీసేస్తే చూపు దెబ్బతింటుందనేది అపోహ మాత్రమే. నిజానికి చూపును నియంత్రించే దృశ్యనాడులు దంతాలకు, దవడలకు చాలా దూరంలో ఉంటాయి. ఈ నాడులు అనేవి పరస్పరం సమాచారమేమీ ఇచ్చిపుచ్చుకోవు. దంతాలను తొలగించినా వీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదు - డా. వికాస్ గౌడ్, డెంటల్ సర్జన్ కొన్నిసార్లు జ్ఞానదంతాలు పక్క వైపుల నుంచి పొడుచుకురావొచ్చు. తినే ఆహార పదార్థాల ముక్కలు అక్కడ చిక్కుకుపోవచ్చు. కొద్దిగా మొలిచిన జ్ఞానదంతాలు కొందరిలో పుచ్చిపోవచ్చు. మరికొందరికి వీటి పక్కల నీటి తిత్తులూ ఏర్పడొచ్చు. అంతేకాదు, చుట్టుపక్కల దంతాలూ దెబ్బతినొచ్చు. ఇలాంటి ఇబ్బందులు తలెత్తినప్పుడు డాక్టర్లు శస్త్రచికిత్సతో జ్ఞానదంతాన్ని తొలగిస్తుంటారని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తీసే క్రమంలో దంతాన్ని, నోట్లో దాని చుట్టుపక్కల భాగాలను మాత్రమే తొలగిస్తారని అంటున్నారు. కళ్లు, మెదడు ఇతర వ్యవస్థలకు వచ్చిన ప్రమాదమేమీ లేదట. జ్ఞానదంతాల అమరికను పరిశీలించినా ఇవి కళ్లకు, కంటి నాడులకు చాలా దూరంలో ఉంటాయి. కాబట్టి, వీటికి తీసివేసే ఎలాంటి చికిత్సలైనా చూపును దెబ్బతీసేవి కావు. వీటిని తొలగించటం పూర్తిగా సురక్షితమని నిపుణులు చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## కొత్త రూల్ తీసుకొచ్చిన ఇలా

# ఈజీగా "స్కామ్ కాల్స్" గుర్తించండి!

సైబర్ నేరాలను తగ్గించడానికి కీలక నిర్ణయం - ఈ నంబర్ గుర్తుంటే స్కామ్ కాల్స్ సింపుల్‌గా కనిపెట్టెయొచ్చు!




నేటి డిజిటల్ యుగంలో ప్రజలను సైబర్ నేరాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఎప్పటికప్పుడు కొత్త పంథాను ఎంచుకుంటున్న సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం బ్యాంకింగ్ సేవలను ఆసరాగా తీసుకుని భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మనందరికీ బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నాం లోన్ కావాలా, క్రెడిట్ కార్డ్ ఇస్తామంటూ కాల్స్ వస్తుంటాయి. అంతేకాదు, మీకు లక్కీ డిప్‌లో భారీ మొత్తంలో బోనస్ అలాట్ అయ్యిందని, కేవైసీ అప్డేట్ చేయాలని చెబుతుంటారు. అలాగే, కేవైసీ అప్డేట్ కోసం మీరు బ్యాంక్‌కు కూడా రావాల్సిన పని లేదు. జస్ట్ మీ ఫోన్‌కు వచ్చే చిన్న ఓటీపీ చెప్తే చాలు అని నమ్మబలుకుతుంటారు. ఈ క్రమంలోనే చాలా మంది నిజంగా బ్యాంకు వాళ్లే చేశారేమోనని నమ్మి ఓటీపీ చెప్పేస్తుంటారు. తర్వాత కాసేపటికే అకౌంట్ నుంచి మనీ కట్ అయినట్లు ఫోన్ కు మెస్సేజ్ వస్తుంది. దాంతో మోసపోయామని లబోదిబోమంటూ ఏడ్చేస్తుంటారు. అయితే, ఇకపై ఇలాంటి మోసాలు, ఫేక్ కాల్స్‌కి చెక్ పెట్టేందుకు టెలికాం రెగ్యులేటరీ సంస్థ "ట్రాయ్" ఒక కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా తీసుకొచ్చిన ఈ రూల్స్ గురించి తెలిసి ఉంటే చాలు. సింపుల్ గా స్కామ్ కాల్స్ ను గుర్తించి సైబర్ నేరాల నుంచి తప్పించుకోవచ్చంటున్నారు నిపుణులు. మరి, ఆ రూల్స్ ఏంటి? స్కామ్ కాల్స్ ను ఎలా గుర్తించాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం. బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామంటూ ఖాతాదారులను మోసగిస్తూ ఓటీపీ/నెట్ బ్యాంకింగ్ వివరాలు తీసుకుని, అకౌంట్స్ లో ఉన్న అమౌంట్ దోచేస్తున్న వారికి చెక్ పెట్టేందుకు కొత్త రూల్స్ తీసుకొచ్చింది. జనవరి 1,2026 నుంచి అమలులోకి వచ్చిన ఈ రూల్స్ ప్రకారం బ్యాంకులన్నీ తమ వినియోగదారులకు చేసే ఫోన్‌కాల్స్ "1600 సిరీస్" నంబరు నుంచే రావాలని నిర్ణయించింది. అదేవిధంగా, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ)లు, మ్యూచువల్ ఫండ్లు కూడా '1600' నంబర్ సిరీస్‌నే వినియోగించడానికి దశలవారీ గడువులను నిర్దేశించింది ట్రాయ్. ఏప్రిల్ 1 నుంచి "ఫాస్టాగ్ కొత్త రూల్" - తెలియకపోతే వాహనదారులకు ఇబ్బందులే! ప్రస్తుతం పెరుగుతున్న ఆర్థిక నేరాలను తగ్గించాలనే లక్ష్యంతో 1600 సిరీస్ తీసుకొచ్చింది ట్రాయ్. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ ఖాతాదారులను సంప్రదించేందుకు ఈ 1600 సిరీస్ నుంచి ఫోన్ చేయడం ద్వారా వినియోగదారుల్లో ఆర్థిక సేవలకు సంబంధించిన కాల్స్ ఒక అవగాహన ఏర్పడుతుంది. అందులో భాగంగానే 1600 సిరీస్ నంబర్లను బ్యాంకింగ్, బీమా, ఫైనాన్షియల్ రంగాలకు కేటాయించింది టెలికాం విభాగం డాట్. తద్వారా కస్టమర్లు ఆర్థిక మోసాల బారినపడే అవకాశాలు తగ్గుతాయని తెలిపింది ట్రాయ్.స్కామ్ కాల్స్ ఈజీగా కనిపెట్టేయండిలా! ట్రాయ్ తీసుకొచ్చిన నిబంధనల ప్రకారం ఇకపై బ్యాంక్స్, ఇన్సూరెన్స్ లకు సంబంధించిన సర్వీస్ కాల్స్ "1600" సిరీస్ నెంబర్ నుంచి స్టార్ట్ అవుతాయి. అంటే, "+91-1600"తో మొదలయ్యే నెంబర్ నుంచి మీకు కాల్ వస్తే అది నిజమైన, చట్టబద్ధమైన కాల్ అని నిర్ధారించుకోవాలని చెబుతోంది ట్రాయ్. సో మీరు ఈ చిన్న విషయం తెలుసుకుని ఉన్నారంటే ఏది నమ్మదగినది, ఏది మోసపూరిత ఫోన్ కాలో ఈజీగా కనిపెట్టేయొచ్చంటున్నారు నిపుణులు. స్కామ్ కాల్స్ ద్వారా జరిగే సైబర్ మోసాల నుంచి బయటపడవచ్చంటున్నారు. ఆర్థిక రంగంలోని బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు, అన్ని మ్యూచువల్ ఫండ్లు, అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు మాత్రమే కాకుండా బీమా రంగంలోని సంస్థలూ ఈ సిరీస్‌ను అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది ట్రాయ్. అందులో భాగంగానే గడువును నిర్ణయించేందుకు ఐఆర్‌డీఏఐతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఆ అంశంపై టెలికాం రెగ్యులేటరీ సంస్థ ట్రాయ్ ప్రకటన విడుదల చేయనుంది.

# వరల్డ్ కప్ చరిత్రలో అరుదైన ఫీట్- రెండుసార్లు t20 ట్రోఫీ నెగ్గిన 'ఏకైక' కెప్టెన్ ఎవరో తెలుసా

## టీ20 వరల్డ్ కప్ చరిత్రలో రెండుసార్లు ట్రోఫీని గెలిచిన కెప్టెన్- భారత్, ఇంగ్లాండ్ జట్లతో పాటు ఆ జట్టు కూడా రెండుసార్లు ఛాంపియన్- కానీ కెప్టెన్ ఒకడే



క్రికెట్ ప్రపంచంలో ప్రతి ప్లేయర్‌కు ఒక వరల్డ్ కప్ గెలవాలనేది పెద్ద డ్రీమ్. అలాంటిది కెప్టెన్‌గా తన జట్టును రెండుసార్లు విశ్వవిజేతగా నిలబెట్టడం అంటే అది మామూలు విషయం కాదు. 2007 నుంచి 2024 వరకు జరిగిన టీ20 వరల్డ్ కప్ ప్రయాణంలో ఎందరో దిగ్గజ కెప్టెన్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కానీ ఒక్కరు మాత్రం ఒక అరుదైన రికార్డును తన పేరిట రాసుకున్నారు. ఎంఎస్ ధోనీ నుంచి రోహిత్ శర్మ వరకు ఎందరో సక్సెస్‌ఫుల్ కెప్టెన్లు ఉన్నా, ఈ ఘనత సాధించిన ఆ వ్యక్తి ఎవరు? అతని నాయకత్వంలో ఆ జట్టు ఎలా చరిత్ర సృష్టించిందో ఇప్పుడు వివరంగా చూద్దాం!

ధోనీ మార్క్ కెప్టెన్సీతో మొదలైన టీమ్ఇండియా ప్రస్థానం

టీ20 వరల్డ్ కప్ అంటేనే మనకు మొదట గుర్తొచ్చేది 2007 ఎడిషన్. ఎంఎస్ ధోనీ నాయకత్వంలో టీమ్ఇండియా అరంగేట్రం టోర్నీలోనే సంచలనం సృష్టించింది. సౌతాఫ్రికా వేదికగా జరిగిన ఆ టోర్నీలో యువ భారత్ పాకిస్థాన్‌ను ఓడించి మొదటిసారి ఛాంపియన్‌గా నిలిచి చరిత్ర సృష్టించింది. ధోనీ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు, యువ ప్లేయర్ల పట్టుదల భారత్‌కు ఆ అరుదైన ట్రోఫీని అందించాయి. టీమ్ఇండియా భవిష్యత్తు కూడా ఆ విజయం నుంచి మరో స్థాయికి వెళ్లింది.

రోహిత్ శర్మ సారథ్యంలో మళ్ళీ విశ్వవిజేతగా భారత్

ధోనీ తర్వాత ఆ రేంజ్ కెప్టెన్సీతో భారత్‌ను మళ్లీ వరల్డ్ కప్ విజేతగా నిలిపాడు రోహిత్ శర్మ. 2024లో జరిగిన గత సీజన్‌లో రోహిత్ తన పక్కా ప్లానింగ్‌తో టీమ్ఇండియాను ఓటమి లేకుండా నడిపాడు. ఫైనల్‌లో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఓడించి భారత్ రెండోసారి టీ20 వరల్డ్ కప్‌ను ముద్దాడింది. రోహిత్ శర్మ ప్లేయర్‌గా 2007లో, కెప్టెన్‌గా 2024లో ట్రోఫీని గెలిచిన ఏకైక భారత ప్లేయర్‌గా అరుదైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ విజయంతో భారత్ మళ్లీ టీ20 ఫార్మాట్‌లో తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.

డారెన్ సామి కెప్టెన్సీలో వెస్టిండీస్ ఫస్ట్ విక్టరీ

వెస్టిండీస్ జట్టు టీ20 ఫార్మాట్‌లో ఎంత ప్రమాదకరమో 2012లో ప్రపంచానికి తెలిసింది. డారెన్ సామి సారథ్యంలో విండీస్ తన మొదటి టీ20 వరల్డ్ కప్ సాధించింది. శ్రీలంక వేదికగా జరిగిన ఆ టోర్నీ ఫైనల్‌లో హోస్ట్ టీమ్ శ్రీలంకను ఓడించి కరీబియన్లు కప్పును కైవసం చేసుకున్నారు. సామి తన నాయకత్వంతో జట్టును ఏకతాటిపైకి తీసుకువచ్చి అద్భుతమైన ఫలితాలను సాధించారు.

సామి మరో గొప్ప రికార్డ్

2016లో డారెన్ సామి మరొక చరిత్రాత్మక ఘనతను అందుకున్నాడు. భారత్ వేదికగా జరిగిన ఆ టోర్నీలో వెస్టిండీస్ రెండోసారి విశ్వవిజేతగా నిలిచింది. ఫైనల్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో కార్లోస్ బ్రాత్‌వైట్ వరుస సిక్సర్లతో విండీస్‌ను గెలిపించాడు. ఈ విజయంతో డారెన్ సామి టీ20 వరల్డ్ కప్ చరిత్రలో రెండుసార్లు ట్రోఫీని గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ప్రపంచ రికార్డు సృష్టించారు. అతని నాయకత్వంలో విండీస్ జట్టు టీ20 క్రికెట్‌లో రారాజుగా వెలుగొందింది. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే? అదే సీజన్ మహిళల వెస్టిండీస్ జట్టు కూడా టీ20 వరల్డ్ కప్ గెలిచుకుంది. ఆ ఏడాది వెస్టిండీస్ క్రికెట్‌కు గోల్డెన్ ఇయర్.

సామి తర్వాత వెస్టిండీస్ ఒడుదొడుకులు

వెస్టిండీస్ క్రికెట్‌లో డారెన్ సామి కెరీర్ ముగిసిన తర్వాత ఆ జట్టు మళ్లీ చెప్పుకోదగ్గ రీతిలో రాణించలేకపోయింది. ముఖ్యంగా సామి లాంటి పవర్‌ఫుల్ ఆల్ రౌండర్, బెస్ట్ కెప్టెన్ దొరకకపోవడం ఆ జట్టుకు పెద్ద మైనస్‌గా మారింది. ఆ తర్వాత జరిగిన ఎడిషన్లలో విండీస్ చెప్పుకోదగ్గ రీతిలో ఆడింది లేదు. జట్టులో అద్భుతమైన ప్లేయర్లు ఉన్నా, వారిని ఒక తాటిపైకి తీసుకువచ్చే నాయకత్వం లేకపోవడంతో కరీబియన్లు గత 10ఏళ్లలో ఒక్కసారి కూడా టీ20 వరల్డ్ కప్ కొట్టలేదు.

2026లో హోప్ సేనపై ఆశలు

ప్రస్తుతం జరుగుతున్న 2026 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ మళ్లీ తన పాత వైభవాన్ని వెతుక్కునే పనిలో పడింది. షై హోప్ సారథ్యంలో బరిలోకి దిగిన కరేబియన్ జట్టు స్క్వాడ్ చాలా బలంగా కనిపిస్తోంది. జట్టులో జాన్సన్ చార్లెస్, రోస్టన్ చేజ్, మత్తీ ఫ్రాడ్, షిమ్రాన్ హెట్మెయర్, జేసన్ హోల్డర్, అకిల్ హుస్సేన్, షమర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, గుడకేష్ మోటీ, రోవ్‌మాన్ పావెల్, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్, క్వెంటిన్ సాంప్సన్, జేడెన్ సీల్స్, రొమారియో షెపర్డ్ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నారు. ఇప్పటికే ఈ టీమ్ స్కాట్లాండ్‌పై 35 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించి టోర్నీని ఘనంగా ప్రారంభించింది.

# మెక్‌కల్లమ్ 'వాకీ టాకీ' కాంట్రవర్సీ- మ్యాచ్ మధ్యలో అలా మాట్లాడొచ్చా- నిబంధనలు ఏంటంటే

## వరల్డ్ కప్ - ఇంగ్లాండ్ వర్సెస్ నేపాల్ మ్యాచ్- 'వాకీ టాకీ'తో కమ్యూనికేట్ చేసిన మెక్ కల్లమ్- ఇంగ్లాండ్ కోచ్ పై ట్రోల్స్- రూల్స్ ఏం చెబుతున్నాయంటే




టీ20 వరల్డ్ కప్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో బలమైన ఇంగ్లాండ్‌కు పసికూన నేపాల్ చుక్కలు చూపించింది. ఆదివారం ముంబయి వేదికగా జరిగిన మ్యాచ్ లో ఇంగ్లాండ్‌ను ఓడించినంత పని చేసింది. 185 పరుగుల టార్గెట్ తో బరిలో దిగిన నేపాల్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 180 రన్స్ చేసి దాదాపు విజయం అంచుల దాకా వెళ్లింది. దీంతో కేవలం 4 పరుగులు స్వల్ప తేడాతో ఇంగ్లాండ్ గట్టెక్కింది. మ్యాచ్ అయితే గెలిచింది, కానీ ఇంగ్లాండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్ కల్లమ్ మాత్రం ఇప్పుడు విమర్శలు ఎదుర్కొంటున్నాడు. మరి అసలేం జరిగిందంటే 185 లక్ష్య ఛేదనలో నేపాల్ అద్భుతంగా పోరాడింది. ఓపెనర్ ఆసిఫ్ షేక్ (7) త్వరగానే ఔటైనా కుషాల్ భుర్తేల్ (29 పరుగులు), రోహిత్ పౌడెల్ (39 పరుగులు), దీపేంద్ర సింగ్ (44 పరుగుల) రాణించడంతో నేపాల్ 14 ఓవర్లకే 120 పరుగులు దాటింది. ముఖ్యంగా రోహిత్- దీపేంద్ర 82 పరుగులు భాగస్వామ్యం నెలకొల్పి గెలుపునకు బాటలు వేశారు. ఇక చివర్లో లోకేశ్ బమ్ (39 పరుగులు, 20 బంతుల్లో) ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఇంగ్లాండ్‌కు చెమటలు పట్టించాడు. 12 బంతుల్లో 24 పరుగులు కావాల్సిన దశలో మ్యాచ్ లో హై డ్రామా జరిగింది. నేపాల్ ను అడ్డుకునేందుకు ఇంగ్లాండ్ మాస్టర్ ప్లాన్‌లు వేసినా వికెట్ తీయలేకపోయింది. దీంతో ఇంగ్లాండ్ కోచ్ మెక్ కల్లమ్ రంగంలోకి దిగాడు. 19వ ఓవర్లో డ్రెస్సింగ్ రూమ్ నుంచి మెక్‌కల్లమ్ వాకీ టాకీ లో మాట్లాడుతూ కనిపించాడు. కెప్టెన్ బ్రూక్ తో కమ్యూనికేట్ చేసేందుకు మెక్ కల్లమ్ వాకీ టాకీ వాడాడు! అయితే అందులో అతడు ఏం మాట్లాడాడో తెలియదు. కానీ, తన సందేశాన్ని బ్రూక్ కు అందించాలని, డగౌట్ లో కూర్చొని ఉన్న ఎక్స్ ట్రా ప్లేయర్లకు మెక్ కల్లమ్ ఆదేశించాడని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. దీనికి సంబంధించి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే మ్యాచ్ జరుగుతుండగా ఒక కోచ్ వాకీ టాకీ వాడొచ్చా మెక్ కల్లమ్ నిబంధనలు బ్రేక్ చేశాడు! అంటూ విమర్శలు వస్తున్నాయి. మరి ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయంటే ఇదీ రూల్ ఐసీసీ నిబంధన 4.3.1 ప్రకారం, మ్యాచ్ జరుగుతున్న సమయంలో గ్రౌండ్ లో ఆడుతున్న ప్లేయర్లు మాత్రం అస్సలు వాకీ టాకీ వాడకూడదు. కానీ, కోచింగ్ స్టాఫ్ వీటిని వాడవచ్చు. జట్టు మెడికల్ టీమ్, కోచ్ డగౌట్ లో ఉండే సిబ్బందితో కమ్యూనికేషన్ చేసుకునేందుకు వాకీ టాకీ వాడుకోవచ్చు. ఇందులో గేమ్ స్ట్రాటజీలు, మెడికల్ ఎమర్జెన్సీ సంబంధించి మాట్లాడుకోవచ్చు. ఇక్కడ కూడా మెక్ కల్లమ్ డగౌట్ లో ఉన్న ప్లేయర్లతోనే మాట్లాడాడు. అందుకే మెక్‌కల్లమ్ తన పరిధి మేరకే వాకీ టాకీ వాడాడు. దీంతో ఈ విషయంలో అతడు ఐసీసీ రూల్స్ బ్రేక్ చేయనట్లే! వాకీ- టాకీ వాడడంపై ఐసీసీ నిబంధన ఇక మ్యాచ్ విషయానికొస్తే, మొదట టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసింది. జాకబ్ బెటెల్ (55 పరుగుల), హ్యారీ బ్రూక్ (53 పరుగులు) అర్ధశతకాలు సాధించారు. బట్లర్ (29) వేగంగా పరుగులు జోడించగా, విల్ జాక్స్ (39లి) చివర్లో రాణించాడు. 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 180 పరుగులు చేసి విజయానికి దగ్గరగా వచ్చింది. దీంతో ఇంగ్లాండ్ 4 పరుగుల తేడాతో నెగ్గింది.

# జస్ట్ మిస్ చేసుకున్న నేపాల్ - 4 పరుగులతో ఇంగ్లాండ్ విక్టరీ




## టీ20 వరల్డ్ కప్ టోర్నీ- ముంబయి వేదికగా మ్యాచ్ - నేపాల్ పై విజయం సాధించిన ఇంగ్లాండ్

టీ20 ప్రపంచకప్‌లో పసికూన జట్టుగా బరిలోకి దిగిన నేపాల్ అద్భుత పోరాటంతో అందరినీ ఆకట్టుకుంది. అయితే సంచలన విజయానికి కేవలం నాలుగు పరుగుల దూరంలో నిలిచిపోయి ఓటమిని చవిచూసింది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత గ్రూప్ మ్యాచ్‌లో బలమైన ఇంగ్లాండ్‌కు గట్టి పోటీ ఇచ్చిన నేపాల్ 4 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. చివరి బంతి వరకు సాగిన ఈ మ్యాచ్ ప్రేక్షకులను కుర్చీలకు అతుక్కుపోయేలా చేసింది.

నిలకడైన ఇన్నింగ్స్ తో హ్యారీ బ్రూక్

మొదట టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసింది. ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా మధ్య ఓవర్లలో జట్టు బలంగా పుంజుకుంది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (1) నిరాశపరిచినా, జాకబ్ బెటెల్ దూకుడుగా ఆడుతూ 55 పరుగులతో అర్ధశతకం సాధించాడు. అతనికి తోడుగా హ్యారీ బ్రూక్ (53) నిలకడైన ఇన్నింగ్స్ ఆడడంతో ఇంగ్లాండ్ స్కోరు వేగంగా పెరిగింది.

200 పరుగుల దిశగా వెళ్లకుండా!

మధ్యలో బట్లర్ (29) వేగంగా పరుగులు జోడించగా, విల్ జాక్స్ (39లి) చివర్లో ఆఖరి ఓవర్లలో బౌండరీలతో స్కోరును మరింత పెంచాడు. అయితే నేపాల్ బౌలర్లు కూడా తమ వంతు పోరాటం చేశారు. దీపేంద్ర సింగ్, నందన్ యాదవ్ చెరో రెండు వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను అదుపులో ఉంచారు. షేర్ మల్ల, సందీప్ ఒక్కో వికెట్ సాధించారు. దీంతో ఇంగ్లాండ్ 200 పరుగుల దిశగా వెళ్లకుండా 184 వద్దే ఆగింది.

మ్యాచ్ ఇటు తిప్పిన రోహిత్, దీపేంద్ర

185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ ఆరంభం జాగ్రత్తగా సాగింది. మొదటి వికెట్ త్వరగా కోల్పోయినా, తర్వాత బ్యాటర్లు పట్టుదలగా నిలబడ్డారు. దీపేంద్ర సింగ్ అద్భుతంగా ఆడుతూ 44 పరుగులు చేశాడు. అతనికి రోహిత్ పౌడెల్ (39) మంచి సహకారం అందించాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 82 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను పూర్తిగా నేపాల్ వైపు తిప్పారు.

చివరి బంతికి ఆరు పరుగులు

మధ్య ఓవర్లలో కుశాల్ (29) విలువైన పరుగులు జోడించగా, చివర్లో లోకేశ్ బామ్ (39లి) ఒంటరి పోరాటం చేశాడు. ఆసిఫ్ (7), ఆరిఫ్ (10) కొంత సహకారం అందించినా, కీలక సమయాల్లో వికెట్లు పడిపోవడంతో ఒత్తిడి పెరిగింది. చివరి రెండు ఓవర్లలో మ్యాచ్ మరింత ఉత్కంఠగా మారింది. చివరి ఓవర్‌కు నేపాల్‌కు 12 పరుగులు అవసరమయ్యాయి. ప్రతి బంతి ఉత్కంఠ రేపింది. ఆఖరి బంతికి ఆరు పరుగులు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జస్ట్ మిస్

విజయం కోసం సిక్స్ కొట్టాల్సి ఉన్నా, బ్యాటర్ ఒక్క పరుగే తీయగలిగాడు. దీంతో నేపాల్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 180 పరుగులకే పరిమితమై, కేవలం నాలుగు పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో లియామ్ లివింగ్‌స్టోన్ రెండు వికెట్లు తీసి కీలక పాత్ర పోషించాడు. జోఫ్రా ఆర్చర్, విల్ జాక్స్, సామ్ కరన్, ల్యూక్ వుడ్ చెరో వికెట్ సాధించి మ్యాచ్‌ను ఇంగ్లాండ్ వైపు తిప్పారు.

పెద్ద జట్లకు నేపాల్ సవాల్ గా మారుతుందా

ఓటమి ఎదురైనా నేపాల్ ఆటతీరు మాత్రం అభిమానుల ప్రశంసలు అందుకుంది. బలమైన జట్టుకు ఎదురొడ్డి చివరి బంతి వరకు పోరాడిన తీరు క్రికెట్ ప్రపంచాన్ని ఆకట్టుకుంది. చిన్న జట్టుగా భావించిన నేపాల్ తన ప్రతిభతో భవిష్యత్తులో పెద్ద జట్లకు సవాల్‌గా మారనుందని ఈ మ్యాచ్ స్పష్టం చేసింది. విజయం చేజారినా, ఈ పోరాటం నేపాల్‌కు విజయం లాంటిదే.

## 54వ డివిజన్‌లో కారు గుర్తు
## అభ్యర్థి ఇనుముల సత్యం ప్రచార జోరు...





గోదావరిఖని//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : రామగుండం కార్పొరేషన్ లోని 54వ డివిజన్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా సాగుతోంది. మాట చెప్పడం కాదు నిలుపుకోవడంలోనే అసలైన అర్థం ఉంటుందన్న నినాదంతో, శ్రమజీవుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కారు గుర్తు అభ్యర్థి ఇనుముల సత్యం ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. డివిజన్ అంతటా ఆయన చేపడుతున్న పర్యటనలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. వీధివీధిన ప్రజలతో నేరుగా సంభాషిస్తూ, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న ఇనుముల సత్యం, మాటలకన్నా పనితోనే నమ్మకం కల్పించాలన్న ధోరణితో ప్రచారం చేస్తున్నారు. శ్రమజీవుల జీవన విధానాన్ని ప్రత్యక్షంగా చూసిన అనుభవంతో, వారి రోజువారీ కష్టాలను తన మాటల్లో ప్రతిబింబింపజేస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. డివిజన్‌లో తాగునీటి కొరత, రహదారుల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య లోపాలు వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తామని ఆయన భరోసా ఇస్తున్నారు. ప్రజల సమస్యలు విన్న వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్న తీరు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. ప్రచారంలో భాగంగా కార్మికులు, చిరువ్యాపారులు, మహిళలు, యువతతో సమావేశాలు నిర్వహిస్తూ వారి ఆకాంక్షలను తెలుసుకుంటున్నారు. కార్మికుల హక్కులు, ఉపాధి అవకాశాల పెంపు, యువతకు నైపుణ్యాభివృద్ధి, మహిళల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఇనుముల సత్యం స్పష్టం చేస్తున్నారు.డివిజన్ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని, ప్రజలిచ్చిన మాటను నిలబెట్టుకునే బాధ్యత తనదేనని ఆయన పేర్కొంటున్నారు. గతంలో చేసిన సేవలను గుర్తు చేస్తూ, భవిష్యత్ ప్రణాళికలను ప్రజలకు వివరిస్తున్నారు. మాటల హామీలకే పరిమితం కాకుండా అమలుకు ప్రాధాన్యం ఇస్తానన్న ధీమాతో ముందుకు సాగుతున్నారు. ఇంటింటి ప్రచారంలో మహిళలు, వృద్ధులు చూపుతున్న ఆదరణ ఆయన ప్రచారానికి మరింత ఊపునిస్తోంది. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఓపికగా విని సమాధానం ఇవ్వడం, సాధ్యమైన పరిష్కార మార్గాలను సూచించడం ఆయన ప్రత్యేకతగా మారింది.డివిజన్‌లో శాంతియుత వాతావరణంలో ప్రచారం సాగుతుండగా, ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకాన్ని ఇనుముల సత్యం పదే పదే వ్యక్తం చేస్తున్నారు. కారు గుర్తుకు మద్దతుగా ప్రజలు ముందుకు రావాలని కోరుతూ, తమ ఆశయాలకు అండగా నిలవాలని అభ్యర్థిస్తున్నారు.మాట చెప్పడం కాదు, చెప్పిన మాటను నిలుపుకోవడమే అసలైన రాజకీయమన్న విశ్వాసంతో సాగుతున్న ఈ ప్రచారం, 54వ డివిజన్‌లో ఎన్నికల వాతావరణాన్ని మరింత ఉత్కంఠగా మారుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న ఇనుముల సత్యం ప్రచారం చివరి దశలో మరింత వేగం పుంజుకుంటోంది.

## బీజేపీ లీడర్ల మధ్య బహిరంగ ఘర్షణ...



గోదావరిఖని//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీజేపీకి చెందిన ఇద్దరు నాయకులు ఒకరినొకరు గల్లాలు పట్టుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీజేపీ అభ్యర్థుల ప్రచార కార్యక్రమానికి కేంద్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రచార ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన చిన్నపాటి అంశంపై నేతల మధ్య వాగ్వాదం చెలరేగినట్లు సమాచారం.వాగ్వాదం క్రమంగా తీవ్రస్థాయికి చేరడంతో ఇద్దరు నేతలు పరస్పరం దూషణలకు దిగడమే కాకుండా ఒకరినొకరు గల్లాలు పట్టుకున్నారని అక్కడున్న వారు తెలిపారు. ప్రధాన చౌరస్తాలో ఈ ఘటన జరగడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక కార్యకర్తలు, నాయకులు జోక్యం చేసుకుని వారిని విడదీయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.ఎన్నికల ప్రచారంలో ఐక్యత అవసరమైన సమయంలో ఈ తరహా ఘటన జరగడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రత్యర్థి పార్టీల విమర్శలకు అవకాశం కల్పించిన ఈ ఘటనపై బీజేపీ జిల్లా నాయకత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఘటనకు సంబంధించి అధికారికంగా ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదని తెలుస్తోంది.

## యూఎస్ వీసా కష్టాల వేళ గూగుల్
## కీలక నిర్ణయం బెంగళూరులో భారీ క్యాంపస్

**టెక్ దిగ్గజమైన తన భవిష్యత్ వర్క్ ఫోర్స్ ను ఎక్కడ విస్తరించాలన్నదానిపై కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వీసాల కోసం ఎదురుచూడకుండా.. భారత్ పై మరింత పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ సిద్ధమవుతోంది.**

**యూఎస్ వీసా కష్టాల వేళ గూగుల్ కీలక నిర్ణయం.. బెంగళూరులో భారీ క్యాంపస్**

అమెరికా 1దీ వర్క్ వీసాల నిబంధనలను మరింత కఠినతరం చేసిన విషయం తెలిసిందే. కొత్తగా ఎ1-దీ వీసా తీసుకోవాలనుకునే ఉద్యోగులు, కంపెనీలు అక్షరాలా లక్ష డాలర్లు చెల్లించాల్సిందే. దీంతో విదేశీ ఉద్యోగులను నియమించుకోవడం అక్కడి కంపెనీలకు కత్తిమీద సాములా మారింది. ఈ నేపథ్యంలో టెక్ దిగ్గజమైనతన భవిష్యత్ వర్క్ ఫోర్స్ ను ఎక్కడ విస్తరించాలన్నదానిపై కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వీసాల కోసం ఎదురుచూడకుండా.. భారత్ పై మరింత పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా బెంగళూరులో భారీ విస్తరణకు ప్రణాళికలు రూపొందించినట్లు ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 20 వేల మందికి పైగా ఉద్యోగులకు ఆ కంపెనీలో పనిచేసే అవకాశం లభిస్తుందని బ్లూమ్ బర్గ్ నివేదిక వెల్లడించింది. వైట్ ఫీల్డ్ లోని అలెంబిక్ సిటీ ఈ ప్రాజెక్టుకు కేంద్రంగా నిలవనుంది. బెంగళూరులో ఉన్న ప్రధాన ఐటీ కారిడార్లలో ఇది కూడా ఒకటి. గూగుల్ మాతృసంస్థ అయిన అల్ఫాబెట్ ఇప్పటికే అక్కడ ఒక ఆఫీస్ ను లీజుకు తీసుకోగా.. మరో రెండు టవర్లకు ఆప్షన్లు పొందింది. సుమారు 24 లక్షల చదరపు అడుగుల్లో మూడు టవర్లు ఉన్నాయి. బ్లూమ్ బర్గ్ నివేదిక ప్రకారం.. 6.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న టవర్.. కొద్ది నెలల్లోనే సంస్థ ఉద్యోగులకు అందుబాటులోకి రానుంది. మిగతా రెండు టవర్ల నిర్మాణం ఏడాది కాలంలో పూర్తయ్యే అవకాశం ఉంది. వీటిలో అల్ఫాబెట్ అధికారికంగా ఒక టవర్ కు సంబంధించిన లీజు గురించి మాత్రమే వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో సుమారు 14 వేల మంది గూగుల్ ఉద్యోగులు ఉండగా.. వైట్ ఫీల్డ్ క్యాంపస్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే.. గూగుల్ ఇండియా వర్క్ ఫోర్స్ మరింత రెట్టింపు కానుంది. దీనివల్ల గ్లోబల్ కార్యకలాపాల్లో భారత్ కు మరింత ప్రాధాన్యం పెరగుతుందని నిపుణులు చెప్తున్నారు.

బెంగళూరులో గూగుల్ దూకుడు

గత ఏడాది బెంగళూరులో గూగుల్ అతిపెద్ద క్యాంపస్‌ను ప్రారంభించింది. ఇందులో వినోద సదుపాయాలు, భారీ క్యాంటీన్లు ఉన్నాయి. అప్పటి నుంచి నియామకాలు వేగంగా జరుగుతున్నాయి. క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ లీడర్‌షిప్, మెషిన్ లెర్నింగ్, చిప్ డిజైన్, అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ వంటి విభాగాల్లో వందలాది ఉద్యోగాల కోసం గూగుల్ ప్రకటనలు జారీ చేసింది. కొన్ని పోస్టులకు పీహెచ్‌డీ అర్హతలు కూడా నిర్దేశించింది. యూట్యూబ్ కూడా జనరేటివ్ ఏఐ టూల్స్ అభివృద్ధి కోసం భారత్‌లో తన ఇంజినీరింగ్ టీమ్‌ను విస్తరిస్తోంది.

హెచ్-1బీ సమస్యతో భారత్‌కు ఉద్యోగాలు

అమెరికాలో వీసా విధానాల్లో మార్పులు రావడంతో టెక్ కంపెనీలకు పెద్ద సవాలుగా మారింది. ట్రంప్ పాలన కాలంలో హెచ్-1బీ వీసాలపై కఠిన నిబంధనలు అమల్లోకి రావడంతో పాటు, ఒక్కో వీసాకు లక్ష డాలర్ల వరకు ఫీజు పెంచేశారు. దీంతో అమెరికాకు భారతీయ ఇంజినీర్లను పంపించడంకన్నా, భారత్‌లోనే పెద్ద బృందాలను ఏర్పాటు చేసుకోవడం కంపెనీలకు అనుకూలంగా మారింది. ఇది ఖర్చు తగ్గించడమే కాకుండా.. ప్రతిభావంతులను కోల్పోకుండా ఉండేందుకు సహాయపడుతోందనడంలో సందేహం లేదు. ఇది తాత్కాలిక నిర్ణయంగా కాకుండా, దీర్ఘకాలిక వ్యూహంగా మారుతోందని బ్లూమ్ బర్గ్ నివేదిక పేర్కొంది.

ఏఐ రేసులో భారత్ కీలకం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ కీలక కేంద్రంగా మారుతోంది. కేవలం సపోర్ట్ పనులకే కాకుండా, అధునాతన ఇంజినీరింగ్, రీసెర్చ్ కార్యకలాపాలకు కూడా భారత్ ప్రధాన కేంద్రంగా మారుతోంది. గూగుల్‌తో పాటు ఇతర కంపెనీలు కూడా ఇదే దారిలో సాగుతున్నాయి. ఏఐ సంస్థ ఆంత్రోపిక్ ఇటీవల భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించి, మాజీ మైక్రోసాఫ్ట్ అధికారి ఇరినా ఘోష్‌ను ఇండియా హెడ్‌గా నియమించింది. "ఏఐ అభివృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది" అని ఆమె పేర్కొన్నారు.

టెక్ దిగ్గజాల్లో భారత్ ఉద్యోగాలు పెరుగుతున్నాయి

స్టాఫింగ్ సంస్థ ఎక్స్‌ఫెనో గణాంకాల ప్రకారం.. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, యాపిల్, మెటా, నెట్‌ఫ్లిక్స్ వంటి అమెరికన్ టెక్ కంపెనీల భారత్ ఉద్యోగుల సంఖ్య గత ఏడాదిలో 16 శాతం పెరిగింది. ఇది గత మూడు సంవత్సరాల్లో నమోదైన అతిపెద్ద వృద్ధిగా నిలిచింది. ఈ వృద్ధి వీసా నిబంధనల కారణంగా కంపెనీలు తమ టాలెంట్ పాలసీలను మార్చుకోవడమే ప్రధాన కారణమని ఎక్స్‌ఫెనో

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి...

## కాంగ్రెస్ అరాచకాలను ఓడించాలి...





నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. 24 వార్డులలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా చేపట్టిన ఈ రోడ్‌షోలో మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి, ఆయన సతీమణి మర్రి జమున రాణి పాల్గొన్నారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ రోడ్‌షోకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ పాలన అరాచకం, గుండాగిరి, బెదిరింపుల రాజకీయాలకు మారుపేరుగా మారిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ప్రజలు నట్టేట మునిగిపోయారని, మరోసారి మోసపోకుండా జాగ్రత్తపడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించి అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రజలను కోరారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మర్రి జనార్దన్ రెడ్డి, "బొగ్గును పాలతో కడిగితే తెలుపు రానట్టే, రేవంత్ రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లినా ఆయన బుద్ధి మారలేదు, భాష మారలేదు" అంటూ ఎద్దేవా చేశారు. హార్వర్డ్‌కు వెళ్లి అక్కడి పరువును కూడా తీసుకువచ్చారని విమర్శించారు. తన ఎత్తు గురించి, కేటీఆర్ ఇంగ్లిష్ గురించి, పేగులు లాగులు అంటూ మాట్లాడితే ప్రజల కడుపు నిండుతుందా పేదోడి ఆకలి తీరుతుందా? అంటూ ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టు వేసి మాట తప్పారని ఆరోపించారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తానని అన్ని దేవుళ్ల మీద ఒట్టేసి మాట నిలబెట్టుకోలేదన్నారు. "పోలీసులు లేకుండా కందనూలు చౌరస్తాకు రా. ఎవరికీ రుణమాఫీ అయ్యిందో, ఎవరికీ కాలేదో తేల్చుకుందాం" అంటూ సవాల్ విసిరారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో బాండ్ పేపర్లపై సంతకాలు పెట్టించి ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండున్నరేళ్లలో ఒక్కటైనా అమలయ్యిందా అని నిలదీశారు. అవ్వతాతలకు రూ. 4,000 పెన్షన్ ఇస్తామన్న హామీ అమలుకాలేదని, ఆడబిడ్డలకు రూ. 2,500, తులం బంగారం ఇస్తామన్న వాగ్దానాలు నెరవేరలేదని విమర్శించారు. రైతుబంధుకు ఎసరు పెట్టారని, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, కేసీఆర్ కిట్ వంటి పథకాలను బంద్ పెట్టారని ఆరోపించారు. నాగర్‌కర్నూల్‌లో అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే జరిగిందని మర్రి జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్‌కు మెడికల్ కాలేజీ ఇచ్చింది కేసీఆర్ కాదా జిల్లా హోదా ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రోడ్లు బాగుచేసి భూముల విలువ పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. కాంగ్రెస్ వచ్చి రెండున్నరేళ్లయినా నాగర్‌కర్నూల్‌లో ఒక్క రూపాయి అభివృద్ధి పని చేశారా? అంటూ సూటిగా ప్రశ్నించారు.ఎరువుల కొరత, విద్యుత్ సమస్యలపై కూడా ఆయన మండిపడ్డారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఆటో డ్రైవర్‌కు చెప్పినా యూరియా బస్తాలు ఇంటికే వచ్చేవని, ఇప్పుడు యూరియా దొరకడమే గగనమైందన్నారు. అప్పుడు 24 గంటల కరెంట్ ఉంటే, ఇప్పుడు 12 గంటలు కూడా సక్రమంగా ఇవ్వలేకపోతున్నారని ఆరోపించారు.నాగర్‌కర్నూల్‌లో గుండాగిరి చేసే వాళ్లు కావాలా? ప్రజలకు సేవ చేసే నాయకులు కావాలా అని ప్రజలను ఆలోచించమని కోరారు. తమ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని స్పష్టం చేస్తూ, వారి జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. "మర్యాదకు మర్యాదడ దేనికైనా సిద్ధం. నా ఇంటికి నీ ఇల్లు ఎంత దూరమో, నీ ఇంటికి నా ఇల్లు అంతే దూరం. గుర్తుపెట్టుకో" అంటూ కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ రోడ్‌షోతో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్కంఠ భరితంగా ముగియగా, పట్టణంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నినాదాలతో ప్రచారాన్ని హోరెత్తించారు.

## ఈ గేమ్ ఆడినవాళ్లు ఆత్మహత్య చేసుకుంటారట! - మీ పిల్లల ఫోన్ చెక్ చేయండి

**- గజియాబాద్‌లో ముగ్గురి ఆత్మహత్యకు ఆన్‌లైన్ గేమ్ కారణమని అనుమానాలు! - పిల్లలు ఏం ఆడుతున్నారో చెక్ చేయాలంటున్న నిపుణులు**



ఉత్తర ప్రదేశ్‌లోని గజియాబాద్‌లో ముగ్గురు అక్కాచెల్లెళ్లు బిల్డింగ్ నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ గేమ్ కు బానిసగా మారి, ఈ దారుణానికి ఒడిగట్టారని తేలడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. దీంతో చాలా తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దాదాపు అన్ని ఇళ్లలోనూ పిల్లలు ఫోన్ లో గేమ్స్ ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలు ఎలాంటి ఆటలు ఆడుతున్నారో చెక్ చేయాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రెండున్నరేళ్లుగా!

గజియాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు రెండున్నర సంవత్సరాలుగా ఆన్ లైన్ గేమ్స్ ఆడుతున్నట్టు వారి తండ్రి మీడియాకు తెలిపారు. ఈ గ్యాప్‌లో క్రమంగా కుటుంబానికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఫోన్ పట్టుకొని తమ రూమ్‌లోనే ఉండేవారట! ఈ ముగ్గురిలో ఒకరు ఇన్‌స్ట్రక్టర్‌గా ఉండేవారని, మిగిలిన ఇద్దరు ఆదేశాలు పాటించేవారని, వారి ఫోన్ లో ఉండే గేమ్ ఆఖరి టాస్క్ "సూసైడ్" అని ఉందని పోలీసు అధికారులు చెప్పినట్టు తండ్రి తెలిపారు.

"కొరియన్ బ్లూవేల్"!

కొరియాకు చెందిన ఓ యాప్ ద్వారా ఈ గేమ్ ఆడినట్టు సమాచారం. ఈ గేమ్‌తో ముగ్గురు అమ్మాయిలు సూసైడ్ చేసుకున్నట్టు తేలడంతో రష్యాకు చెందిన బ్లూవేల్ గేమ్ మరోసారి చర్చలోకి వచ్చింది. 2015లో రష్యాకు టీనేజర్ సూసైడ్ చేసుకోవడంతో బ్లూ వేల్ గేమ్ గురించి ప్రపంచానికి తెలిసింది. రెండేళ్ల క్రితం అమెరికాలో ఓ భారతీయ విద్యార్థి చనిపోయాడు. అతను బ్లూ వేల్ గేమ్ ఆడటం వల్లనే మరణించి ఉంటాడని అక్కడి అధికారులు అనుమానించారు.

గేమ్ ఎలా ఉంటుంది

బ్లూ వేల్ గేమ్ దాదాపు 50 రోజులు కొనసాగుతుంది. దీన్ని ఆడేవారు ఒక సీక్రెట్ ఆన్‌లైన్ గ్రూప్‌లోకి ఎంటర్ అవుతారు. దీన్ని రన్ చేసే వారు ప్లేయర్లకు రోజూ ఒక టాస్క్ ఇస్తారట. అర్ధరాత్రి నిద్ర లేవడం, భయపెట్టే దృశ్యాలు చూపించడం వంటివి చేస్తారట. ఈ టాస్క్‌లు రోజు రోజుకూ తీవ్రత పెరుగుతూ వస్తాయట. రోజూ టాస్క్ కంప్లీట్ చేసిన అనంతరం ఫొటో లేదా వీడియో తీసి ప్రూఫ్ పంపించాలట. ఈ గేమ్ రన్ చేసే మాస్టర్ ఆటగాళ్లను మోటివేట్ చేస్తూ తన కంట్రోల్ లోకి తెచ్చుకుంటాడట. అలా రోజు రోజుకూ డేంజర్ టాస్కులు పెంచుతూ, 50వ రోజు ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపిస్తాడట.

ఎందుకు ఆపేయలేరు

"గేమ్ మధ్యలో ఆపేయొచ్చు కదా" అని మనకు అనిపిస్తుంది. కానీ, అదొక మాయా వలయంగా తయారవుతుందట. మొదట్లో గేమ్ ప్రమాదకరంగా అనిపించదు. ఆడేవాళ్లు దాన్నొక ఛాలెంజ్ గా తీసుకుంటారు. సగం రోజులు గడిచే దాకా అది తీవ్రమైన గేమ్ అనే విషయం అర్థం కాదట! ఇది తెలిసిన తర్వాత కూడా బయటకు రాలేరని మానసిక నిపుణులు చెబుతున్నారు. దాని తాలూకు ఆలోచనలు ఆపలేక మళ్లీ ఆట కొనసాగిస్తారట. ఒకవేళ ఎవరైనా బయటకు రావాలని ప్రయత్నిస్తే గేమ్ మాస్టర్ బెదిరిస్తాడట. ఫోన్ నెంబర్ మొదలు, పర్సనల్ సమాచారం ముందే సేకరిస్తారు కాబట్టి, కుటుంబ సభ్యులకు హాని చేస్తామని బెదిరిస్తాడట. దాంతోపాటు కొన్ని రోజుల్లో గేమ్ అయిపోతుంది. పూర్తి చెయ్ అంటూ మోటివేట్ చేస్తాడట!

కొరియన్ గేమ్ కూడా!

గజియాబాద్ లో ఆత్మహత్య చేసుకున్న పిల్లలు కూడా బ్లూవేల్ లాంటి ఆటనే ఆడి ఉంటారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇంకా ఎంత మంది ఇలాంటి గేమ్స్ ఆడుతున్నారో తెలియదు. అందుకే తల్లిదండ్రులు తప్పకుండా పిల్లల ఆన్ లైన్ గేమ్స్ పై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెడుతున్నారనేది కూడా చూడాలని, వారి వ్యవహార శైలిని కూడా అబ్జర్వ్ చేయాలని చెబుతున్నారు. వాళ్లు ముభావంగా ఉండడం, నిత్యం బాధలో ఉండటం వంటివి చేస్తుంటే ప్రేమగా మాట్లాడి విషయం తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పిల్లలతో సమయం గడపడం ద్వారా ఇలాంటి ప్రమాదాల్లో చిక్కుకోకుండా కాపాడుకోవచ్చని నిపుణులు

## భారత్‌లో హెలికాప్టర్ల తయారీ- అదానీ, లియోనార్డో మధ్య కీలక ఒప్పందం

**అదానీ గ్రూప్, ఇటాలియన్ కంపెనీ లియోనార్డో మధ్య కీలక ఒప్పందం- భారత్ లో హెలికాప్టర్ల తయారీ కేంద్రం ఏర్పాటుకు సన్నద్ధం!**



భారత్‌లో సమీకృత హెలికాప్టర్ తయారీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అదానీ గ్రూప్, ఇటలీకి చెందిన ప్రముఖ రక్షణ రంగ సంస్థ లియోనార్డో కీలక ఒప్పందం చేసుకున్నట్లు మంగళవారం ప్రకటించాయి. మేక్ ఇండియా ప్రయత్నాలకు, దేశాన్ని మరింత స్వయంసమృద్ధిగా మార్చడానికి ఇది గణనీయమైన ప్రోత్సాహాన్ని ఇచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా దేశ సైనిక అవసరాలకు అనుగుణంగా హెలికాప్టర్ల ఉత్పత్తిలో భారత్ స్వావలంబన పెంచడానికి ఇది ఉపయోగపడనుంది. అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, లియోనార్డో సంస్థలు మంగళవారం దిల్లీలో ఈ అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకాలు చేశాయి. భారత సాయుధ దళాల అవసరాలు తీర్చడమే కాకుండా, హెలికాప్టర్ల ఉత్పత్తిలో భారత్‌ను స్వయంసమృద్ధ దేశంగా మార్చడమే ఈ ఒప్పందం లక్ష్యంగా తెలుస్తోంది. ఈ ఒప్పందం ప్రకారం, "ఈ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం వల్ల లియోనార్డోకు చెందిన అత్యాధునిక ాాఔ169వీ, ాాఔ109 ఎతీవనెవతీవ హెలికాప్టర్లు భారత్‌లో తయారు చేస్తారు. దీని వల్ల భారత సైనిక అవసరాలకు అంతర్జాతీయ స్థాయి సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. అయితే ఇది కేవలం తయారీకే పరిమితం కాకుండా, దశల వారీగా స్వదేశీకరణ (ఇండియనైజేషన్), పటిష్టమైన నిర్వహణ, మరమ్మతులు, ఓవర్ హాలింగ్ సామర్థ్యాలతో పాటు, పైలట్లకు సమగ్ర శిక్షణను కూడా అందిస్తుంది."

ఏటా 100 హెలికాప్టర్లు తయారీ!

భారత జనాభాతో పోల్చితే హెలికాప్టర్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. (జనాభా నిష్పత్తి ప్రకారం 250 కంటే తక్కువ హెలికాప్టర్లు ఉన్నాయి.) ఈ లోటును తీర్చేందుకు రానున్న 10 ఏళ్లలో ఏటా సుమారు 100 హెలికాప్టర్లు అవసరం ఉంటుందని అంచనా. అందుకే "దేశ పౌర, రక్షణ అవసరాలు తీర్చే సమీకృత హెలికాప్టర్ తయారీ వ్యవస్థకు పునాది వేస్తున్నాం. తయారీ, అసెంబ్లింగ్, శిక్షణను ఒకే చోటకు చేర్చి, అంతర్జాతీయ స్థాయి మద్దతును భారత్ గడ్డపై ఇస్తాం" అని అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ డైరెక్టర్ జీత్ అదానీ తెలిపారు. "రానున్న దశాబ్దంలో భారత సైన్యానికి 1000 కంటే ఎక్కువ హెలికాప్టర్లు అవసరం అవుతాయి. కనుక అదానీ, లియోనార్డో ఒప్పందం దేశీయ తయారీ కలను సాకారం చేస్తుంది."'భారత్ ఒక పెద్ద మార్కెట్, ఇక్కడి సైనిక దళాల అవసరాలు తీర్చడానికి మేము సిద్ధంగా ఉన్నాం' అని లియోనార్డో హెలికాప్టర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జియాన్ పియరో కుటిల్లో చెప్పారు. గత వారం అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, బ్రెజిల్ దిగ్గజం ఎంబ్రేయర్ (జుఎఎతీఖవతీ)తో కలిసి ప్రాంతీయ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటుకు కీలక ఒప్పందం చేసుకుంది. తాజాగా లియోనార్డోతో హెలికాప్టర్ల తయారీ కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇది ఈ రంగంలో అదానీ సంస్థల దూకుడును సూచిస్తోంది. భారత్ నమ్మకమైన భాగస్వామిభారత్ లోని ఇటలీ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలి ఈ ఒప్పందంపై కీలక వ్యాఖ్యలు చేశారు. రక్షణ రంగంలని ఇద్దరు గ్లోబల్ ఛాంపియన్లు నేడు కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నారని ఆయన కొనియాడారు. "రక్షణ రంగంలో భారత్ ఇటలీకి ఒక నమ్మకమైన, దీర్ఘకాలిక భాగస్వామి. హెలికాప్టర్ విభంగాలో లియోనార్డో అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంది. మేము ఇటలీలో మరిన్ని భారత పెట్టుబడులను ఆశిస్తున్నాం. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్ టీఏ) కేవలం వాణిజ్యం గురించి మాత్రమే కాదు. ఇది మన ఉమ్మడి విలువలు, భద్రతకు సంబంధించింది" అని అన్నారు. "అదానీ డిఫెన్స్, లియోనార్డో మధ్య కుదిరిన ఈ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) అత్యంతకీలకమైనది. గత వారమే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో ఎఫ్ టీఏ జరిగింది. ఆ సమయంలో రక్షణ, భద్రతా భాగస్వామ్యంతో సహా 3 ఒప్పందాలు కుదిరాయి. ఆత్మ నిర్భర్ భారత్ విజన్‌తో, మేము దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడమే కాకుండా, దేశంలోనే పోటీతత్వ పారిశ్రామిక సామర్థ్యాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం" అని రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ అన్నారు.

# రామగుండం గనిలో కార్మికుల బైఠాయింపు....

### అర్జీ-1 జీఎం వచ్చి సమస్య పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామన్న కార్మికులు...



గోదావరిఖని//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** రామగుండం రీజియన్ పరిధిలోని అర్జీ-1 ప్రాంతం, 1 ఇంక్లైన్ గనిలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అదే గనిలో విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా కార్మికురాలు, అక్కడే పనిచేస్తున్న ఒక అధికారిని అవమానపరిచే రీతిలో మాట్లాడిందని ఆరోపిస్తూ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా ఉదయం మొదటి షిఫ్ట్‌లో కార్మికులు గనిపై బైఠాయించి నిరసన తెలిపారు.గనిలో పనిచేసే కార్మికులను బెదిరించే ధోరణి కొనసాగుతోందని, అధికారుల వైఖరి సరికాదని కార్మికులు ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అర్జీ-1 ప్రాంత జనరల్ మేనేజర్ (జీఎం) స్వయంగా గనికి వచ్చి సమస్యను పరిష్కరించే వరకు తమ ఆందోళనను విరమించేది లేదని కార్మికులు స్పష్టం చేశారు.నిరసన కారణంగా గనిలో పని తాత్కాలికంగా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని కార్మికులతో చర్చలు జరిపే ప్రయత్నం చేశారు. అయితే ఉన్నతాధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని కార్మికులు పట్టుబట్టారు. పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే కొనసాగుతోంది.

## పాపన్నపేటలో ఘనంగా పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవం...



మెదక్//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాపన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్టియు వ్యవస్థాపకులు సామల యాదగిరి గారి సంఘ సేవలను మండల బాధ్యులు కొనియాడారు. సంఘ పటిష్టతకు ప్రతి బాధ్యుడు కృషి చేయాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. మండలంలో సంఘ బలోపేతానికి విశేషంగా కృషి చేసి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను మండల శాఖ ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రాజు, సురేష్, మండల సీనియర్ బాధ్యులు వెంకట్రామారెడ్డి, విశ్రాంత మండల విద్యాధికారి మోహన్ రాజు, విశ్రాంత ఉపాధ్యాయులు మానయ్యతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు అంజనా చారి, శ్రీనివాసులు, కిషన్, రవీందర్ రెడ్డి, జనార్దన్, సంధ్యారాణి, సిద్దిరాములు, ప్రవీణ్, ధనుంజయ్, మధు, సంతోష్, పసియుద్దిన్, అన పోత రెడ్డి, వెంకట్, చందు, సలీం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఇంటింటా ప్రచారం...



నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** తెలంగాణలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దె జితేందర్ పిలుపు మేరకు, జిల్లా ఇన్‌చార్జ్ వాజీదు, జిల్లా అధ్యక్షుడు మిద్దె మల్లేష్ సమన్వయంతో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ కుచ్ కుల్ల రాజేష్ రెడ్డితో కలిసి విస్తృత ప్రచారం సాగింది.నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ ప్రాంతాల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు, పేదలు, బడుగు బలహీన వర్గాలు, యువత, విద్యార్థుల కోసం అమలవుతున్న పథకాలను వివరించారు. పట్టణాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై హామీలు ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవకాశవాదులను నమ్మి మోసపోవద్దు ఒక్కసారి

# అవకాశం ఇస్తే డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా...

### 57వ డివిజన్‌లో కుర్చీ గుర్తుకే ప్రజల మొగ్గు...

### స్వతంత్ర అభ్యర్థి గుండు రాజు దూకుడు ప్రచారం...



గోదావరిఖని//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** అవకాశవాదులను నమ్మి మోసపోవద్దని ఒక్కసారి అవకాశం ఇస్తే కుర్చీ గుర్తుతో గెలిచి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని 57వ డివిజన్ కార్పొరేటర్ స్వతంత్ర అభ్యర్థి గుండు రాజు ప్రజలకు పిలుపునిస్తున్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో స్థానికుడైన తనకు అవకాశం కల్పిస్తే ప్రభుత్వ నిధులను సమర్థంగా తీసుకువచ్చి డివిజన్‌ను సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని ఆయన ప్రచారంలో హామీ ఇస్తున్నారు. ప్రచారమే ధ్యేయంగా కాకుండా ప్రజా సమస్యలే తన ప్రధాన లక్ష్యమని, మాటలకే పరిమితం కాకుండా పనులతోనే అభివృద్ధి చేసి చూపిస్తానని గుండు రాజు ప్రజలను చైతన్యవంతం



చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉంటూ కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరిస్తానని, డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని ఆయన స్పష్టం చేస్తున్నారు.ఇప్పటికే 57వ డివిజన్‌లో గుండు రాజు ప్రచారం అన్ని అభ్యర్థుల కంటే ముందుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా శనివారం మహిళలతో కలిసి నిర్వహించిన ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుందని, కుర్చీ గుర్తుపై ప్రజల్లో విస్తృత ఆదరణ కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. మహిళలు, యువత, కార్మిక వర్గాల మద్దతు తనకు పెరుగుతోందని ప్రచారంలో గుండు రాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రజల నోట కుర్చీ గుర్తు పేరే వినిపిస్తోందని, 57వ డివిజన్‌లో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో గుండెల్లో దడ పుట్టేలా స్వతంత్ర అభ్యర్థి ప్రచారం సాగుతోందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఏది ఏమైనా 57వ డివిజన్‌లో గుండు రాజు గెలుపు కీలక మలుపుగా మారుతుందని, స్థానిక సమస్యల పరిష్కారానికి ఇది కొత్త దిశ చూపుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు బ్రహ్మగుండంలో

# విస్తృత భద్రతా ఏర్పాట్లు..

### పోలీసుల ముందస్తు పరిశీలన...



వెల్దుర్తి//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గ పరిధిలోని వెల్దుర్తి మండలంలో ఉన్న మహా పుణ్యక్షేత్రమైన బ్రహ్మగుండంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యుగంధర్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. నరేష్, ఏ ఎస్ ఐ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు బ్రహ్మగుండం ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. దేవాలయంలో క్యూలైన్ నిర్వహణ, కోనేరు వద్ద భక్తులు సౌకర్యంగా స్నానాలు చేయడానికి అవసరమైన భద్రతా చర్యలు, రద్దీ నియంత్రణ వంటి అంశాలపై టెంపుల్ ఈఓ గారితో చర్చించి తగిన సూచనలు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయబడినట్లు అధికారులు తెలిపారు.

# తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ఆరోపణలు భక్తుల మనోభావాలకు దెబ్బ...

### మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి.



వెల్దుర్తి//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని వెల్దుర్తి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ కలియుగ దైవం అయినటువంటి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు, పందికొవ్వు, గొడ్డు మాంసం కలిసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలు పూర్తిగా తప్పుడు వ్యాఖ్యలని ఆమె మండిపడ్డారు.ఈ విధమైన వ్యాఖ్యల వల్ల తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రతిష్టకు, కోట్లాది మంది భక్తుల మనోభావాలకు తీవ్రంగా దెబ్బతగిలిందని పేర్కొన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని కూడా వాడుకునే దుర్మార్గపు ఆలోచనలతో ముందుకు వెళుతున్నారని ఆమె విమర్శించారు. లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు, గొడ్డు మాంసం కొవ్వు, పందికొవ్వు లేవని దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలైన ఎన్ డి ఆర్ ఐ, ఎన్ డి డి బి ల్యాబులు స్పష్టంగా నిర్ధారించాయని చెప్పారు. అయినప్పటికీ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తోందని ఆరోపించారు. ఈ తప్పుడు ప్రచారం వల్ల కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తులు తీవ్రంగా ఆవేదన చెందారని ఆమె పేర్కొన్నారు. నిజాలను అంగీకరించి ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన ముఖ్యమంత్రి, సుప్రీంకోర్టు ఆదేశాలతో జరిగిన దర్యాప్తుపై అలాగే ఎన్ డి డి బి, ఎన్ డి ఆర్ ఐ వంటి సంస్థలపై విమర్శలు చేయడం, ఈ అంశాన్ని ప్రశ్నిస్తున్న వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడులు జరగడం, వారి ఇళ్లను తగలబెట్టడం వంటి ఘటనలు దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.ప్రజల దృష్టిలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహం నుంచి తప్పించుకోవడానికే ఇటీవల పార్టీ నాయకుల సమావేశాలు నిర్వహిస్తోందని విమర్శించారు. పచ్చి అబద్ధాలు మాట్లాడి కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసిన ప్రభుత్వం, క్షమాపణ చెప్పకుండా అధికార బలం మరియు అనుకూల మీడియా సహాయంతో ఎదురుదాడి చేసి తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.తిరుమల లడ్డూ కేవలం ప్రసాదం మాత్రమే కాదని, అది కోట్లాది మంది భక్తుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న పవిత్రమైన ప్రసాదమని పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పేర్కొన్నారు. అలాంటి పవిత్ర ప్రసాదంపై ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి అపవిత్ర వ్యాఖ్యలు చేయడం ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీసి తిరుమల పవిత్రతను దిగజార్చారని తీవ్రంగా ఖండించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సోదర సోదరీమణులందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు ,వెల్దుర్తి మండలం కన్వీనర్, జడ్పిటిసి, పత్తికొండ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1500 మంది శ్రీశైలం వెళుతున్న శివ స్వాములకు

# మంగనూర్ యువత అన్న ప్రసాద పంపిణీ....

### ఈ నెల 11వరకు అన్న ప్రసాద పంపిన కొనసాగింపు....



నాగర్ కర్నూల్/ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో మంగనూర్ యువత శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కాలినడకన వెళ్తున్న శివ స్వాములకు మరియు శివ భక్తులకు గ్రామకే.ఎల్.ఐ కాల్వ పక్కన హనుమాన్ దేవాలయం ఆవరణలో గ్రామానికి చెందిన షాగల అశోక్, చెన్నమ్మ దంపతులు, సంగనమోని రామాంజనేయులు యాదమ్మ దంపతులు సోమవారం నాడు 1500 మంది శివ స్వాములకు అన్నప్రసాద పంపిణీ చేశారు.ఈ అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం వరకు కొనసాగిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువత పుట్ట బాలరాజ్,పిట్టల భీమయ్య,యాదయ్య, పిట్టల నిరంజన్,మావిళ్ళ శివ,ఈ.శేఖర్, భీమయ్య సాంబ వివిధ ప్రాంతాల నుండి శ్రీశైలం చేరుతున్న స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14వరకు శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో

# శివదీక్షా స్వాములకు అన్నప్రసాద పంపిణీ...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నాడు శివదీక్ష స్వాములకు అన్నప్రసాద పంపిణీ చేశారు.శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని శివ దీక్ష స్వాములకు ,ఈ ప్రాంతం నుండి శ్రీశైలం వెళ్తున్న శివ భక్తులకు ఈనెల 14 వరకు మధ్యాహ్నం అన్న ప్రసాద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈరోజు 900 మందికి అన్న ప్రసాద పంపిణీ చేశామని,శివరాత్రి వరకు ప్రతిరోజు స్వాములు మడితో కూడిన అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి దొడ్ల ఇందుమతి,ఎద్దుల మాధవి, హకీం విశ్వ ప్రసాద్ ,కాటన్ మిల్ అశోక్,అల్లంపల్లి శివకుమార్,జె.నవీన్ కుమార్, గగ్గలపల్లి సర్పంచ్ కే. ఉషారాణి,భార్గవి,భూపాల్ రెడ్డి శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ముగింపు ప్రచారంలో కాంగ్రెస్ భారీ రోడ్‌షో...



నాగర్‌కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** మున్సిపల్ ఎన్నికల ముగింపు ప్రచార కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రోడ్‌షో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.ఈ రోడ్‌షోలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు. భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ప్రకటిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత రెండేళ్ల కాలంలో దాదాపు రూ.1000 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు వెల్లడించారు. ఎండబెట్ల వద్ద హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.10 కోట్లు, పట్టణంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 కోట్లు, నాగర్‌కర్నూల్ బస్టాండ్ అభివృద్ధికి రూ.12 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు.అదే విధంగా ఎమ్మెల్యే కృషితో రూ.9 కోట్ల వ్యయంతో నూతన ప్రభుత్వ కళాశాల భవనానికి అనుమతి లభించిందని తెలిపారు.నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో రూ.45 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడుతున్నామని వివరించారు. రానున్న రోజుల్లో పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్‌షోను విజయవంతం చేశారు.



## ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్‌పై జాతీయ స్థాయి వర్క్‌షాప్....



నాగర్‌కర్నూల్ టౌన్/ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ అంశంపై జాతీయస్థాయి వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. పి. రాములు అధ్యక్షతన, మ్యాథమెటిక్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, ఇంగ్లీష్ విభాగాలు ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్ జరిగింది.ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా వీర బ్రహ్మ రావు అరికెపుడి (సీనియర్ కన్సల్టెంట్ ఏఎంఎఫ్ఐ, జీఓహెచ్ఏ; ఫార్మర్ జనరల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) హాజరై విద్యార్థులకు ఆర్థిక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. డబ్బు సంపాదించడం, పొదుపు చేయడం, పెట్టుబడులు పెట్టడం, ఖర్చులను నియంత్రించడం వంటి విషయాలను వివరించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలని, తల్లి దండ్రులు డబ్బు విలువను, పొదుపు ప్రాముఖ్యతను పిల్లలకు నేర్పాలని సూచించారు.భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ నియంత్రణ సంస్థల ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. సోషల్ మీడియాలో విస్తరిస్తున్న తప్పుడు ఆర్థిక సలహాలు, క్రిప్టో కరెన్సీ పెట్టుబడుల వల్ల కలిగే ప్రమాదాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వర్క్‌షాప్ ప్రారంభ ఉపన్యాసంలో కళాశాల ప్రిన్సిపల్ డా. పి. రాములు మాట్లాడుతూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు డబ్బును సక్రమంగా నిర్వహించడం నేర్చుకోవాలని భవిష్యత్తులో క్రమశిక్షణ గల ఆర్థికవేత్తలుగా ఎదగాలని సూచించారు. చిన్ననాటి నుంచే తల్లిదండ్రుల కష్టాలను గుర్తిస్తూ ఆర్థిక విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో ప్రత్యక్షంగా 159 మంది పాల్గొనగా, ఆన్‌లైన్ విధానంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు, కోల్‌కతా నుంచి మొత్తం 138 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. మొత్తంగా 297 మంది ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారని ప్రిన్సిపల్ డా. పి. రాములు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. సుష్మ, లైబ్రేరియన్ డా. వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డా. నాగరాజు, శివ, డా. రాధాకుమారి, స్వప్న, వెంకటేష్, రమేష్, ప్రవళిత, మనోజ్ కుమార్, యాదగిరి, ప్రకాష్, రాములు తదితరులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే బెదిరింపులు...

### కాంగ్రెస్ కు మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు...

### మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగయరవేస్తాం....

### ప్రజలందరు నియంత పాలనకు స్వస్తి పలికి కారు గుర్తు ఓటు వేయాలి...

### రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్...



గోదావరిఖని//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే బెదిరింపులకు పాల్పడుతోందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు తీవ్రంగా విమర్శించారు. రామగుండంలో కారు దూసుకుపోవడం ఖాయమని, మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేయడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సోమవారం సాయంత్రం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ, రామగుండంలో రౌడీ, గుండా పాలన కొనసాగుతోందని, గుండాయిజాన్ని పెంచి పోషించే విధంగా అధికార పార్టీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను బెదిరిస్తూ నామినేషన్లు ఉపసంహరించుకునేలా ఒత్తిళ్లు తెస్తోందని, కొందరిని బలవంతంగా కాంగ్రెస్‌లో చేర్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్‌కు ఇప్పుడు ఓటు అడిగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. ఓటు అడగాలంటే ముందు చేసిన తప్పులను ఒప్పుకుని, ప్రజల ముందు తలవంచాలని, ఆ తర్వాతే ఓటు అడగాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. తమ హయాంలో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని, ఈ ప్రాంతానికి మెడికల్ కళాశాల కోసం రూ.500 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత తమదేనని తెలిపారు.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ప్రజలను మోసం చేస్తోందని, ఆరు గ్యారంటీలకు ఏమయ్యాయో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు. రామగుండంలో రాక్షస పాలన నడుస్తోందని, పెద్ద వ్యాపారుల ఇళ్లను కూల్చి వారిని రోడ్డుపై పడేశారని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో జరిగిన విధ్వంసాన్ని ప్రశ్నిస్తే కేసులు, ఎదిరిస్తే బెదిరింపులే ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్నది విధ్వంసమేనని, రాత్రి పూట దొంగల మాదిరిగా మైసమ్మ దేవాలయాలు, దుకాణాలను కూల్చడం నిత్యకృత్యంగా మారిందన్నారు.చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చి వారిని రోడ్డుపై నిలబెట్టారని, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి సంతకాలతో పత్రాలు ఇచ్చి నమ్మబలికి, గెలిచాక హామీల అమలును మరిచి పోయారని దుయ్యబట్టారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, రెండు సంవత్సరాలు గడిచినా వాటి ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, విద్యార్థినులకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యాభరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాలలో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదని ఆరోపించారు. ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారని, రాజీవ్ యువకిరణాల పేరుతో నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని ఇప్పుడు వాటి గురించి మాట్లాడటం మానేశారని విమర్శించారు.రామగుండంలో నియంత పాలనకు స్వస్తి పలకాలంటే బీ.ఆర్.ఎస్ పార్టీతోనే సాధ్యమని, రౌడీయిజానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.ఈ విలేఖరుల సమావేశంలో పార్టీ నాయకులు మూల విజయరెడ్డి, నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, చెలకలపల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రతల మధ్య స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు...

### పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి



గోదావరిఖని టౌన్/ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణతో పాటు అనంతర కార్యక్రమాలకు సంబంధించిన అవసర చర్యలు చేపట్టుతున్నామని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి తెలిపారు. సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను డీసీపీ,గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి, పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీపీ అక్కడి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,మరింత పక్డబందీగా ఏర్పాటు చేయాలని సూచనలు అందించారు.బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్‌లతో పాటు,పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లో వాటి భద్రత,సీసీ కెమెరాల ఏర్పాటు,ఆర్మ్ గార్డులు,సైన్ ఫ్లెక్సీలు, కౌంటింగ్ సమయంలో ఎవరికీ అనుమతి ఇవ్వాలి,తీసుకోవలసిన జాగ్రత్తలు,పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు.ఏర్పాట్ల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, ఏమైనా అనుమానాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని సిబ్బందికి సూచించారు.

## ఫిబ్రవరి 13న,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓట్ల లెక్కింపు...

### అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ



గోదావరిఖని టౌన్//ఫిబ్రవరి 09 **ఆకాంక్ష :** రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరి 13 న ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో.. నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాలు పంచుకునే సిబ్బందికి సోమవారం ఎన్ టి పి సి టౌన్ షిప్ లోని కాకతీయ కళ్యాణ మండపంలో శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ సూపర్ వైజర్లు గా 72 మంది, కౌంటింగ్ అసిస్టెంట్ లుగా 144 మందిని నియమించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఆర్ ఓ ఆంజనేయులు,ఏ సి పి శ్రీహరి,టి పి ఎస్ నవీన్,శిక్షకులు కేడశీ శ్రీనివాస్,జక్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో సంఘంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : టీఎన్జీవోస్ సంఘంపై అసత్య ప్రచారాలను మానుకోవాలని టీఎన్జీవోస్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు భావాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం టీఎన్జీవోస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం ఒక పత్రికలో టీఎన్జీవోస్ సంఘంపై అసత్య వార్తను ప్రచురించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. 80 ఏండ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సంఘం ఎల్లప్పుడూ ఉద్యోగుల హక్కుల సాధనలోనే కాకుండా 610 జీవోను సాధించి అంతిమంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన సంఘమని అన్నారు.సంఘం మీద అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు.భేషరతుగా తమపై రాసిన తప్పుడు వార్తపై వివరణను ప్రజలకు చేరవేయాలని పేర్కొన్నారు. సమావేశంలో టీఎన్జీవోస్ కార్యదర్శి షర్ఫుద్దీన్ కోశాధికారి బాలరాజు, సభ్యులు సురేశ్ కుమార్, రాజ్ కుమార్, కళ్యాణ్ కృష్ణ రావు, యాదగిరి,రెడ్డి రామ్, రాములు, మధుసూదన్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# బస్ పాస్, టోల్ ఫ్రీ ప్రయాణం,
# 100% సబ్సిడీతో పరికరాలు ఇవ్వాలి...

### మీడియా అకాడమీ చైర్మన్‌కు జడ్చర్ల జర్నలిస్టుల వినతిపత్రం...



జడ్చర్ల/ఫిబ్రవరి 09 ఆకాంక్ష : జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జడ్చర్ల జర్నలిస్టు సంఘం నాయకులు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా బస్ పాస్ సౌకర్యం కల్పించాలని, ప్రతి ప్రింట్ జర్నలిస్టుకు ల్యాప్‌టాప్, కెమెరా, వీడియో జర్నలిస్టులకు ల్యాప్‌టాప్‌తో పాటు వీడియో కెమెరాలను 100 శాతం సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రిడేషన్ కార్డును ఆధారంగా చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా అన్ని టోల్ గేట్లలో ఫ్రీ టోల్ ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు.ప్రభుత్వ ప్రైవేట్ అన్ని ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు ఉచితంగా, మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాజానికి సమాచార వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కారానికి ముందుకు రావాలని సంఘ నాయకులు పేర్కొన్నారు.ఈసందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల ప్రాంత జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించి పూర్తి స్థాయి సర్టిఫికెట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధి, వృత్తి పరమైన శిక్షణకు మీడియా అకాడమీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.డి. సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్ తెలుగు, సంయుక్త కార్యదర్శి మల్లేష్, ఈసీ మెంబర్ తాంబూలం శ్రీనివాస్‌తో పాటు సీనియర్ పాత్రికేయులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.ర

# ఆన్ లైన్ రీఛార్జ్ ముసుగులో రూ.2 లక్షల మోసం....



జడ్చర్ల/ఫిబ్రవరి 09 ఆకాంక్ష : మిడ్జిల్ మండలానికి చెందిన ఓ వ్యక్తి డీటీహెచ్ రీఛార్జ్ చేయాలన్న ఉద్దేశంతో గూగుల్‌లో కస్టమర్ కేర్ నంబర్ కోసం వెతికిన ఘటన అతడిని సైబర్ నేరగాళ్ల ఉచ్చులోకి నెట్టింది. గూగుల్‌లో కనిపించిన నంబర్‌కు కాల్ చేయగా తమను కస్టమర్ కేర్ ప్రతినిధులమని పరిచయం చేసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు బాధితుడిని మభ్యపెట్టారు. వారి సూచనల మేరకు ఫోన్‌లో లింక్ క్లిక్ చేయించి, యాప్‌లు డౌన్‌లోడ్ చేయించడంతో మొబైల్ పూర్తిగా హ్యాక్ అయినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బాధితుడి బ్యాంక్ ఖాతాకు సంబంధించిన వివరాలను సైబర్ నేరగాళ్లు అక్రమంగా పొందడంతో ఖాతా నుంచి దశలవారీగా మొత్తం రూ.2 లక్షలు మాయమైనట్లు వెల్లడైంది. విషయం తెలుసుకున్న బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు లావాదేవీలపై దర్యాప్తు చేపట్టి, డబ్బు ఎక్కడికి బదిలీ అయిందన్న కోణంలో ఆధారాలు సేకరిస్తున్నారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. గూగుల్‌లో కనిపించే కస్టమర్ కేర్ నంబర్లను నమ్మవద్దని, గుర్తుతెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లు ఇన్‌స్టాల్ చేయడం ద్వారా మోసాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా సంబంధిత సంస్థల అధికారిక వెబ్‌సైట్‌లు, యాప్‌ల ద్వారానే సేవలను పొందాలని, అనుమానం వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్‌కు ముగింపు...

### 216 మంది వినియోగం...

పెద్దపల్లిటౌన్//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. గత మూడు రోజులుగా కొనసాగిన ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమం చివరి రోజు అయిన సోమవారం సాయంత్రం 5.00 గంటలతో ముగిసినట్లు సహాయ ఎన్నికల అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 36 వార్డులకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పురుషులు 122 మంది, మహిళలు 94 మంది కలిపి మొత్తం 216 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది, ఇతర అర్హులైన ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా పోలైన ఓట్లను ఈ నెల 13-02-2026 తేదీన ఓట్ల లెక్కింపు కేంద్రంగా నిర్ణయించిన మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజ్‌లో సంబంధిత ఏజెంట్ల సమక్షంలో లెక్కింపు నిర్వహించనున్నట్లు కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ పూర్తి పారదర్శకతతో లెక్కింపు ప్రక్రియ చేపడతామని స్పష్టం చేశారు.ఈ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, మాస్టర్ ట్రైనర్ కృష్ణ రెడ్డి, మున్సిపల్ అకౌంటెంట్ నాగవేణి తదితర మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేశారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి విభాగం బాధ్యతాయుతంగా వ్యవహరించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్య పునాదులకు ప్రతీక అని, ప్రతి ఓటు కీలకమని కమిషనర్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాబోయే ప్రధాన పోలింగ్ రోజున కూడా ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఓదెల రైల్వే హాల్టింగ్‌లపై ఎంపీకి వినతి...



ఓదెల//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : ఓదెల మండల ప్రజలకు మెరుగైన రైల్వే సౌకర్యాలు కల్పించాలంటూ ఓదెల గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నేత అల్లం సతీష్ సోమవారం న్యూఢిల్లీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిశారు. ఈ సందర్భంగా ఓదెల మండలానికి సంబంధించిన పలు కీలక రైల్వే డిమాండ్లపై వినతి పత్రాన్ని ఎంపీకి అందజేశారు.వినతి పత్రంలో ఓదెల రైల్వే స్టేషన్‌లో కరీంనగర్‌తిరుపతి, అండమాన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్‌లు కల్పించాలని కోరారు. అలాగే పొత్కపల్లికొలనూరు రైల్వే స్టేషన్‌లో అజ్ని ఎక్స్‌ప్రెస్‌కు హాల్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, ఈ రైలును సికింద్రాబాద్ వరకు పొడిగించాలని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ రైళ్లకు హాల్టింగ్‌లు కల్పిస్తే ఓదెల మండల ప్రజలకు ప్రయాణ సౌలభ్యం గణనీయంగా పెరుగుతుందని, వ్యాపార అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లేవారికి, విద్యార్థులకు విద్యా, ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయని అల్లం సతీష్ వివరించారు.వినతికి స్పందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రజల అవసరాలను పూర్తిగా అర్థం చేసుకున్నానని తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే రైల్వే శాఖ మంత్రిని కలిసి ఓదెల మండలానికి సంబంధించిన రైళ్ల హాల్టింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించి, సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పెద్దపల్లి మున్సిపాలిటీపైన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం....

### ఆరు గ్యారెంటీల అమలుతో పట్టణాల్లో అభివృద్ధి వేగం...

### అభివృద్ధిసంక్షేమమే కాంగ్రెస్ ఆయుధం...

### యుద్ధ భేరి సభలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు...




పెద్దపల్లిటౌన్//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : పెద్దపల్లి మున్సిపాలిటీపైన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి, పట్టణాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే పట్టణాలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన యుద్ధ భేరి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఆశ్రయం కల్పించామని, త్వరలోనే అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి గేటెడ్ కమ్యూనిటీ కాలనీల ఏర్పాటు కోసం చర్యలు చేపట్టామని తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో త్వరలో ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు, ఆటో కార్మికుల కోసం ఆటో నగర్ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి వెల్లడించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ మంజూరులో పెద్దపల్లి అగ్రస్థానంలో నిలవడం స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు కృషి ఫలితమని ప్రశంసించారు.జిల్లా కేంద్రంలో రూ.కోటితో అంబేద్కర్ స్టడీ కోచింగ్ సెంటర్ భవన నిర్మాణం చేపడుతున్నామని, అత్యాధునిక సౌకర్యాలతో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణ మాఫీ అందించామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ, అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించి పట్టణ ప్రజలు అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యే వి. విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాభివృద్ధికి రూ.92 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు ప్రారంభించామని, అదనంగా మరో రూ.22 కోట్లు మంజూరు చేయించామని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో 36 మంది కాంగ్రెస్ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించే బాధ్యత ప్రజలదేనని, పట్టణాభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెద్దపల్లి నియోజకవర్గానికి నిధుల ప్రవాహాన్ని తెప్పిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్ దావు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన వెంటనే పారదర్శకంగా, జవాబుదారితనంతో ప్రజలకు సేవ చేసి గుర్తింపు పొందాలని సూచించారు. పట్టణాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎన్నికల ఇన్‌చార్జి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలకు గర్వకారణంగా నిలిచిన ఉప్పు ముత్యం....

### ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఫెస్టివల్లో మెరిట్ అవార్డు సాధించిన ఓదెల ఫోటోగ్రాఫర్...





ఓదెల/ఫిబ్రవరి 09 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ ఉప్పు ముత్యం జాతీయ స్థాయిలో తన సత్తాను చాటుకున్నారు. ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మకమైన మెరిట్ అవార్డును కైవసం చేసుకుని ఓదెల మండలానికి, కొలనూర్ గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.ఇండియన్ ఫోటోగ్రఫీ అండ్ సిగ్మా అకాడమీ పరిహార్ ఇండియా లెవల్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని కేబీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఈ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 91 మంది ప్రముఖ ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొనగా, మొత్తం 728 వెడ్డింగ్ ఫోటోలను జ్యూరీకి పంపించారు. కఠినమైన, బహుళ దశల ఎంపిక ప్రక్రియ అనంతరం ఉప్పు ముత్యం తీసిన ఫోటోలు ప్రత్యేకతను చాటుకొని మెరిట్ అవార్డుకు ఎంపికయ్యాయి.వివాహ వేడుకల్లో కనిపించే సహజమైన భావోద్వేగాలు, ఆనందం, ఉత్సాహం, బంధాల మాధుర్యాన్ని అద్భుతంగా తన కెమెరాలో బంధించే శైలి ఉప్పు ముత్యానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ప్రతి చిన్న క్షణాన్నీ జీవితాంతం నిలిచిపోయే తీపి జ్ఞాపకంగా మలచగలిగితే అదే నిజమైన ఫోటోగ్రఫీ అనే తన ఆలోచనలను ఆయన తన చిత్రాల ద్వారా మరోసారి నిరూపించారు.గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చినప్పటికీ నిరంతర సాధన, అంకితభావంతో వెడ్డింగ్ ఫోటోగ్రఫీ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆధునిక సాంకేతికతను సంప్రదాయ భావోద్వేగాలతో మేళవిస్తూ తీసిన ఆయన ఫోటోలు జ్యూరీ సభ్యులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఫోటో అనేది కేవలం ఒక చిత్రం మాత్రమే కాకుండా, తరతరాలకు అందే అమూల్యమైన బంధమని ఉప్పు ముత్యం పేర్కొన్నారు.ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు సాధించిన సందర్భంగా కొలనూర్ గ్రామస్థులు, ఓదెల మండల ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనను ఘనంగా అభినందించారు. గ్రామీణ యువతకు ఆయన సాధించిన విజయం ఆదర్శంగా నిలుస్తుందని పలువురు ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో అవార్డులు సాధించి, ఓదెల పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మంథని మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం-మంత్రి శ్రీధర్ బాబు...



మంథని//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : మంథని మున్సిపల్ ఎలక్షన్ ప్రచారం చివరి రోజు కావడంతో మంథని శ్రీపాదరావు విగ్రహం నుండి అంబేద్కర్ చౌక్ వరకు మంత్రి శ్రీధర్ బాబు రోడ్ షో నిర్వహించి కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకు అందజేస్తూ ముందుకు వెళ్తుందని ఎక్కడ కూడా అవినీతి జరగకుండా నేరుగా పేదలకు చేరవేస్తున్నామని రానున్న రోజులలో మరింత మంథని పట్టణాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంథని నియోజక వర్గానికి అధిక నిధులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 13 మంది అభ్యర్థులను గెలిపించడం ద్వారా మంథని అధిక నిధులు కేటాయించి అభివృద్ధి జరుగుతుందని పనిచేసే వారికే ఓటు వేయాలని కోరడం జరిగింది. ప్రతిపక్షాలకు ఓటు వేయడం వృధా అని తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు, మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కుట్టుమిషన్ల ద్వారా మహిళలకు జీవనోపాధి కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు.ఇప్పటికే మంథని మున్సిపల్ కార్యాలయం సంబంధించినటువంటి నిర్మాణ పనులు జరుగుతున్నాయి, దరఖాస్తుదారులు ఎవరైనా వచ్చిన వెంటనే దరఖాస్తుకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి వారికి త్వరితగతిన విచారణ చేసి పనులు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ప్రతి ఒక్కరికి వైద్యం అందాలనే ఉద్దేశంతో మంథనిలో ఐదు పడగల డయాసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో ఆఫీస్ దగ్గరలో నూతన 50 పడకల ఆసుపత్రికి నిర్మాణ పనులు జరుగుతున్నాయని త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కాబట్టి రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న అభ్యర్థులను గెలిపించుకొని మన మంథని పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని ప్రతి ఒక్కరూ చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ 13 వార్డు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 13 వార్డులకు సంబంధించిన మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే...



నాగర్‌కర్నూల్//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026ను దృష్టిలో ఉంచుకుని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు పబ్లిక్ హాలిడే ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 11న ఎన్నికలు జరగనున్న నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార సంస్థలకు ఈ సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు. అలాగే సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.పోలింగ్ నిర్వహణ కోసం వినియోగించే ప్రభుత్వ భవనాలు విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు సెలవు ప్రకటించగా, ఓట్ల లెక్కింపుకు వినియోగించే విద్యా సంస్థలకు ఫిబ్రవరి 12 (గురువారం) మరియు 13 (శుక్రవారం) లోకల్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్న జిల్లా ఎన్నికల అధికారి, ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# మహా శివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు...




భద్రాచలం//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి ఉపాలయంగా ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి (శివాలయం) ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు పత్రిక ప్రకటనలో తెలిపారు.15-02-2026 సోమవారం మహా శివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున ఉదయం 4 గంటల నుండి 11 గంటల వరకు రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మధ్యాహ్నం 1 గంటల నుండి 2 గంటల వరకు సామూహిక బిల్వార్చన జరగనుంది. సాయంత్రం 5 గంటలకు రుద్ర హోమం, రాత్రి 9 గంటల నుండి 1 గంటల వరకు లింగోద్భావకాల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి 2 గంటలకు శ్రీ స్వామివారి కల్యాణోత్సవం జరుగనుంది.మరుసటి రోజు 16-02-2026 మంగళవారం సాయంత్రం 7 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా జరుగనున్న ఈ విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శ్రీ స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని దేవస్థానం వారు విజ్ఞప్తి చేశారు.మహా శివరాత్రి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు దేవస్థానం అధికారులు పేర్కొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం....

### పుర పోరుకు పూర్తి ఏర్పాట్లు పూర్తి చేశాం....

### మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్...

పెద్దపల్లిటౌన్//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ రెండో సాధారణ ఎన్నికల సందర్భంగా ఈ నెల 11-02-2026 బుధవారం జరగనున్న మున్సిపల్ సాధారణ ఎన్నికలకు పెద్దపల్లి పట్టణంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన డిస్ట్రిబ్యూషన్ మరియు రిసిప్షన్ సెంటర్‌ను పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పెద్దపల్లి పట్టణంలో మొత్తం 36 వార్డులకు గాను 74 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు మొత్తం 473 మంది అధికారులు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన పోలింగ్ సామాగ్రిని మధ్యాహ్నం భోజనం అనంతరం పంపిణీ చేసి, పోలీస్ బందోబస్తు నడుమ సంబంధిత పోలింగ్ స్టేషన్లకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును పట్టణంలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు వినియోగించుకోవాలని, ఎలాంటి భయాందోళనలకు లోనుకాక స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, మాస్టర్ ట్రైనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ అకౌంటెంట్ నాగవేణి, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 41వ డివిజన్‌లో కారు జోరు...

### నీరటి శ్రీనివాస్‌కు వెల్లువెత్తుతున్న ప్రజల మద్దతు...



గోదావరిఖని//ఫిబ్రవరి 09 ఆకాంక్ష : రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. కారు గుర్తు అభ్యర్థి నీరటి శ్రీనివాస్ ప్రచారం రోజురోజుకూ వేగం పెంచుకుంటూ దూసుకుపోతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా వార్డు ప్రజలు బహిరంగంగానే 'శ్రీను అన్న గెలుపు ఖాయం' అంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 41వ డివిజన్‌లో ప్రజల మొగ్గు పూర్తిగా కారు గుర్తు వైపేనని స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిస్థితి అధికార కాంగ్రెస్ పార్టీలో ఆందోళన కలిగిస్తోందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. రామగుండం కార్పొరేషన్‌లోని ఈ కీలక డివిజన్‌లో కారు గుర్తు అభ్యర్థి నీరటి శ్రీనివాస్ విజయం ఖాయమన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ప్రచారంలో భాగంగా నీరటి శ్రీనివాస్ ఇంటింటికి తిరుగుతూ ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలను వినిపించుకుంటున్నారు. ప్రజల ఆశీర్వాదాలను పొందడంలో ఆయన సఫలీకృతమవుతూ ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఈ ప్రచారానికి వార్డు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నట్లు కనిపిస్తోంది.ఒకవైపు సింగరేణి కార్మికుడిగా పనిచేసి శ్రమజీవుల కష్టాలు ఎరిగిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ ప్రచారంలో పాల్గొంటుండగా,మరోవైపు కార్మిక బిడ్డగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మాజీ శాసనసభ్యులు, టీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ కూడా ప్రచారాన్ని ఊరెక్కిస్తున్నారు. ప్రతి వీధి, ప్రతి డివిజన్‌లో ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో 41వ డివిజన్‌లో కారు విజయానికి ఇక బ్రేకులు లేవన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com